
www.andhrajyothy.com srikakulam

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



16

శ్రీకాకుళం

గురువారం 3 ఆగస్టు 2017

కొవ్వాడ కొండ పైభాగం.. ఇదే..



అణువణువునా.. అనకొండలు

అధికారం మనదే అయితే అడ్డగోలుగా ఏం చేసినా చెల్లుతుంది. నిబంధనలన్నీ తుంగలో తొక్కేసైనా సరే కావలసిన పని చేయించుకునేందుకు పురిగొల్పుతుంది. ఇప్పుడు అచ్చం కొవ్వాడ అణువిద్యుత్ ప్రాజెక్టు భూపరిహారంలో ఇదే జరుగుతోంది. బాధితుల ముసుగులో కొందరు అక్రమార్కులు.. తమ వెనకున్న అధికారం అండతో చెలరేగిపోతున్నారు. బాధితుల అవతారమెత్తి రూ.3.24 కోట్లు కొట్టేయడానికి స్కెచ్ వేశారు. 36 ఎకరాల ప్రభుత్వ భూములను జీవనాధారంగా చేసుకుని ఎప్పటినుంచో ఆక్రమించి సాగుచేసుకుంటున్నట్లు కథ సృష్టించి పరిహారం జాబితాలో పేర్లు ఏంచేయాలో తెలియక అధికారులు తలలు పట్టుకుంటున్నారు.

- కొవ్వాడ అణుప్రాజెక్టు భూ పరిహారంలో కోట్ల కుంభకోణానికి స్కెచ్
- కీలకనేత అండతో 36 ఎకరాల్లో రూ.3.24 కోట్లు కొట్టేయడానికి పన్నాగం
- కొండ పైభాగంలో వ్యవసాయం చేస్తున్నట్లు నమ్మించే ప్రయత్నం
- జాబితాలో పేర్లు చేర్చాలని అధికారులపై ఒత్తిళ్లు

(శ్రీకాకుళం,ఆంధ్రజ్యోతి)

రణస్థలం మండలం కొవ్వాడలో రూ.లక్ష కోట్ల వ్యయంతో నిర్మించనున్న అణువిద్యుత్ ప్రాజెక్టుకు ప్రస్తుతం భూసేకరణ జోరుగా సాగుతోంది. ప్రాజెక్టుకు 2,074 ఎకరాలు - మిగతా 14లో

ఆపరేషన్ ముస్కాన్-3 విజయవంతం

3లో



శ్రీముఖలింగం భక్తజన సంద్రం

9లో

- ప్రభుత్వ శాఖల్లో అద్దె వాహనాల స్థానే.. సొంత కార్లు వినియోగం
- నిబంధనలకు తూట్లు.. అధికమొత్తంలో బిల్లులు స్వాహా
- ఎక్కడా కానరాని పసుపు రంగు బోర్డులు
- అద్దెలు పెరగడంతో డిమాండ్



ప్రభుత్వ విధి నిర్వహణలో వినియోగిస్తున్న అద్దె కారు

అధికారుల దోపిడీ!

తెలుపు వెనుక నలుపు!



(కలెక్టరేట్)

ప్రభుత్వశాఖలో అధికారుల విధి నిర్వహణ కోసం ఏర్పాటు చేసిన అద్దెవాహనాల వినియోగంలో యథేచ్ఛగా దోపిడీ సాగుతోంది. వాహనం కొనుగోలు, డ్రైవర్ల జీతాలు, పెట్రోలు, డీజిల్ కొనుగోలు, మరమ్మతుల కారణంగా ప్రభుత్వానికి ఆర్థిక భారం పడుతుంది. ఈ నేపథ్యంలో అధికారుల కోసం అద్దెవాహనాలు వినియోగించాలని ప్రభుత్వం నిర్ణయించింది. కానీ ఇదే అదనుగా కొందరు అధికారులు అక్రమాలకు పాల్పడుతున్నారు. నిబంధనలను బేఖాతరు చేస్తున్నారు. ట్యాక్సీ బోర్డు (పసుపురంగు)కు బదులుగా ఓన్‌బోర్డు (తెలుపురంగు) వాహనాలనే వినియోగిస్తూ.. అధికమొత్తంలో వచ్చే అద్దె కోసం కక్కుర్తి పడుతున్నారు. నిబంధనల ప్రకారం ఒక వాహనాన్ని అద్దెకు పెట్టాలంటే ట్యాక్సీబోర్డు (పసుపురంగు) వాహనమై ఉండాలి. కానీ చాలా మంది అధికారులు తమ కుటుంబసభ్యులు, బంధువులకు సంబంధించిన ఓన్‌బోర్డ్(తెలుపు రంగు) సొంత వాహనాలను వాడుతున్నారు. ఇలా 'తెలుపు' వెనుక 'నల్ల'ధనం వసూలుతో అధికారుల తీరుపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

జిల్లాలో వివిధ - మిగతా 14లో

పనిచేయకపోతే వెళ్లిపోండి

- వంశధార అధికారులపై కలెక్టర్ ఆగ్రహం
- కాలువ కాపలాదారులను నియమించలేదని మండిపాటు
- వ్యవసాయ వనరులు సద్వినియోగం చేయాలి
- మరమ్మతు, నిర్వహణ పనులు సకాలంలో పూర్తి చేయాలని ఆదేశం



కలెక్టర్ ధనుంజయరెడ్డి

16లో

ఇదెక్కడి న్యాయం

(హిరమండలం)

'మేమేం పాపం చేశాం. సమస్యలు పరిష్కరించకుండా.. పునరావాసం కల్పించకుండా గ్రామాలు ఖాళీ చేయమంటున్నారు. సంక్షేమ పథకాలన్నీ నిలిపివేశారు. ఇది ప్రజాస్వామ్యమా? ఆటవిక రాజ్యమా?' ఇదెక్కడి న్యాయమంటూ 'వంశధార' నిర్వాసితులు అధికారులపై మండిపడ్డారు. తమపై ప్రభుత్వ తీరు బ్రిటీష్ పాలనను తలపిస్తోందని విమర్శించారు. ఈ నెల 5లోగా పూర్తిస్థాయిలో సమస్యలు పరిష్కరించాలని, లేదంటే మరోసారి ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. 14లో



నిర్వాసితులకు నచ్చజెబుతున్న సీఐ,ఎస్ఐ

మినీలోకం



ఎన్నాళ్లు.. ఈ నిరీక్షణ



బకాయిల కోసం ఎదురుచూస్తున్న ఉద్యోగులు, ఉపాధ్యాయులు (ఫైల్)

- ఉద్యోగులు, ఉపాధ్యాయులకు అందని ఏరియర్స్
- నెలలు గడిచినా విడుదల కాని పైకం
- ప్రభుత్వం ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలని విజ్ఞప్తి

(నందిగాం)

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులకు పదో పీఆర్సీ కింద ప్రభుత్వం ప్రకటించిన 43 శాతం పీక్ మెంట్ ఇచ్చినప్పటికీ రావాల్సిన ఏరియర్స్ నేటికీ అందక పోవడంపై ఎదురు చూడాల్సిన పరిస్థితి నెలకొంది. 2013-17 మధ్య ప్రభుత్వం పదో పీఆర్సీకి ఆమోదం తెలి పినప్పటికీ 2014 జనవరి నుంచి సుమారు పది నెలల పాటు రావాల్సిన ఏరియర్స్, హెచ్ఆర్ఏ తదితర గ్రాంట్లు నేటికీ విడుదల కాకపోవడంతో ఉపాధ్యాయుల్లో ఎదురు చూడాల్సిన పరిస్థితి నెలకొంది. రెగ్యులర్, సీపీఎస్, పాత పెన్షన్‌దారులు తదితరులకు ఈ ఏరియర్స్ అందాల్సి ఉంది. వీరికి ప్రభుత్వం బాండ్లు, నగదు రూపంతో పాటు పీఎఫ్ ఖాతాల్లో జత చేస్తామంటూ ప్రకటించారే తప్పా నేటికీ అమలు చేయలేదు. డీఏ, హెచ్ఆర్ఏ తదితర అంశాలను పొందుపర్చి ఉద్యోగులకు న్యాయం చేస్తా మని హామీ ఇచ్చి దాన్ని విస్మరించడం ఎంతవరకు సబబని ప్రశ్నిస్తున్నారు. పెంచిన జీతాన్ని మాత్రమే అమలు చేసి దానికింద రావాల్సిన ఇతర సదుపాయా లను సకాలంలో అందించాల్సింది పోయి జాప్యం చేయ డం సరికాదన్నారు. ఒక్కొక్క ఉద్యోగికి సర్వీసు, పేస్కేల్‌ను బట్టి రూ.60వేల నుంచి లక్ష రూపాయల మేర వచ్చే అవకాశముంది. అయితే వీటి జాప్యంతో కొన్ని కార్యక్రమాలకు బ్రేక్ పెట్టాల్సి వస్తుందని పేర్కొ న్నారు. అలాగే అవసరాలు నిమిత్తం వైద్యం, ఇతర సౌకర్యాల కోసం ఆఫ్‌పే లీవ్ ఎన్‌కేస్ చేసుకోవడానికి నేటికి కూడా జీవో రాలేదని పలువురు ఉపాధ్యాయులు, ఉద్యో గులు చెబుతున్నారు. ఈ విధంగా ప్రభుత్వ ఉద్యోగు లు, ఉపాధ్యాయులు పట్ల శీతకన్ను ప్రదర్శించడం ఎంతవరకు సమంజసమంటున్నారు.

ఇదిలా ఉండగా 2004 తర్వాత ఉద్యోగులుగా చేరిన వారు దాచుకున్న సొమ్మే తప్ప ఇతర సౌకర్యాలు పొందలేకపోతున్నామని వాపోయారు. ఇప్పటికైనా బకాయిపడ్డ ఏరియర్స్‌ను తక్షణమే విడుదల చేసి ఉద్యోగ, ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

బకాయిలను విడుదల చేయాలి ..



రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయ, ఉద్యోగులకు ప్రకటించిన పదో పీఆర్సీకి సంబంధించి ఏరి యర్స్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలి. వీటి కోసం ఎదురుచూ డాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రభు త్వం బాండ్లు, నగదు రూపంతో పాటు పీఎఫ్ ఖాతాలకు జమ చేస్తామని చెప్పి కాలయాపన చేయడం తగదు.

బాలక శంకరరావు, యూటీఎఫ్ ప్రధాన కార్యదర్శి

ఎదురుచూడాల్సి వస్తోంది..



పదో పీఆర్సీకి సంబంధించి ఏరియర్స్ కోసం ఎదురుచూడాల్సి వస్తుంది. ప్రభుత్వం 2014 జనవరి నుంచి సుమారు పది నెలల పాటు అందించాల్సిన ఈ నగదు కాలయాపన చేస్తుండడంతో ఉపాధ్యాయ, ఉద్యోగుల్లో నిరాశ నెలకొంది. దీనికితోడు జిల్లా కేంద్రంలో హెచ్ఆర్ఏ కింద 20 శాతం చెల్లిస్తామని హామీ కూడా నేటికీ అమలు కాలేదు. ఇప్పటివరకు 14.5 శాతమే అంది స్తున్నారని, మిగతా 5.5 శాతం హెచ్ఆర్ఏను తక్షణమే అందించాలి.

తమిరె వైకుంఠరావు, జిల్లా గ్రంథాలయ సంస్థ ఉద్యోగుల సంఘ అధ్యక్షుడు

పార్కింగ్ ఇలా..ట్రాఫిక్ అలా..

- జీటీ రోడ్డులో సెంట్రల్ పార్కింగ్
- మరోసారి ప్రయోగించిన పోలీసు శాఖ
- తొలిరోజునే ఎదురైన కష్టాలు



ఏడు రోడ్ల జంక్షన్‌లో ఏర్పాటు చేసిన సెంట్రల్ పార్కింగ్



సెంట్రల్ పార్కింగ్ ఏర్పాటుతో నెలకొన్న ట్రాఫిక్‌జామ్

(డే అండ్ నైట్ జంక్షన్)

ఎస్పీ త్రివిక్రమవర్మ సూచనల మేరకు శ్రీకాకుళం ట్రాఫిక్ పోలీస్ విభాగం బుధవారం నగరంలోని జీటీరోడ్డులో సెంట్రల్ పార్కింగ్ విధానాన్ని ప్రారంభించింది. ట్రాఫిక్ ఇన్‌చార్జ్ డీఎస్పీ పెంటారావు నేతృత్వంలో ఏడురోడ్ల జంక్ష న్ నుంచి సూర్యమహల్ జంక్షన్ వరకు ప్రయో గాత్మకంగా అమలు చేస్తున్నారు. షాపు యజమా నుల తో సమావేశమై ఈ నిర్ణయం తీసుకున్నా మని చెప్పారు. ట్రాఫిక్ ఎస్సైలు ఎ.కోటేశ్వరరావు, వి.నాగరాజు, రవివర్మ, ఏఎస్ఐ ఎల్‌వీ లక్ష్మి పర్యవేక్షణలో ట్రాఫిక్‌ను నియంత్రిస్తుమని తెలిపారు. దీని వల్ల ప్రజలకు ఇబ్బంది ఉండదని వాహన చోదకులు సహకరిం చాలని విజ్ఞప్తి చేశారు.



సెంట్రల్ పార్కింగ్‌ను ప్రారంభిస్తున్న ట్రాఫిక్ పోలీసులు

ప్రారంభంలోనే ఎదురైన బాలారిష్టాలు

గతంలో జీటీరోడ్డులో సెంట్రల్ పార్కింగ్‌ను పోలీస్‌శాఖ అమలు చేసింది. అయితే పలు కారణాల వల్ల విఫలమయింది. దీంతో దాన్ని రద్దు చేశారు. ప్రస్తుతం జీటీరోడ్డులో ఎక్కడపడితే అక్కడ వాహనా లను నిలిపివేయడంతో దీని పరిష్కారానికి ఎస్పీ త్రివిక్రమవర్మ సెంట్రల్ పార్కింగ్ అమలుచేయాలని ట్రాఫిక్ విభాగాన్ని ఆదేశించారు. ఆ క్రమంలోనే బుధవారం దాన్ని అమలు చేశారు. కేవలం ద్విచక్రవా హనాలే కాకుండా ఆటోలు, కార్లు పార్క్ చేయడంతో విశాలమైన జీటీ రోడ్డు ఇరుకుగా మారిపోయింది. దీంతో ఏడురోడ్ల జంక్షన్ నుంచి సూర్యమహల్ జంక్షన్ వరకు వివిధ పనులపై వెళ్లేవారు సెంట్రల్ పార్కింగ్ కారణంగా ఇబ్బందులు పడుతున్నారు. ఆరంభంలో ఎదురైన సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించి సెంట్రల్ పార్కింగ్ విధానం విజయవంతంగా అమలు చేయాల్సి ఉంది.

చేనేత కార్మికుల ఇంట ఉన్నత ఉద్యోగాల పంట

- రెండు ఉద్యోగాలకు ఎంపికైన చేనేత కార్మికుని కుమార్తె
- హర్షం వ్యక్తం చేస్తున్న తల్లిదండ్రులు



ఆకాశం అనూరాధ

వారిది చేనేత కుటుంబం. నేత నేస్తే గాని కుటుంబం గడిచే పరిస్థితి లేదు. వారి కుటుంబంలో ఎవ్వరూ పెద్దగా చదువుకోలేదు. కాని జీవితంలో మంచిగా స్థిరపడాలనే ఆమె లక్ష్యం ముందు కుటుంబ పరిస్థితులు అడ్డు కాలేదు. తల్లిదండ్రుల ప్రోత్సాహంతో ఇంజనీరింగ్ పూర్తి చేసిన ఆమెకు రెండు ఉన్నత ఉద్యోగాలు వరిం చాయి. ఆమె తల్లిదండ్రుల కష్టానికి తగిన ప్రతిఫలం అందుకున్నారు. మండల కేంద్రం, బత్సలవీధికి చెందిన బీటెక్ విద్యార్థిని ఆకాశం అనూరాధ ఆ ఘనత సాధించారు.

(పొందూరు)

చేనేత కార్మిక కుటుంబానికి చెందిన అనూరాధ రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖ నిర్వహించిన సహాయ కార్యనిర్వాహక ఇంజనీరు (ఏఈఈ), ఏపీ జెన్‌కోలోను సహాయ ఇంజనీరు పోస్టులకు ఎంపికయ్యారు. తల్లిదండ్రులు ఆకాశం రాజారావు, ఉమలు చేనేత కార్మికులు. అనూరాధ చిన్నప్పటి నుంచి చదువులో చురుగ్గా ఉండేవారు. ఆమె ప్రాథమిక విద్య పొందూరులోను, ఆరు నుంచి పదో తరగతి వరకు వెన్నలవలస నవోదయలోను చదువుకున్నారు. ఇక ఇంటర్మీడియట్ విశాఖ నారాయణలో పూర్తి చేశారు. విజయనగరం జేఎన్‌టీయూలో మెకానికల్ ఇంజనీరింగ్ చదివి కాలేజి స్థాయిలో ద్వితీయ స్థానం సాధించారు. హైదారాబాద్‌లోని ఇన్ఫోటెక్‌లో సాఫ్ట్‌వేర్ ఇంజనీరుగా పనిచేసి ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్‌లో భాగంగా ఇటు ఐటీడీఏ, ఏపీ జెన్‌కో ఏఈఈ ఉద్యో గాలకు ఎంపికయ్యారామె. ప్రస్తుతం పార్వతీపురం ఐటీడీఏలో సహాయ ఇంజనీరుగా ఆమె ఉద్యోగంలో చేరారు. త్వరలోనే జెన్‌కోలో ఏఈఈ గా పోస్టింగ్ రానుంది. ఈ సందర్భంగా ఆమె ఆంధ్రజ్యోతితో ఫోనులో మాట్లాడుతూ ఏ ఉద్యోగంలో స్థిరపడాలో ఇంకా నిర్ణయించుకోలేదని చెప్పారు. తమ కుమార్తెకు ఒకేసారి రెండు ఉన్నతమైన ప్రభుత్వ ఉద్యోగాలు రావడంపై తల్లిదండ్రులు రాజారావు, ఉమ హర్షం వ్యక్తం చేస్తున్నారు.

పిడుగుపాటుకు ఇద్దరికి తీవ్ర గాయాలు

● ఒకరి పరిస్థితి ఆందోళనకరం


చికిత్స పొందుతున్న నారాయణమూర్తి

కైజోల(పలాస): పిడుగుపడడంతో పలాస మండలం కైజోల గ్రామానికి చెందిన తెప్పల నారాయణమూర్తి అనే రైతు తీవ్రగాయాల పాలయ్యాడు. తన పొలంలో ఉబాలు చేస్తుండగా బుధవారం సాయంత్రం పిడుగులు పడడంతో పొలంలోనే కుప్పకూలిపోయాడు. క్షతగాత్రుడ్ని 108 వాహనంలో పలాస ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఆయన పరిస్థితి ఆందోళనకరంగా ఉండడంతో అంబులెన్స్‌లో శ్రీకాకుళం రిమ్స్‌కు తరలించారు. అదే విధంగా శాసనం గ్రామానికి చెందిన నీలాపు శాంతమ్మ అనే రైతు పొలంలో పనిచేస్తుండగా పిడుగు పడడంతో అస్వస్థతకు గురైంది. ఆమెను పలాస సీహెచ్‌సీలో చికిత్స అందిస్తున్నారు. ఘటనా స్థలానికి ఎస్‌ఐ సురేష్ చేరుకొని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. పిడుగులు పడిన సంఘటనపై రైతులంతా ఆసుపత్రికి చేరుకొని బాధితులను ఓదార్చారు.

అంబేద్కర్ వర్సిటీలో ర్యాగింగ్ !?

● వదంతులపై ఎస్పీ ఆరా

ఎచ్చెర్ల: డాక్టర్ బీఆర్ అంబేద్కర్ యూనివర్సిటీలో ర్యాగింగ్ జరుగుతున్నట్లు పుకార్లు షికార్లు చేస్తున్నాయి. ర్యాగింగ్ ఫ్రీ క్యాంపస్‌గా పేరొందిన అంబేద్కర్ వర్సిటీలో ఎప్పుడూ లేనిది ఈ ఏడాది ర్యాగింగ్ జరుగుతుందన్న వదంతులు జోరుగా విన్పిస్తున్నాయి. ముఖ్యంగా విద్యార్థినులు ఉండే నాగావళి హాస్టల్‌లో ర్యాగింగ్ జరుగుతున్నట్టు వదంతులు విన్పిస్తున్నాయి. ఏనాడు వర్సిటీలో ర్యాగింగ్‌కు పాల్పడిన సంఘటనలు చోటుచేసుకోలేదు. పరిచయం పేరిట సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థుల పట్ల వికృత చేష్టలకు పాల్పడుతున్నారన్న ఆరోపణలున్నాయి. ఇప్పటికే ఓ అజ్ఞాత వ్యక్తి పేరిట యూజీసీకి ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. దీనిపై వర్సిటీ అధికారులు కూడా తీవ్రంగా స్పందించి ఒకటికి రెండు సార్లు వంశధార, నాగావళి హాస్టల్స్ విద్యార్థులతో సమావేశమై ర్యాగింగ్ వలన కలిగే ఇబ్బందులను వివరించారు. నాగావళి హాస్టల్‌లో కాంట్రాక్ట్ అధ్యాపకురాలు, మరో మహిళ కూడా రాత్రి పూట నిఘా వేస్తున్నారు. అయినా ఎందుచేతనో మరి ర్యాగింగ్ పేరు విన్పించడం విచారకరం. ఇప్పటికే వర్సిటీలో న్యాయశాఖ, పోలీసు శాఖ ఆధ్వర్యంలో ర్యాగింగ్ నిరోధక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. సమావేశమైన విద్యార్థులతో ర్యాగింగ్‌కు పాల్పడమని ప్రతిజ్ఞ కూడా చేయించారు. వర్సిటీలో ర్యాగింగ్ జరుగుతుందన్న పుకార్లపై జిల్లా పోలీసు సూపరింటెం డెంట్ త్రివిక్రమ వర్మ ఆరా తీశారు. అవసరమైతే పోలీసు నిఘాను మరింత పెంచాలని యోచిస్తున్నారు. సరదా కోసమైనా విద్యార్థులు పరిచయం పేరిట ర్యాగింగ్‌కు పాల్పడితే జీవితాలను నాశనం చేసుకున్నవారవుతారు. వర్సిటీలో విద్యార్థులందరూ స్నేహ పూర్వక వాతావరణంలో మెలగాలి. అలాకాకుండా వికృత చేష్టలకు పాల్పడడం వల్ల తమ భవిష్యత్తు అంధకారంలోకి నెట్టబడు తుందనడంలో సందేహం లేదు. వర్సిటీ అధికారులు కూడా డేగ కన్నుతో విద్యార్థుల కదలికలపై పరిశీలిస్తున్నారు. ఇప్పటి వరకు ఏ విద్యార్థి కూడా తనపై ర్యాగింగ్ చేశారని గానీ, సీనియర్లు అల్లరి చేస్తున్నారని గానీ వర్సిటీ అధికారులకు ఫిర్యాదు చేసిన దాఖలాలు లేవు.


డా.బీఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ

● స్క్వాడ్‌లను నియమించాం

– ప్రొఫెసర్ బిడ్డిక అడ్డయ్య, చీఫ్ వార్డెన్

అంబేద్కర్ వర్సిటీలోని హాస్టల్స్‌లో ర్యాగింగ్‌కు పాల్పడకుండా విద్యార్థులపై గట్టి నిఘా వేశాం. స్క్వాడ్‌లను కూడా నియమించి విద్యార్థుల కదలికలను నిత్యం పరిశీలిస్తున్నాం. నాగావళి హాస్టల్‌లో ఇద్దరు మహిళా ఉద్యోగినులు రాత్రి పూట అక్కడే ఉండి విద్యార్థినులపై ప్రత్యేక నిఘా వేస్తున్నారు. ర్యాగింగ్ ఫ్రీ క్యాంపస్‌గా ఉంచేందుకే అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నాం. ఈ విషయంలో విద్యార్థులు, తల్లిదండ్రులు ఆందోళన చెందాల్సిన పనిలేదు.

వ్యాన్‌ను ఢీకొన్న కారు

ఇందిరానగర్(పలాస): స్థానిక అక్కుపల్లి రోడ్డులో నిలుపుదల చేసిన టీయువీ 300 వ్యాన్‌ను ఐ20 కారు ఢీకొంది. మంగళవారం అర్ధరాత్రి తరువాత జరిగిన ఈ ఘటనలో కారులో ఉన్నవారికి ఎటువంటి దెబ్బలు తగలలేదు. పవర్‌గ్రిడ్ కార్పొరేషన్‌కు చెందిన టీయువీ300 వాహనం రోడ్డుకు పది అడుగుల దూరంలో పార్కింగ్ చేసి డ్రైవర్ తమ ఇంటికి వెళ్లిపోతుంటాడు. ఈ క్రమంలో అర్ధరాత్రి దాటిన తరువాత కారు దూసుకొచ్చి టీయువీ వాహనాన్ని బలంగా ఢీకొంది. బుధవారం కాశీబుగ్గ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని కారును పోలీసుస్టేషన్‌కు తరలించారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు విద్యార్థులకు గాయాలు

భామిని: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న బి.తరుణ్‌కుమార్, సాయికుమార్‌లు రోడ్డు ప్రమాదంలో గాయాలపాలయ్యారు. బుధవారం కళాశాలకు వచ్చిన వారు ద్విచక్రవాహనంపై కళాశాల బయటకు వెళ్లి తిరిగి వస్తున్న సమయంలో మలుపు తిప్పుతున్న టిప్పర్‌ను ఢీకొనడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. క్షతగాత్రులను స్థానిక పీహెచ్‌సీకి తరలించగా వైద్యాధికారి ఫణికుమార్ ప్రథమ చికిత్స అందజేశారు. మెరుగైన చికిత్స నిమిత్తం శ్రీకాకుళం రిమ్స్‌కు తరలించారు.

రైలు కిందపడి మహిళ మృతి

ఆమదాలవలస : ఆమదాలవలస రైల్వేస్టేషన్ సమీపంలో ఆఫ్‌లైన్‌పై గుర్తు తెలియని మహిళా మృతదేహాన్ని కనుగొన్నట్లు జీఆర్‌సీ హెచ్‌సీ చిరంజీవి తెలిపారు. మృతురాలికి సుమారు 50ఏళ్లు ఉంటుందని, చామంచాయవర్ణం కలిగి, కుంకుమ,పసుపు,ఆకుపచ్చరంగు చీరపై పువ్వులు ఉన్నాయని, ముదురాకుపచ్చ బ్లౌజ్ వేసుకున్నారని తెలిపారు. రైలుట్రాక్ దాటుతుండగా రైలు ఢీ కొని మృత్యువాత పడి ఉంటుందని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం శ్రీకాకుళం రిమ్స్‌కు తరలించామని జీఆర్‌సీ ఎస్.ఐ. కె. రవికుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

సమాచారం

నేడు 'రైతుసేవలో రెవెన్యూశాఖ'

మందస/హరిపురం: మండలంలోని పిడిమందస, మధ్య, బేతాళపురం, లక్ష్మీపురం, రట్టి పంచాయతీల్లో గురువారం రైతు సేవలో రెవెన్యూ శాఖ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తహసీల్దార్ శ్యామసుందరరావు తెలిపారు. రెండు బృందాలతో నిర్వహించే ఈ కార్యక్రమాన్ని రైతులంతా సద్వినియోగపర్చుకోవాలని కోరారు.

నేడు వార్డెన్లకు శిక్షణ

హరిపురం:మందస మండలంలోని కుంటికోటలో గల వైటీసీలో జిల్లా సాంఘిక సంక్షేమ శాఖకు చెందిన వసతి గృహ వార్డెన్లకు విధులు, బాధ్యతలపై ఒక్క రోజు ఓరియేంటేషన్ శిక్షణ కార్యక్రమం గురువరం నిర్వహించనున్నట్లు జిల్లా హెచ్ఆర్‌డీ మేనేజర్ మోహనరావు తెలిపారు. ఈ కార్యక్రమానికి వసతిగృహాసంక్షేమ అధికారులు హాజరుకావాలని కోరారు.



బాతుపురంలో పింఛన్ పంపిణీచేస్తున్న తిరుమలరావు

5లోగా పింఛన్లు పంపిణీ పూర్తి చేయండి

వజ్రపుకొత్తూరు: సామాజిక పెన్షన్లు పంపిణీ ఐదో తేదీలోగా పూర్తి చేయాలని ఎంపీడీవో తిరుమలరావు ఆదేశించారు. బుధవారం ఆయన గరుడభద్ర, అక్కుపల్లి, మెట్టూరు, బాతుపురం, పల్లిసారథి, డోకులపాడు, కిడిసింగి పంచాయతీల్లో పింఛన్లు పంపిణీ పరిశీలించారు. కొన్నిచోట్ల సిగ్నల్ సమస్య ఉన్నప్పటికీ వైఫే సాయంతో పింఛన్లు పంపిణీ చేయాలన్నారు. డోకులపాడు, వజ్రపుకొత్తూరులో నిర్వహిస్తున్న చెత్త సమీకరణ కేంద్ర భవనాన్ని పరిశీలించారు.

పింఛన్ల పంపిణీ పరిశీలన

మందస: మందస పంచాయతీ కార్యాలయం ఆవరణలో బుధవారం ఎన్‌టీఆర్ భరోసా పథకం కింద సామాజిక పింఛన్లు పంపిణీని ఎంపీడీవో పి.చంద్రకుమారి పరిశీలించారు. వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు ఎటువంటి ఆటంకాలు లేకుండా పింఛన్ సొమ్ము పంపిణీ చేయాలని ఉద్యోగులను ఆదేశించారు.

సోదరభావంతో శాంతి సమాజం



మాట్లాడుతున్న బ్రహ్మకుమారి శారద

హరిపురం:సోదర భావంతో శాంతి యుతమైన సమాజం ఏర్పాటు చేయవచ్చని బ్రహ్మకుమారి శారద తెలిపారు. మందస మండలంలోని హరిపురంలోని ప్రజాపతి ఈశ్వరీయ విశ్వాలయంలో బుధవారం ఏర్పాటుచేసిన రక్షాభందన్ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూప్రజల్లో శాంతిభావం ఉంటేనే సమాజంలో శాంతి,సౌభ్రాతృత్వం లభిస్తాయని తెలిపారు.శాంతిసమసమజంకోసం ప్రజలంతా పాటుపడాలని హరిపురంలో ర్యాలీ నిర్వహంచారు.కార్యక్రమంలో వరలక్ష్మి, జయలక్ష్మి, కిరణ్, కైలాస్, అప్పారావు, బాలాజీ పాల్గొన్నారు.

రామారావు సేవలు చిరస్మరణీయం

ఎమ్మెల్యే గౌతు శివాజీ



మాట్లాడుతున్న ఎమ్మెల్యే శివాజీ

ఉమాగిరి(హరిపురం): ఎంపీడీవోగా, వివిధ హోదాల్లో సమాజానికి శిష్టురామారావు చేసిన సేవలు చిరస్మరణీయమని ఎమ్మెల్యే గౌతు శివాజీ తెలిపారు. మందస మండలం లోని జిల్లుండ పంచాయతీ ఉమాగిరి గ్రామానికి చెందిన విశ్రాంతి ఎంపీడీవో రామారావు ఇటీవల మృతిచెందడం తో బుధవారం విశ్రాంత ఎంఈవో గుంట చక్రపాణి అధ్యక్షతన సంతాపసభ ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా శివాజీ మాట్లాడుతూ ఏ స్థాయిలో ఉన్నా.. ప్రజలు, సమాజం కోసం ఆలోచన ఉండాలని, ఈ విషయంలో రామారావును ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. అనం తరం మహిళలకు దుస్తులు అందజేశారు. కార్యక్రమంలో న్యాయవాది వడిశ బాలకృష్ణ, వైసీపీ జిల్లా ప్రధానకార్యదర్శి మెట్ట కుమారస్వామి, గొర్లె కిరణ్, శిష్టురమేష్, కొర్ల విశ్వనాధం, ఎం.చిన్నయ్య, తిరుపతిరావు, ఆనందరావు, బాబ్జీ, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

వెదురు వనాల దోపిడీ

● యథేచ్ఛగా అక్రమరవాణా ● చోద్యంచూస్తున్న అటవీశాఖ అధికారులు



జాతీయరహదారిపై రవాణాకు సిద్ధంగా ఉన్న వెదురు

హరిపురం: వెదురు వనాలు దోపిడీకి గురవుతున్నాయి. కొందరి అధికారుల నిర్లక్ష్యం పుణ్యమాని అక్రమార్కుల పాలవుతున్నాయి. పగలు, రాత్రి తేడా లేకుండా నాటుబండ్లు, ట్రాక్టర్లు, లారీల ద్వారా ఇతర జిల్లాలకు తరలిస్తున్నాయి. నిత్యకృత్యంగా జరుగుతున్నా అటవీఅధికారులు చోద్యంచూస్తున్నారు. జిల్లాలో మందస, సోంపేట మండలాల పరిధిలో విస్తారంగా విస్తరించిన మహేంద్రగిరుల నుంచి యథేచ్ఛగా వెదురు అక్రమ రవాణాపై రవాణా జరుగుతోంది.

జిల్లాలో సుమారు 20 వేల హెక్టార్ల అటవీ భూమిలో టేకు, వెదురు వనాలు విస్తారంగా ఉన్నాయి. వీటిలో మహేంద్రగిరుల ప్రాంతంలోనే సుమారు 12వేల హెక్టార్లలో వెదురు వనాలు విస్తరించి ఉన్నాయి. వీటి అభివృద్ధి రక్షణకోసం 1994లో వీఎస్ఎస్‌లను ఏర్పాటు చేశారు. అటవీప్రాంతంలో ఉండే గిరిపుత్రులే సభ్యులుగా జిల్లాలో 241 వీఎస్ఎస్‌లు, సముద్ర తీరంలో 41 ఎఫ్‌డీఏలను ఏర్పాటుచేశారు. కాశీబుగ్గ రేంజి పరిధి మందస అటవీప్రాంతంలో పలాస, మందస, సోంపేట, కంచిలి, ఇచ్ఛాపురం తదితర మండలా ల్లో 68 వీఎస్ఎస్‌లు, 14 ఎఫ్‌డీఏలు ఉన్నాయి. వీటిలో ఒక్కో సంఘానికి 13 నుంచి 20 మంది సభ్యులు ఉన్నారు.

విధి నిర్వహణ ఇలా..

ఒక్కో సంఘ పరిధిలో సమీప వందల ఎకరాల అటవీ భూమి అప్పగించి చెట్లు పెంచాలి. వీటి కోసం ఏటా లక్షల రూపాయలతో పనులు చేపడుతున్నారు. చెట్ల మధ్య ముళ్లపొదలు తొలగించి టేకు, ఏగిస, నేరడితోపాటు పలు అటవీ చెట్లకు కొమ్మలు తొలగించి సింక్లింగ్ చేపట్టడం, గట్లు వేయడం, నీటి నిల్వ కోసం నీటి కుంటలు తవ్వడం, అటవీ ఉత్పత్తులకు రక్షణ కల్పించి జీడి, మామిడి ద్వారా వచ్చే ఆదాయాన్ని మళ్లీ అడవి అభివృద్ధికే ఖర్చు చేయాలి. కాగా ఈ సంఘాలు నిర్వీర్యం కావడంతో కనీసం పనులు సాగడం లేదు. దీంతో అటవీ రక్షణ కరవైంది.

గిరిపుత్రుల వలసలు

పదేళ్లకుపైగా రూ.లక్షల వ్యయంతో గిరిపుత్రులు అటవీ అభివృద్ధి చేపట్టారు. కాగా కొన్నేళ్లుగా అభివృద్ధి నిధులు మంజూరు కాక, ఇతర ప్రాంతాలకు గిరిపుత్రులు వలసపోతున్నారు. దీంతో అటవీ రక్షణ కరువై విలువైన అటవీ సంపద అక్రమార్కుల పాలవుతోంది. వెదురు అక్రమ రవాణాకు గిరిజనులనే వారధులుగా ఉపయోగించి కొండల పైనుంచి కొట్టి తెస్తున్నారు. వారికి వెదురు బొద్దుకు రూ.100 చొప్పున చెల్లిస్తున్నారు. అక్కడి నుంచి నాటుబండ్లపై సురక్షిత ప్రాంతాలకు తరలించి ట్రాక్టర్లు, లారీలపై ఇతర ప్రాంతాలకు, అంతర రాష్ట్రాలకు తరలిస్తున్నారు.

అక్రమ మార్గాలివి..

బుడార్సింగి, చీపి, సవరమధ్య, సాబకోట, సవరకృష్ణాపురం, కోష్ఠా ప్రాంతం, బాతుపురం, అంబటికంబారం, కొండలోగాం తదితర ప్రాంతాలు కలప అక్రమ రవాణాకు మార్గాలుగా మారాయి. అక్కడ నుంచి జాతీయరహదారి బాలిగాం, కొర్లాం, కుంటికోట వంటి ప్రాంతాల్లో వేసి లారీల నుంచి సూదూర ప్రాంతాలకు తరలిస్తున్నారు. కాగా అక్రమార్కులు నెలకోసారి సంబంధిత అటవీ అధికారులకు మామూళ్లు చెల్లిస్తుండడంతో అక్రమ రవాణాకు అడ్డుకట్ట లేకుండా పోయింది. నాటుబండ్లు, సైకిళ్లు, ఆటోలకు ఒక్కో రేటు చొప్పున అక్ర మ వసూళ్లు చేపడుతున్నట్లు పలువురు బహిరంగంగా విమర్శిస్తున్నారు. దీంతో పట్టపగలు యథేచ్ఛగా జరుగుతున్న వెదురు అక్రమ రవాణాతో ఈ ఆరోపణలకు మరింత బలం చేకూరుతోంది.

గార్డులదే బాధ్యత..

వెదురు అక్రమ రవాణా విషయం దృష్టిలోకి వచ్చిందని కాశీబుగ్గ అటవీ రేంజీ అధికారి అరుణ్ ప్రకాష్ తెలిపారు. బాధ్యత అంతా సంబంధిత పరిధిలోని గార్డులకే అప్పగించామని చెప్పారు. అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. నిఘా వ్యవస్థను మరింత బలోపేతం చేస్తున్నామని చెప్పారు. అక్రమవసూళ్లపై పరిశీలించి తగు చర్యలు చేపడతామని తెలిపారు.

ఇక్కడ భవనం..అక్కడ రోడ్డు



తుఫాన్ భవనానికి ఎదురుగా నిర్మించిన రోడ్డు

ఇదీ చినవంక తుఫాన్ షెల్టర్ రోడ్డు దుస్థితి

చినవంక(వజ్రపుకొత్తూరు):మండలంలోని చినవంకలో తుఫాన్ రక్షిత భవనానికి వెళ్లే రోడ్డు, భవనానికి వెళ్లే దారిలో కాకుండా ఇష్టారాజ్యంగా నిర్మించడంపై విమర్శలు వినిపిస్తున్నాయి. భవనం ఉన్నకోట కాకుండా, మరో చోట నిర్మించడం విశేషం. కొంతమేరకు మాత్రమే రోడ్డు నిర్మించి, మిగతా భాగాన్ని విడిచిపెట్టారు. దీనికితోడు రోడ్డుకు ఎదురుగా శిలాఫలకం ఉండడంతో వాహనాలు సైతం వెళ్లలేని దుస్థితి నెలకొంది. కనీసం రోడ్డుకు ఎదురుగాఉన్న శిలాఫలకాన్ని మరో చోటకు మారిస్తే కొంత ఉపయోగకరంగా ఉంటుందని గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మదనాల ప్రకాశరావు తెలిపారు. తుఫాన్ భవనంలోకి వెళ్లేందుకు రోడ్డు ఉన్నా వాహనాలు వెళ్లేందుకు అనుకూలంగా లేదని వాపోయారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డుకు ఎదురుగా ఉన్న శిలాఫలకం మార్చడంతో పాటు భవనానికి ఎదు రుగా రోడ్డు నిర్మించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

అమ్మో...బాతుపురం-పెదవంక రోడ్డు

● అడుగడుగునా గోతులమయం
● తరచూప్రమాదాలు ● తాత్కాలికంగానైనా మరమ్మతుకు నోచుకోని వైనం



గోతులమయమైన బాతుపురం రోడ్డు

బాతుపురం(వజ్రపుకొత్తూరు):బాతుపురం-పెదవంక ఆర్అండ్‌బీ రోడ్డు అడుగడుగునా గోతుల మయమైంది. దీంతోపాటు రోడ్డుపై ఇసుక చేరడంతో ప్రమాదాలు సంభవిస్తున్నాయి. నిత్యం ఈ రోడ్డుపై ప్రమాదాలు జరుగుతున్నా ఆర్అండ్‌బీ అధికారులు చోద్యం చూస్తున్నారు. ఏటా వర్షాకాలంలో ఈ ప్రమాదాల సంఖ్య పెరుగుతున్నాయని స్థానికులు చెబుతున్నారు.తరచూ ద్విచక్రవాహనచోదకులు గోతుల్లో పల్టీలు కొట్టి గాయపడుతున్నారు. కనీసం గోతులమయమైన చోట తాత్కాలిక మరమ్మతులకు నోచుకోవడంలేదు. అలాచేస్తే ప్రమాదాలు నివారించ వచ్చని పలువురు చెబుతున్నారు.

ఇసుక తొలగించాలి



రోడ్డుపై పేరుకుపోతున్న ఇసుక తొలగించాలి. ప్రమాదాలు జరుగుతున్నా అధికారులు స్పందించకపోవడం విమర్శలకు తావిస్తోంది. ప్రధానంగా రాత్రి వేళల్లో ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయి.ఇసుక చేరిన వెంటనే తొలగించే విధంగా అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలి.

-తామాడ జానకిరావు, బైపల్లి

గోతుల వల్ల ప్రమాదాలు



బాతుపురం వద్ద ఉన్న గోతుల వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయి. అధికారులు ఈ విషయంలో స్పందించకపోవడం బాధాకరం. ప్రధానంగా ద్విచక్రవాహనచోదకులు గాయపడుతున్నారు. వెంటనే రోడ్డు మరమ్మతుచేపట్టాలి.

-రెయ్యి రమేష్, చినవంక

చంద్రన్న బీమా పంపిణీ

నెహ్రూనగర్(పలాస): చంద్రన్నబీమా పేదలకు వరమని కౌన్సిలర్ బల్ల రేవతి తెలిపారు. స్థానిక నెహ్రూనగర్‌లో ఇటీవల మరణించిన చంద్రశేఖర్ త్రిపాఠి కుటుంబానికి చంద్రన్నబీమా కింద రూ.ఐదు వేలు నగదు అందజేశారు. ఈకార్యక్రమంలో బల్ల శ్రీనివాస్, భాస్కరరావు,బత్తుల గోవింద్,రాము పాత్రో, ఆర్‌పీ పుణ్యవతి,తులసి పాల్గొన్నారు.



చంద్రన్నబీమా అందజేస్తున్న రేవతి



మొక్క నాటుతున్న గురిటి సూర్యనారాయణ

పర్యావరణాన్ని పరిరక్షించండి

ఉల్లాసపేట(పలాస):ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని వైస్‌చైర్మన్ గురిటి సూర్యనారాయణ పిలుపునిచ్చారు. సీతమ్మగుడి దేశబట్టి కాలువపై బుధవారం వైస్‌చైర్మన్‌తో పాటు కాలనీ యువకులు మొక్కలు నాటారు. కార్యక్రమంలో గురిటి శివ, పి.కృష్ణ, షేక్‌మస్తాన్, కె.మోహనరావు, సింహాచలం, ఈశ్వరరావు, శంకర్ పాల్గొన్నారు.

దివ్యాంగునికి పింఛను మంజూరు

పలాస: ఎన్‌టీఆర్ భరోసా కింద ఓ దివ్యాంగునికి పింఛన్‌ను పలాస ఎమ్మెల్యే గౌతు శివాజీ మంజూరు చేశారు. ఈ మేరకు బుధవారం బాధితుడికి పింఛన్ అందజేశారు. పలాస మున్సిపాల్టీలోని 18వవార్డుకు చెందిన దివ్యాంగుడు గంధం రాజ్‌కుమార్ పలుసార్లు పింఛన్ కోసం దరఖాస్తు చేసుకున్నా మంజూరుకాలేదు.దీంతో ఆయన తండ్రి శ్రీనివాసరావు ఎమ్మెల్యే శివాజీ వద్ద తన ఆవేదన తెలియజేయడంతో వెంటనే మంజూరుకు చర్యలుచేపట్టారు. కార్యక్రమంలో కమిషనర్ పి.జగన్మోహనరావు, సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామస్థాయికి కార్యక్రమాలు తీసుకెళ్తాం

వైసీపీ సమన్వయకర్త డాక్టర్ సీదిరి అప్పలరాజు



సమావేశంలో పాల్గొన్న వైసీపీ నాయకులు

పలాస:వైసీపీ చేపడుతున్న కార్యక్రమాలు గ్రామస్థాయిలో తీసుకెళ్లడానికి చర్యలు తీసుకుంటామని ఆ పార్టీ సమన్వయకర్త డాక్టర్ సీదిరి అప్పలరాజు తెలిపారు. బుధవారం పలాసలో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడుతూ గ్రామ, బూత్ కమిటీలు వేసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా వైఎస్ కుటుంబం, విజయశంఖారావం, నవరత్నాల సభలపై చర్చించారు. కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు దువ్వాడ శ్రీకాంత్, బళ్ల గిరిబాబు, పైల చిట్టి, మరడ భాస్కరరావు, ఎంపిపి కొయ్యి శ్రీనివాస రెడ్డి, పీఏసీఎస్ అధ్యక్షుడు దువ్వాడ మధుకేశ్వరరావు, డబ్బీరు భవానిశంకర్, యవ్వారి మోహనరావు, జగన్నాయకులు పాల్గొన్నారు.

'పేదలపై భారం మోపుతున్న మోడి'

శ్రీకాకుళం సిటీ:దేశప్రజలకు ప్రధానిమోదీ అసలు రంగు బయటపడుతోందని, 2019 ఎన్నికల నాటికి మోడి వికృత విశ్వరూపం వెల్లడవుతుందని పీసీసీ అధికార ప్రతినిధి రత్నాల నరసింహమూర్తి ఒక ప్రకటనలో ఆరోపించారు. మోడి ప్రధానమంత్రి అయిన తర్వాత వరుసగా పేద, మధ్యతరగతి ప్రజలపై భారం మోపారని విమర్శించారు.2019 ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెబుతారని తెలిపారు.

రేపటి నుంచి ప్యానల్ న్యాయవాదులకు శిక్షణ

శ్రీకాకుళం లీగల్ : జిల్లాలోని ప్యానల్ న్యాయవాదులకు రెండు రోజుల పాటు శిక్షణనివ్వనున్నట్లు జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కె.శ్యామలాదేవి చెప్పారు. ఈమేరకు సంస్థ కార్యాలయంలో బుధవారం ఏర్పాటుచేసిన విలేఖర్ల సమావేశంలో ఆమె మాట్లాడుతూ జాతీయ, రాష్ట్ర న్యాయాసేవాధికార సంస్థల ఆదేశాల మేరకు జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 5, 6 తేదీల్లో రెండురోజులపాటు ప్యానల్ న్యాయవాదులకు శిక్షణ ఇవ్వనున్నామన్నారు. పలు అంశాలపై అవగాహన కల్పించనున్నట్టు ఆమె తెలిపారు. ప్యానల్ న్యాయవాదులు ఈ అవకాశాలన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు.

ఏటీఎం చోరీలపై అప్రమత్తంగా ఉండండి

●టార్గెట్‌చేసిన ఒడిశా దొంగల బృందం ●పోస్టర్ విడుదలచేసిన కాశీబుగ్గ డీఎస్పీ వివేకానంద



పోస్టర్ విడుదల చేస్తున్న డీఎస్పీ వివేకానంద

పలాస: ఏటీఎం చోరీపై అప్రమత్తంగా ఉండాలని కాశీబుగ్గ డీఎస్పీ సీహెచ్.వివేకానంద తెలిపారు. ఒడిశాకు చెందిన ప్రత్యేక దొంగల బృందం ఏటీఎంలను టార్గెట్‌గా చేసుకొని దొంగతనాలకు పాల్పడుతోందని చెప్పారు. బుధవారం పలాసలో ఏటీఎం దొంగల వివరాలతో కూడిన పోస్టర్‌తో పాటు ఏటీఎంలో ఏ విధంగా నగదు డ్రా చేయాలనే విషయంపై పోస్టర్ కూడా విడుదలచేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అపరిచిత వ్యక్తులు ఏటీఎం కార్డు నెంబరు, పిన్‌కోడ్ అడిగిన వెంటనే ఇవ్వవద్దని సూచించారు. ఏ బ్యాంకు కూడా ఏటీఎం కార్డులు, పిన్ నెంబర్లపై ప్రశ్నించవని, ఈ విషయాన్ని ప్రజలంతా గుర్తిస్తే దొంగతనాలు జరిగే అవకాశం ఉండదని తెలిపారు. ఏటీఎంకార్డుల ద్వారా నగదు విత్‌డ్రా చేస్తే బ్యాంకుకు ఫోన్‌నెంబరు తప్పనిసరిగా అనుసంధానం చేయాలని, దీని వల్ల విత్‌డ్రా చేసిన వెంటనే సమాచార వ్యవస్థ ద్వారా వివరాలు తెలుసుకునేందుకు అవకాశం ఉంటుందని చెప్పారు. ఒకవేళ బ్యాంకు అధికారులు అనుసంధానం చేయడానికి నిరాకరిస్తే తమకు వెంటనే ఫిర్యాదు చేయాలని కోరారు. పలాస, మందస మండలాల్లో ఇటీవల జరిగిన ఏటీఎం దొంగతనాలపై తమ ప్రత్యేక సిబ్బంది ప్రయత్నిస్తున్నారని, ఒడిశా ఓ బృందాన్ని పంపించామని, త్వరలో కేసును ఛేదిస్తామని స్పష్టం చేశారు.

లాడ్జీల్లో సీసీ కెమెరాలు ఏర్పాటుచేయండి

దొంగతనాలు చేసేందుకు లాడ్జీల్లో దిగుతుండడంతో ప్రతీ లాడ్జీలో సీసీ కెమెరాలు ఏర్పాటుచేయాలని డీఎస్పీ సూచించారు. కస్టమర్ల వివరాలతో పాటు ఫోన్‌నెంబరు కచ్చితంగా తీసుకున్న తర్వాతే రూమ్ ఇవ్వాలనితెలిపారు. సమావేశంలో సీఐలు భవానీప్రసాద్, అవతారం, ఎస్‌ఐ సురేష్‌కుమార్‌తో పాటు టెక్కలి డివిజన్‌లోని ఎస్‌ఐలు పాల్గొన్నారు.

విధి నిర్వహణలో అప్రమత్తత అవసరం

విశ్రాంత ఎస్‌టీవో సింహాచలం

హరిపురం:విధి నిర్వహణలో ప్రతి అధికారి అప్రమత్తంగా ఉండాలని, ప్రజాసేవే ధ్యేయంగా ముందుకు సాగాలని విశ్రాంత ఎస్‌టీవో డి.సింహాచలం సూచించారు. మందస మండలం కుంటికోట యువజన శిక్షణ కేంద్రం(వైటీసీ)లో బుధవారం రెండురోజు జిల్లా గెజిటెడ్ అధికారులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. హెచ్‌ఆర్‌డీ మేనేజర్ ఎస్.మోహనరావు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారులు, ఎంపీడీవోలు, ప్రభుత్వ వైద్యులు, స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారులు విధి నిర్వహణలో బాధ్యతలు తెలుసుకొని ప్రజా సేవకులుగా పేరుతెచ్చుకోవాలని సూచించారు. గెజిటెడ్ అధికారుల విధులు, బాధ్యతలు, ఆర్థిక లావాదేవీలు సమయంలో కోర్టులో ఎదుర్కోవలసిన పలు విషయాలు వివరించారు. అనంతరం హ్యూమన్ రిసోర్స్‌లో కొత్త పాలసీలు, బడ్జెట్ పత్రాల నిర్వహణపై పలు సూచనలు సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్యామసుందరరావు, వైటీసీ మేనేజర్ రామునాయుడు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సింహాచలం



'బయోమెట్రిక్' ద్వారా ఎరువుల పంపిణీ

పీఏసీఎస్ అధ్యక్షుడు దువ్వాడ శ్రీధర్

బ్రాహ్మణతర్లా(పలాస):బయోమెట్రిక్ విధానం ద్వారా ఎరువుల పంపిణీకి శ్రీకారం చుట్టామని పీఏసీఎస్ అధ్యక్షుడు దువ్వాడ శ్రీధర్ తెలిపారు. బుధవారం ఆయన పలాస మండలంలోని బ్రాహ్మణతర్లాలో పీఏసీఎస్ గోదాము వద్ద ఎరువుల పంపిణీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఈ ఏడాది నుంచి రైతులకు పారదర్శకంగా ఎరువులు అందించాలన్న ఉద్దేశంతో బయోమెట్రిక్ విధానాన్ని ప్రారంభించిందని తెలిపారు. ప్రతీ రైతు తమ ఆధార్, రేషన్‌కార్డులు, ప్రత్యేక యాప్‌లో అనుసంధానం చేసుకోవాలని, దీని ద్వారా ఎరువులను పొందవచ్చని చెప్పారు. ప్రస్తుతం పీఏసీఎస్ గోదాములో రైతులకు సరిపడా ఎరువులు ఉన్నాయని తెలిపారు.

ప్రత్యేక యాప్‌లో రైతుల వివరాలు అనుసంధానం చేస్తున్న పీఏసీఎస్ అధ్యక్షుడు దువ్వాడ శ్రీధర్



ప్రతిఒక్కరికీ పక్కా ఇళ్లే లక్ష్యం

బీజేపీ నాయకుడు డాక్టర్ కణితి విశ్వనాథం

ఇందిరాకాలనీ(పలాస): ప్రతి ఒక్కరికి పక్కాగృహాన్ని నిర్మించడమే లక్ష్యంగా బీజేపీ పనిచేస్తుందని మాజీ ఎంపీ, బీజేపీ నాయకుడు డాక్టర్ కణితి విశ్వనాథం తెలిపారు.బుధవారం మున్సిపాల్టీలోని 12వార్డు ప్రకాశ్‌నగర్‌కాలనీ, ఇందిరానగర్ కాలనీల్లో బీజేపీ చేపడుతున్న పథకాలు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిఒక్కరికీ పక్కా గృహాలు నిర్మించడానికి బ్యాంకు సబ్సిడీ ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బారతీయ జనతా పార్టీ నాయకులు పాలవలస వైకుంఠరావు, కొర్రాయి బాలకృష్ణయాదవ్, టి.మాధవరావు, సీరపు జోగారావు తదితరులు పాల్గొన్నారు.



ఇంటింటా ప్రచారం చేస్తున్న బీజేపీ నాయకులు

సినిమాలు

పలాస- కాశీబుగ్గ

హరిశంకర్--ఫిదా

రవిశంకర్-ఏజెంట్ భైరవ

భాస్కరరామ-వాసుకి

శ్రీవెంకటేశ్వర-నిన్నుకోరి

అన్నపూర్ణ-గౌతమ్‌నంద

మందస

మహేంద్ర....గౌతమ్‌నంద

ఉత్తర బంగాళాఖాతంలో మరో అల్పపీడనం

పర్లాకిమిడి: ఒడిశా, పశ్చిమబెంగాల్ తీరం మీదుగా ఏర్పడిన ఆవర్తన పీడనం ప్రభావంతో రానున్న 24 గంటల్లో రాష్ట్రవ్యాప్తంగా సాధారణ వర్షం కురిసే అవకాశం ఉందని భువనేశ్వర్ వాతావరణఅధ్యయన కేంద్రం అధికారి శరత్‌చంద్ర తెలిపారు. బుధవారం ఆయన 'ఆంధ్రజ్యోతి'తో మాట్లాడుతూఉత్తరకోస్తా బంగాళాఖాతంలో మరో అల్పపీడన ప్రభావం ఉందని, దీని ప్రభావం ఈనెల ఆరో తేదీ వరకూ ఉంటుందని చెప్పారు. దీని వల్ల కోస్తా తీరంలో భారీ వర్షాలు పడే అవకాశం ఉందని తెలిపారు.

ఆరుబయట మలవిసర్జన నష్టాలపై అవగాహన



మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ రఘునాథ్

పర్లాకిమిడి: పరుశురామ్‌పూర్‌లో ఆశ్రమ పాఠశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు ఆరుబయట మలవిసర్జన వల్ల కలిగే నష్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్‌రఘునాథ్‌పండా మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రం చేయాలని, మొక్కలు నాటాలని తెలిపారు. కార్యక్రమంలో సుభాష్‌చంద్రబెహరా, లక్ష్మీకాంతమహాపాత్రో, గీతకుమార్‌గౌడ్, బాలకృష్ణభగత్ పాల్గొన్నారు.

జీఎస్టీపై ...

పర్లాకిమిడి: కాశీనగర్ ఎన్ఏసీ బిజూ కళ్యాణమండపంలోబుధవారం స్థానిక విలేఖరుల సంఘం ఆధ్వర్యంలో జీఎస్టీపై అవగాహన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ముఖ్య అమ్మకంపన్నుఅధికారి అభయ్‌విన్సెంట్ జీఎస్టీపై పలు సూచనలు చేశారు.కాశీనగర్ విలేఖరుల సంఘం నాయకుడు రుషికేశ్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో జిల్లాలో గల వ్యాపారులు బీడీవో మనోరంజన్‌సాహు, కవిరాజ్ ప్రధాన్, సీతారామ్‌దాస్ పాల్గొన్నారు.

దుకాణాలపై దాడులు

● వాటర్‌ప్యాకెట్ల స్వాధీనం ..నమూనాల సేకరణ ● ఐఎస్ఐ గుర్తు లేకుండా విక్రయం



గోదాములో తనిఖీలు చేస్తున్న ఆహారశాఖ అధికారులు

పర్లాకిమిడి:పర్లాకిమిడిలో పలు తాగునీటి ప్యాకెట్ల దుకాణాలపై ఆహారశాఖ అధికారులు బుధవారం దాడులు జరిపారు. పలు దుకాణాల్లో విక్రయిస్తున్న వాటర్‌ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నామని, వాటి నమూనాలను పరీక్షలకు పంపిస్తామని ఫుడ్ ఇన్‌స్పెక్టర్ స్మిత ఖడంగ తెలిపారు. వాటర్ ప్యాకెట్లపై ఐఎస్ఐ గుర్తు లేకపోవడం, తయారు చేసిన తేదీ ముద్రించకపోవడం తదితర అంశాలను గమనించామని చెప్పారు. వాటి నమూనాలను సేకరించి ల్యాబ్‌కు పంపిస్తామని తెలిపారు.దాడుల్లో అదనపు జిల్లా వైద్యాధికారి పీకేపాత్రో పాల్గొన్నారు.

ఒడిశా

గజపతి జిల్లా ఎస్పీకి వీడ్కోలు

పర్లాకిమిడిలో ఊరేగింపు..



ఎస్పీ సుశీల్‌కుమార్‌పాణిగ్రాహిని ఊరేగిస్తున్న పోలీసులు

పర్లాకిమిడి:గజపతి జిల్లా ఎస్పీ సుశీల్‌కుమార్‌పాణిగ్రాహి మంగళవారం పదవీవిరమణ చేయడంతో బుధవారం పోలీసులు ఘనంగా వీడ్కోలు పలికారు.రాణిపేట ఎస్పీ కార్యాలయం నుంచి పర్లాకిమిడి మీదుగా పలాసరోడ్డులో గల పారెస్టు బంగ్లా వరకు ఊరేగించారు.ఈకార్యక్రమంలో జిల్లాలోని డీఎస్పీలు, ఐఐసీలు, 1000మందికిపైగా రిజర్వ్ పోలీసులు పాల్గొన్నారు. కాగా ఇన్‌చార్జి ఎస్పీగా మహ్మద్ అలం బాధ్యతలు చేపట్టారు.

నిలిచిన విద్యుత్ సరఫరా

పర్లాకిమిడి: కాశీనగర్ సమితి సింగుపురంలో ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోవడంతో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. ఈ విషయమై అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని పలువురు వాపోతున్నారు. గ్రామస్థులు, సర్పంచ్, సమితి సభ్యులతో ఎగ్జిక్యూటివ్ ఇంజనీరింగ్‌ను కలిసి పరిస్థితి వివరించినా ఇంతవరకూ ట్రాన్స్‌ఫార్మర్‌ను మార్చలేదని తెలిపారు. త్వరగా ఈ సమస్యను పరిష్కరించకపోతే ఆందోళనచేపడతామని గ్రామస్థులు పేర్కొన్నారు. విద్యుత్‌సరఫరా నిలిచిపోవడంతో చీకట్లో మగ్గాల్సివస్తోందని పలువురు వాపోతున్నారు.



మొక్కలు నాటుతున్న ఎన్‌సీసీ క్యాడెట్లు

విద్యార్థులు మొక్కలు నాటాలి

పర్లాకిమిడి:ప్రతి విద్యార్థి మొక్కలు నాటాలని ఎన్‌సీసీ ఉపాధ్యాయుడు జగన్నాథ పట్నాయక్ తెలిపారు.బుధవారం స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో ఎన్‌సీసీ విద్యార్థులు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కల పెంపకం వల్ల మనుషులకు నీడతోపాటు పర్యావరణ పరిరక్షణ లభిస్తుందన్నారు.



కొండపై నుంచి జాలువారుతున్న నీరు

కనువిందుచేస్తున్న 'ఎర్త్‌బరంసింగి' జలపాతం

పర్లాకిమిడి: గుమ్మా సమితి ఎర్త్‌బరంసింగి వద్ద కొండపై నుంచి కిందకు నీరు దుతుండడంతో స్థానికులను కనువిందు చేస్తోంది. ఇక్కడ ప్రవహించిన్నపాటి జలపాతం తలపిస్తోంది. అటువైపు నుంచి వెళ్లే బాటసారులు సందడిచేస్తున్నారు. కొద్దిరోజులుగా ఇక్కడకు చుట్టుపక్కల గ్రామాల నుంచి ప్రజలు అధికసంఖ్యలో వస్తున్నారు. కొండపై నుంచి జలపాతంలా కిందకు వస్తున్న నీరు రైతుల పంటపొలాలకు ఉపయోగపడుతోంది.

గోదాముకు చేరిన రథాలు



రథచక్రాలు తొలగిస్తున్న దృశ్యం

పర్లాకిమిడి:పర్లాకిమిడిలో రథయాత్ర అనంతరం జగన్నాథాలయంలో ఉన్న మూడు రథాలకు సంబంధించి కలపలను మహరణాలు తొలగించి మందిర గోదాముకు చేర్చారు. చక్రాలు, ఇరుసులను ప్రత్యేక స్థానంలో భద్రపరిచారు. వీటిని తొలగిస్తే రాజవీధి నుంచి బస్సుల రాకపోకలకు అనుకూలంగా ఉంటుంది. రెండు నెలలుగా డోలో వీధి మీదుగాగా బస్సులు రాకపోకలు సాగిస్తున్నాయి.

5న మెగా జాబ్‌మేళా

శ్రీకాకుళం సిటీ: ఎచ్చెర్ల మండలంలోని చిలకపాలెంలో గల శివానీ ఇంజనీరింగ్ కళాశాలలో ఈనెల ఐదోతేదీన జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. శివానీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ (ఏపీఎస్ఎస్‌డీసీ) ఆధ్వర్యంలో 24 జాతీయ స్థాయి కంపెనీల్లో ఉద్యోగాలకోసం నిర్వహించే మెగాజాబ్ మేళా వినియోగించుకోవాలని కోరారు. పదో తరగతి తరగతి, ఇంటర్ పాస్/ఫెయిల్, ఫార్మసీ డిగ్రీ, పీజీ, ఎంబీఏ, ఎంసీఏ,బీటెక్, ఎంటెక్ పూర్తి చేసిన వారు ఈ మేళాలో పాల్గొవచ్చని తెలిపారు. ఎంపికైన వారికి రూ. ఎనిమిది నుంచి 25 వేలు వరకు జీతం అందజేస్తారని పేర్కొన్నారు.

నమ్మబలికి..నగదు కాజేసి

● ఏటీఎంపై అవగాహన లేని వ్యక్తిని మోసగించిన వైనం ● నిందితుడి అరెస్టు

రాజాం రూరల్:ఏటీఎం నుంచి డబ్బులు తీయడంపై అవగాహనలేని ఓ ఖాతాదారుడ్ని మోసం చేసిన సంఘటన చోటుచేసుకుంది. నగదు డ్రా చేయాలని ఓ వ్యక్తిని కోరగా అకౌంట్‌లో డబ్బులు లేవని చెప్పి, ఈ తర్వాత డ్రా చేసి మోసానికి పాల్పడ్డాడు. ఈ మేరకు నమ్మబలికి..నగదు కాజేసిన రాజాం నగరపంచాయతీ పరిధి గల పొనుగుటివలస గ్రామానికి చెందిన శాసపు తమ్మినాయుడును బుధవారం అరెస్టు చేసినట్లు సీఐ ఎస్.శంకరరావు తెలిపారు. పోలీసుల కథనం మేరకు... జి.సిగడాం మండలంలోని నిద్దాం గ్రామానికి చెందిన బాలి చంద్రశేఖర్ రాజాం ఎస్‌బీఐ మెయిన్ బ్రాంచి ఆవరణలో ఉన్న ఏటీఎం వద్దకు రూ.ఆరు వేలు విత్‌డ్రా చేసేందుకు వచ్చాడు. ఏటీఎంలో డబ్బులు తీయడంపై అవగాహన లేకపోవడంతో వెనుకన ఉన్న శాసపు తమ్మినాయుడుకు విత్‌డ్రా చేయమని ఏటీఎం కార్డు ఇచ్చాడు. అకౌంటులో డబ్బులు లేవని చూపుతోందని చంద్రశేఖర్‌కు చెప్పడంతో ఆయన బయటకు వెళ్లిపోయిన సమయంలో తమ్మినాయుడు డ్రా చేసి ఇంటికి వెళ్లిపోయాడు. దీంతో ఎస్‌బీఐ బ్రాంచ్ మేనేజర్ వద్దకు చంద్రశేఖర్ వెళ్లి ఖాతాలో రూ. ఆరు వేలు ఉన్నా, ఏటీఎంలో తీసేందుకు ప్రయత్నించగా డబ్బులు రావడం లేదని తెలియజేశాడు. దీంతో బ్యాంకు మేనేజర్ ఖాతా పరిశీలించగా డబ్బులు డ్రాచేసినట్లు నమోదై ఉందని తెలిపారు.ఈ విషయంపై పోలీసులకు ఫిర్యాదు చేయడంతో సీసీ కెమెరాలో పుటేజ్‌లను పరిశీలించి తమ్మినాయుడు డబ్బులు డ్రా చేసినట్లు గుర్తించారు. ఆయన్ను అరెస్టుచేసి చంద్రశేఖర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

క్రీడా మైదానాల పనులు పరిశీలన



పాఠశాలల సిబ్బందితో చర్చిస్తున్న శాప్ అధికారులు

శ్రీకాకుళం సిటీ: జిల్లాలోని ఉన్నత పాఠశాల క్రీడామైదానాల పనుల ప్రగతిని బుధవారం స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్(శాప్) అధికారులు పరిశీలించారు. ఉపాధిహామీ పథకం కింద అభివృద్ధి చేస్తున్న పాఠశాలల క్రీడామైదానాలను శాప్ టీఎస్‌వో ఎల్.దేవానందంతోపాటు జిల్లా క్రీడాభివృద్ధి అధికారి బడి శ్రీనివాస కుమార్ పరిశీలించి, వివరాలు ఆరాతీశారు.రాజాం మండలంలోని పొగిరి, సంతకవిటి మండలంలోని గుల్లసీతారాంపురం ఉన్నతపాఠశాలలను సందర్శించి ఆయా పాఠశాలల మైదానాల పరిస్థితిని హెచ్ఎంలు, వ్యాయామోపాధ్యాయులు, ఉపాధ్యాయులతో చర్చించారు. క్రీడామైదానాలకు రూ. ఐదు లక్షలు చొప్పున ఖర్చుచేసి అభివృద్ధిచేస్తామని శాప్ అధికారులు తెలిపారు.

బైక్‌పై వచ్చి..బంగారం చోరీచేసి

● పలాసలో చైన్‌స్నాచింగ్
● మూడు తులాలతో నిందితుల పరారీ



లబోదిబోమంటున్న గేదెల శారద

రెడ్డికవీధి(పలాస): పలాసలో బుధవారం రాత్రి చైన్‌స్నాచింగ్ జరగడంతో కలకలం నెలకొంది. రెడ్డికవీధికి చెందిన జీడి కార్మికురాలు గేదెల శారద మెడలో నుంచి బైక్‌పై వచ్చిన ఇద్దరు వ్యక్తులు మూడు తులాల బంగారాన్ని చోరీచేశారు. జీడి కార్మికురాలిగా పనిచేస్తున్న ఆమె విధులు ముగించుకొని ఇంటికి వస్తుండగా బ్రాహ్మణవీధి-రెడ్డికవీధి జంక్షన్ వద్ద వెనుక నుంచి ద్విచక్ర వాహనంపై వచ్చిన ఇద్దరు మెడలో ఉన్న బం గారు గొలుసు తస్కరించారు.ఆమె తేరుకునే లోపు అదేవీధి గుండా కంబిరిగాం జాతీయరహదారి మీదుగా పరారయ్యారు. విషయం తెలుసుకున్న స్థానికులు ఆ వాహనాన్ని వెంబడించారు. కాశీబుగ్గ పోలీసులకు సమాచారం అందించడంతో వారు జాతీయరహదా రిపై గస్తీలో ఉన్న పోలీసులకు సమాచారం ఇవ్వడంతో గాలించారు. కష్టార్జితంతో కొనుగోలు చేసుకున్న ఆభరణం దొంగలపాలవడంతో ఆమె రోదిస్తోంది.



మాట్లాడుతున్న ఎమ్‌డీ విజయ్‌కుమార్, హాజరైన దళిత యువతీ యువకులు

యువత తలుచుకుంటే అన్నీ సాధ్యమే

● అసాధ్యం కానిది ఏదీ ఉండదు ● పేదరికం లేని సమాజ నిర్మాణానికి కృషి చేయాలి ● ఎస్సీ కార్పొరేషన్ వైస్‌చైర్మన్ విజయకుమార్

శ్రీకాకుళం సిటీ: యువత తలుచుకుంటే అన్నీ సాధించవచ్చని.. అసాధ్యమనే మాట కూడా దగ్గరకు చేరదని ఎస్సీ కార్పొరేషన్ వైస్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ జి.విజయకుమార్ అన్నారు. బుధవారం శ్రీకాకుళం నగరంలోని వైఎస్సార్ కల్యాణ మండపంలో జిల్లా ఎస్సీ కార్పొరేషన్ యువతతో ముఖాముఖి, అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. పేదరికం అంటే కేవలం డబ్బు లేకపోవడమే కాదన్నారు. అంటరానితనం, సాంఘిక బహిష్కరణ కూడా పేదరికంగానే పరిగణించాల్సి ఉంటుందన్నారు. పేదరికం నిర్మూలన ఒకేరోజులో సాధ్యపడదని, దీనికి అన్నికోణాల్లోనూ ప్రయత్నం చేయాలని ఆయన తెలిపారు. మనల్ని ఉద్ధరించేందుకు ఎవరో వస్తారని, ఏదో చేస్తారని ఎదురు చూడకుండా పేదలకోసం పేదలే పని చేయాలని పిలుపునిచ్చారు.

అవగాహన, లోతైన పరిశీలన, శ్రమతోకూడిన పట్టుదలను అలవరచుకోవాలని ఆయన చెప్పారు. చిన్నతనం నుంచి ఎన్నో అవమానాలు, కష్టాలను తట్టుకొని కృషి, పట్టుదలతో ఎదిగిన అంబేద్కర్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. పేదరికం లేని సమాజ నిర్మాణానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలన్నారు. ప్రజలంతా చదువుకోవాలని, విద్యపై అవగాహనతోనే సమాజంలో మంచిమార్పులు సాధ్యమవుతాయని తెలిపారు. కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ సలహాదారుడు వర్ధన్, ఈడీ కేవీ ఆదిత్యలక్ష్మి, జిల్లా నలుమూలల నుంచి వచ్చిన షెడ్యూల్డ్ కులాల యువతీ, యువకులు, విద్యార్థులు పాల్గొన్నారు. ముందుగా ఎండీ విజయ్‌కుమార్ అంబేద్కర్, బాబూ జగ్జీవన్‌రామ్ చిత్రపటాల వద్ద జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఆపరేషన్ ముస్కాన్-3 విజయవంతం

● 376 మంది బాలల గుర్తింపు ● ఎస్పీ త్రివిక్రమవర్మ



ఆపరేషన్ ముస్కాన్-3 బృందంతో ఎస్పీ త్రివిక్రమ వర్మ

శ్రీకాకుళం క్రైం: జిల్లాల్లో ఆపరేషన్ ముస్కాన్-3 కార్యక్రమం విజయవంతం అయిందని ఎస్పీ త్రివిక్రమ వర్మ తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా కొద్ది రోజుల వ్యవధిలోనే సిబ్బంది సహకారంతో 376 మంది పిల్లలను గుర్తించినట్టు చెప్పారు. బుధవారం ఆయన తన కార్యాలయంలో విలేఖరులతో మాట్లాడారు. బాలలు కార్మికులుగా, యాచకులుగా, అనాథలుగా ఉండకూడదనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహించామన్నారు. ఆపరేషన్ ముస్కాన్ పనితీరులో రాష్ట్రంలోనే జిల్లా రెండో స్థానంలో ఉందన్నారు. శ్రీకాకుళం పోలీసులు ఏహెచ్‌టీవీ బృందంతో పాటు ఐసీపీఎస్, చైల్డ్ లైన్, ఎన్‌సీఎల్‌సీ, ఎస్ఎస్ఏ, డీపీవో, కార్మిక శాఖలతో బృందంగా ఏర్పడి ప్రత్యేక డ్రైవ్ నిర్వహించినట్టు ఎస్పీ తెలిపారు. జూలై 7 నుంచి 31 వరకు నిర్వహించిన ఈ డ్రైవ్‌కు అడిషన్ ఎస్పీ ఎస్‌కే షరీనాభేగం నేతృత్వం వహించారన్నారు. మొత్తంగా 376 మంది పి ల్లలను గుర్తించగా వారిలో బాలురు వీరిలో కొందరిని వారి తల్లిదండ్రులకు అప్పగించినట్టు ఎస్పీ తెలిపారు. అలాగే, ఐసీపీఎస్‌కు 195 మందిని, షెల్టర్ హోం, పాఠశాలల్లో మరికొందరిని చేర్పించామన్నారు. జిల్లాల్లో బందరునివానిపేట నుంచి ఇతర ప్రాంతాలకు పిల్లలను ఎక్కువగా తీసుకుపోతున్నన్నట్టు గుర్తించి అడుకున్నామన్నారు. బాల కార్మికులు ఎక్కడైనా ఉన్నట్టు తెలిస్తే 100కు ఫోన్ చేయాలన్నారు. కార్యక్రమంలో ఏఎస్పీ షరీనా బేగం, ఏహెచ్‌టీయూ ఎస్ఐ ఎం.లక్ష్మయ్య, ఏఎస్ఐ పీవీ రమణ, జీవీజీ రెడ్డి, జగదీశ్వరావు, ఇతర సిబ్బంది సీతారాం, మల్లేశ్వరావు, జనార్దనరావు, రాజు, కృష్ణవేణి పాల్గొన్నారు.

ఏజెన్సీలో పర్యాటకాభివృద్ధి

● రూ.1.50 కోట్లతో పనులు

● ఐటీడీఏ పీవో శివశంకర్

సీతంపేట: ఏజెన్సీ ప్రాంతంలో పర్యాటకాభివృద్ధి పనులకు చర్యలు చేపట్టినట్టు ఐటీడీఏ పీవో ఎల్.శివశంకర్ తెలిపారు. బుధవారం ఏజెన్సీలోని పలు పర్యాటక ప్రాంతాలను జిల్లా అటవీశాఖ అధికారి శాంతి స్వరూప్, జిల్లా పర్యాటకాభివృద్ధి అధికారి నారాయణరావు పరిశీలించారు. అందాలు కనువిందు చేసే విధంగా రూ.1.50 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టనున్నట్టు పీవో చెప్పారు. దీనికి కలెక్టర్, పర్యాటకాభివృద్ధిశాఖ సుముఖత వ్యక్తం చేసినట్టు తెలిపారు. ఇప్పటికే మెట్టుగూడ జలపాతం వద్ద పనులు ప్రారంభించామన్నారు. పొల్ల సమీపంలోని మన్యం అందాలను తిలకించేందుకు ఒక వ్యూ పాయింట్‌ను నిర్మిస్తామన్నారు. పర్యాటకులు విశ్రాంతి తీసుకునేందుకు రీసార్ట్స్, అవసరమైన బెంచీలు, కుర్చీలను ఏర్పాటు చేస్తామన్నారు. ఈ సందర్భంగా దోనుబాయి సమీపంలోని సున్నపుగెడ్డ జలపాతం, మెట్టుగూడ జలపాతాన్ని పరిశీలించారు. అభివృద్ధి పనులకు సహకరించాలని డీఎఫ్‌వో శాంతిస్వరూప్‌ను కోరారు. తమవంతు సహాయ సహకారాలు అందిస్తామని ఆయన చెప్పారు. కార్యక్రమంలో అటవీశాఖ అధికారి సోమశేఖర్‌రావు, జిల్లా గిరిజన సంక్షేమశాఖ ఈఈ కె.అశోక్, ఏఈ వీర్రాజు పాల్గొన్నారు.



మెట్టుగూడ జలపాతం వద్ద అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న అధికారులు

కొత్త డిగ్రీ కళాశాలల మంజూరుకు టాస్క్‌ఫోర్స్

ఎచ్చెర్ల: డాక్టర్ బీఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ పరిధిలో ఈ విద్యా సంవత్సరంలో కొత్త డిగ్రీ కళాశాలల ఏర్పాటుకు జిల్లా నుంచి 11 దరఖాస్తులు అందాయి. ఇందులో శ్రీకాకుళంలో 3, నరసన్నపేటలో 1 డిగ్రీ కళాశాలల ఏర్పాటుకు రాష్ట్ర ఉన్నత విద్యామండలి క్లియరెన్స్ ఇచ్చిన విషయం తెలిసిందే. మిగిలిన దరఖాస్తుదారులు మరోసారి రాష్ట్ర ఉన్నత విద్యామండలికి అప్పీల్ చేసుకున్నారు. దీంతో ప్రత్యేక టాస్క్‌ఫోర్స్‌ను విద్యామండలి నియమించింది. ఈ బృందం నరసన్నపేటలో 1, పలాసలో 3, సోంపేటలో 2 కళాశాలల మంజూరు కోసం సాధ్యాసాధ్యాలను పరిశీలించనుంది.

ఎంసెట్ తుది కౌన్సెలింగ్ 5,6 తేదీల్లో

ఎంసెట్ తుది కౌన్సెలింగ్‌ను ఈ నెల 5,6 తేదీల్లో కుశాలపురం పరిధిలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహించనున్నట్టు కళాశాల ప్రిన్సిపాల్, కౌన్సెలింగ్ కోఆర్డినేటర్ టీవీ రాజశేఖర్ తెలిపారు.

ఉత్సాహంగా చదరంగం పోటీలు



ఎంపికైన క్రీడాకారులు

శ్రీకాకుళం సిటీ: స్థానిక పీఎన్ కాలనీలో జిల్లా చెస్ అసోసియేషన్ కార్యాలయంలో బుధవారం అండర్ -19 జిల్లాస్థాయి చదరంగం పోటీలు ఉత్సాహంగా జరిగాయి. ఈ పోటీల్లో కోటబొమ్మాళి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన అంగ కిషోర్ ప్రథమస్థానం సాధించాడు. టెక్కలికి చెందిన జె.సాయి ద్వితీయ స్థానం కైవసం చేసుకోగా..బి.మణిరత్నం, కె.సాయినిరంజన్, ఎస్.జయరాజ్ తరువాత స్థానాల్లో నిలిచారు. వీరు ఈ నెల 7 నుంచి 9వరకు విశాఖపట్నం లయన్స్ క్లబ్‌లో నిర్వహించే స్టేట్ జూనియర్స్ చెస్ చాంపియన్‌షిప్‌లో శ్రీకాకుళం జిల్లా తరఫున పాల్గొంటారు. వీరితో పాటు పి.చరిష్మ, గాయత్రి, పావని కూడా ఆడనున్నారు. క్రీడాకారులను జిల్లాచెస్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సనపల భీమారావు, పీఈటీలు అభినందనలు తెలిపారు. రాష్ట్రస్థాయిలో రాణించి జిల్లాకు పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ పోటీల్లో చెస్‌కోచ్ లోకేష్, సంఘ ప్రతినిధులు పి.మురళి, అప్పాజీ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థి వ్యక్తిత్వానికి పంచ సూత్రాలు

● ఏయూ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ అవధాని



జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

కె.కొత్తూరు(టెక్కలి): జీవితంలో రాణించాలనుకున్న ప్రతి విద్యార్థీ పంచసూత్రాలను ఆచరించాలని ఆంధ్రా యూనివర్శిటీ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పీఎస్ అవధాని తెలిపారు. బుధవారం కె.కొత్తూరు దరి ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాలలో మొదటి ఏడాది కోర్సుల్లో ప్రవేశించిన విద్యార్థులు, తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు. మ్యుఅతిథిగా ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు గౌరవాన్ని పెంచే దుస్తులను ధరించడం, శారీరక ఆరోగ్యాన్ని కలిగి ఉండడం, మృదువుగా మాట్లాడడం, సాంకేతిక విద్యతో పాటు నైపుణ్యతను పెంచుకోవడం, వినయంతో కూడిన ఆత్మస్థైర్యం కలిగి ఉండడం అలవాటు చేసుకోవాలన్నారు. ఎవరి భవిష్యత్‌కు వారే బాధ్యులని, నాలుగేళ్ల క్రమశిక్షణతో శ్రమించి విద్యాభ్యాసం చేస్తే బంగారు భవిష్యత్ సొంతమవుతుందన్నారు. కళాశాల చైర్మన్ డాక్టర్ కొంచాడ సోమేశ్వరరావు మాట్లాడుతూ, విలువలతో కూడిన విద్యతో పాటు సామర్థ్యం, నిబద్ధత, శీలం వంటి సుగుణాలను అలవర్చుకోవాలని, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. సమావేశంలో డైరెక్టర్ ప్రొఫెసర్ వీవీ నాగేశ్వరరావు, కోశాధికారి టంకాల నాగరాజు, ప్రిన్సిపాల్ డాక్టర్ కేబీ మధుసాహూ, డీన్ అడ్మినిస్ట్రేషన్ అండ్ ప్లానింగ్ డాక్టర్ డి.విష్ణుమూర్తి, పలువురు డీన్లు, హెచ్‌వోడీలు పాల్గొన్నారు.

శిక్షణ కేంద్రంగా పొగిరి చెత్త సంపద కేంద్రం

పొగిరి(రాజాంరూరల్): మండలంలోని పొగిరి చెత్త సంపద కేంద్రాన్ని శిక్షణ కేంద్రంగా ప్రభుత్వం ఎంపిక చేసింది. ఇటీవల వివిధ జిల్లాల నుంచి వచ్చిన బృందాలు పొగిరి చెత్త సంపద కేంద్రాన్ని పరిశీలించి శిక్షణా కేంద్రానికి అనువుగా ఉంటుందని ప్రభుత్వానికి నివేదిక అందించాయి. దీంతో ఈ కేంద్రాన్ని ఎంపిక చేశారు. బుధవారం తూర్పుగోదావరి జిల్లా బూరుగుపాడు బృందం చెత్త సంపద కేంద్రాన్ని పరిశీలించింది. ఈ సందర్భంగా సర్పంచ్ జడ్డు విష్ణుమూర్తి, ఎంపీడీవో బి.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, చెత్తసంపద కేంద్రాన్ని మరింత అభివృద్ధి చేస్తామన్నారు. మంత్రి కిమిడి కళావెంకటరావు, నియోజకవర్గ ఇన్‌చార్జి ప్రతిబాభారతి సహకారంతో ఇది సాధ్యమయ్యిందన్నారు. కార్యక్రమంలో వీరఘట్టాం, పోలాకి మండలాల్లోని పంచాయతీల శిక్షకులు, జిల్లాపంచాయతీ కేంద్రం కోఆర్డినేటర్ కె.హేమసుందరరావు, రీసోర్సు పర్సన్ ఎం.చంటిబాబు, ఈవోపీఆర్డీ బి.కుమారస్వామి, పంచాయతీకార్యదర్శి జి.అప్పలనాయుడు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సర్పంచ్ విష్ణుమూర్తి





వర్షాకాలంలో వానలు కొత్త కాదు. వర్షంలో తడిసినా ఆనందమే. తడవలానుకునే వాళ్లు హాయిగా పాడుకుంటూ ఎంజాయ్ చేయొచ్చు. తడవొద్దనుకునేవాళ్లు మార్కెట్లో దొరికే మాన్సూన్ స్పెషల్ వస్తువులు తీసుకుని ఎంజాయ్ చేయొచ్చు. వర్షంలో తడవద్దనుకునే వారి కోసం మార్కెట్‌లో వివిధ రకాల గొడుగులు, రెయిన్‌కోట్లు అందుబాటులోకి వచ్చాయి. కొత్త కొత్త మోడళ్లు తెస్తుండటంతో కొనుగోలుకు ఆసక్తి చూపుతున్నారు. ముఖ్యంగా చిన్నారుల కోసం అనేక వెరైటీలు అందుబాటులో ఉన్నాయి.

అందం... ఆకర్షణ

● వర్షాకాలంలో యువత మది దోచేస్తున్న గొడుగులు, రెయిన్ కోట్లు







(సోంపేట)

వర్షాకాలం వచ్చిందంటే గొడుగులు, రెయిన్ కోట్లు ప్రత్యక్షం కావడం సాధారణం. వర్షాలు పడితే తడవకుండా ఉండేందుకు ప్రజలు గొడుగులు, రెయిన్ కోట్లు వినియోగిస్తారు. అప్పటి వరకు ఇళ్లల్లో భద్రంగా దాచి ఉంచిన గొడుగులు, రెయిన్ కోట్లన్నీ బయటకు తీసి వినియోగిస్తారు.

అందరికీ అందుబాటులో..

మూడు రకాల గొడుగులు, రెయిన్ కోట్లు ప్రస్తుతం మార్కెట్‌లో లభిస్తున్నాయి. చిన్న పిల్లలకు, యువతకు, వృద్ధులకు వేర్వేరుగా గొడుగులు రెయిన్‌కోట్లు తయారుచేసి మార్కెట్‌లో విక్రయిస్తున్నారు. ప్రధానంగా బాలబాలికలకు, మహిళలకు రంగురంగులతో అందంగా తయారు చేస్తున్నారు. మార్కెట్‌లోనూ గొడుగులు, రెయిన్ కోట్ల విక్రయాలు ఊపందుకున్నాయి. సామాన్య, మధ్యతరగతి, ఉన్నత వర్గాల వారికి వివిధ నాణ్యతతో కూడిన గొడుగులు, రెయిన్ కోట్లు అందుబాటులో ఉన్నాయి. ఒక్కో గొడుగు రూ.50 నుంచి రూ.500 వరకు ధర పలుకుతోంది. రెయిన్ కోట్ ధర రూ.100 నుంచి రూ.3000 వరకు పలుకుతోంది.

500 ఏళ్ల కిందటే...

500 ఏళ్ల కితమే గొడుగు రూపాంతరం చెందగా, 190 ఏళ్ల క్రితం రెయిన్‌కోట్ ఉపయోగించినట్లు చరిత్ర చెబుతోంది. 1530లో మడొన్నాడెల్ అంజెరెల్లా గొడుగును రూపొందించింది. అందుకే గొడుగును అంబరెల్లా అంటారు. 1678లో భారతదేశంలో అంబరెల్లాను ఈస్ట్‌ఇండియా కంపెనీ ప్రవేశపెట్టింది. 1880 నుంచి గొడుగుల వినియోగం మొదలైంది. 1928 ఫిబ్రవరి 10న ప్రపంచ అంబరెల్లా దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. మొట్టమొదటిసారి వియత్నాంలో ఈ దినోత్సవాన్ని నిర్వహించారు. రెయిన్ కోట్‌ను చార్లెస్ మోసినోటోబ్ 1824 లో టార్పాలిన్ ఫ్యాబ్రిక్‌తో తయారు చేశారు. ఆ తర్వాత రెయిన్‌కోట్ అన్ని ప్రాంతాల్లో అందుబాటులోకి వచ్చింది. ఈ రెయిన్‌కోట్‌ను రేన్‌స్టీకర్, జాకెట్, ప్యాంట్స్, సూట్స్ రూపంలోనూ తయారుచేస్తున్నారు.





గొడుగు, రెయిన్‌కోట్ల ఉపయోగాలు

గొడుగులు ఉష్ణ దేశాల్లో మండుటెండల్లో నీడనిచ్చి సూర్యకిణాల నుంచి రక్షిస్తాయి. మంచు, వర్షంలో తడిసిపోకుండా కాపాడతాయి. ఈ గొడుగు సూర్యకిరణాల వల్ల చర్మం నల్లంబడకుండా కాపాడుతుంది. పెళ్లిళ్లలో కూడా గొడుగుకు చాల ప్రాముఖ్యత ఉంది. పెండ్లి కొడుకును వేదిక మీదకి గొడుగు పట్టి తీసుకురావడం సంప్రదాయంగా వస్తోంది.



చిన్నారులకు అందం

వానోస్తే.. ఎవరి సంగతి ఎలా ఉన్నా.. చిన్నారులకు ఆనందమే. వీలైతే వానలో తడవొచ్చు. ఇంకా వీలైతే బడి కూడా ఎగ్గొట్టొచ్చు. ఆలాంటి చిచ్చరపిడుగులను చినుకులకి దూరంగా ఉంచాలంటే రెయిన్ కోట్లు, షూలు, గొడుగులు ఉండాల్సిదే. తలపై పడిన చినుకులతో జలుబు, ఆవాంతరాలకు దూరంగా ఉంచి పిల్లలు చినుకుల్లోనూ చెంగుచెంగున ఎగరాలంటే వర్షాకాలం ఇవి కావాల్సిందే.

గొడుగుల్లోనూ టెక్నాలజీ

వర్షంలో తడవకుండా రక్షించే గొడుగులు ఇప్పుడు అనేక హంగులతో వస్తున్నాయి. తాజాగా సరికొత్త టెక్నాలజీని గొడుగుల్లో జొప్పించారు.

క్లాసిక్: చెక్క, మెటల్‌ఫ్రేమ్, పాలిస్టర్‌తో చేసిన సింగిల్ ఫోల్ట్ గొడుగులు ఇవి. మన ఇండ్లలో కనిసించే పాత కాలం నాటి గొడుగులు చాలా వరకూ ఇవే.

ఆటోమెటిక్: ఒక చెత్తో తెరిచేందుకు వీలుగా ఉండేవి వీటిలో రెండు మడతలు చేసి బ్యాగుల్లో సర్దుకొని తీసుకెళ్లేంత చిన్నవి కూడా ఉన్నాయి. రేటు పెరిగే కొద్దీ చిన్న పౌచ్, ప్లాస్టిక్ బాటిల్‌లో పట్టేవి కూడా లభిస్తున్నాయి.

పాకెట్: ఇవి తక్కువ బరువుతో పాకెట్‌లో పట్టేంత చిన్నగా ఉంటాయి. భారీ వర్షం నుంచి రక్షించలేవు.

బబుల్: నీటి బుడగను తలపిస్తాయి. తల, భూజాలు కవర్ అయ్యేలా ఉండే బబుల్ గొడుగులు ట్రాన్స్‌పరెంట్ ప్లాస్టిక్‌తో చేసినవే ఎక్కువ.

తుఫాన్: భారీ ఈదురు గాలులతో కూడిన వర్షాలను తట్టుకునేలా తయారుచేసినవి.చాలా దృఢంగా ఉంటాయి.

ఫ్యాషన్: ఫ్యాషన్ డిజైనర్లు రకరకాల మెటీరియల్స్, కొత్త డిజైన్స్‌తో గొడుగులు తయారు చేస్తున్నారు. ఎండ కోసం ప్రత్యేకమైన గొడగులు తయారువుతున్నాయి. ఎండతో పాటు అలతినీ లోహిత కిరణాల నుంచి తప్పించుకునేందుకు ఇవి ఉపకరిస్తాయి. బీచ్‌లో బాగా ఎండ ఉన్న సమయాల్లో వాడతారు.

గాడ్జెట్ గొడుగులు: లైట్, కత్తి, చేతి కర్ర తదితరాలతో పాటు ఆధునిక సాంకేతికత కూడా గొడుగుల్లో ఇమిడిపోతోంది. ఎంపీ-3, రేడియో, యూఎస్‌బీ, ఎల్ఈడీ, అలారం, బ్లూటూత్‌తో కూడి న చైనామేడ్ గొడుగులు అందుబాటులో ఉన్నాయి.





అమృత ఫలం... అమరావతి పయనం

● సీతంపేట ఏజెన్సీలో చేతికి అందివస్తున్న సీతాఫలం పంట ● వివిధ ప్రాంతాల నుంచి వస్తున్న వ్యాపారులు
● దిగుబడి తగ్గినా ధర బాగుందంటున్న గిరిజనులు ● సేంద్రియ సాగుతో అమరావతిలో భలే గిరాకీ



ఏజెన్సీలో పండిన సీతాఫలం

(సీతంపేట రూరల్)

సీతంపేట మన్యంలో విరివిగా పండే సీతాఫలాలకు మైదాన ప్రాంతాల్లో ఎనలేని డిమాండ్ ఉంది. దీంతో సుదూర ప్రాంతాల నుంచి వ్యాపారులు వచ్చి కొనుగోలు చేస్తున్నారు. ఈ ఏడాది మొదటిసారిగా ఈ వారం దిగుబడి రావడంతో సీతాఫలం కొనుగోలుకు వ్యాపారులు పోటీ పడ్డారు. దీంతో సీతాఫలం రూ 1300 నుంచి 1500 వరకు ధర పలికింది. కొత్తగా ఏర్పడిన అమరావతి రాజధానిలో అధికశాతం మంత్రులు, ఎమ్మెల్యేలు, వివిధశాఖల అధికారులు నివాసం ఉండటంతో అక్కడ నుంచి వ్యాపారులు సీతంపేట వారపు సంతకు వచ్చి ఫలాలు కొనుగోలు చేస్తున్నా రు. అమరావతిలో డజను రూ.160 నుంచి రూ.200 వరకు ధర పలుకుతోందని, సీతాఫలం అంటే అంత ప్రీతిగా వినియోగిస్తారని అందుకే ఎంత దూరమైనా కొనుగోలు చేయక తప్పడం లేదని వ్యాపారులు స్పష్టం చేస్తున్నారు. మండలంలో పోడు వ్యవసాయంపై ఎటువంటి ఎరువులు వినియోగించకుండా సహజసిద్ధంగా పండించిన పంట కావడంతో నిల్వ ఉండి రుచికరంగా ఉంటాయని వ్యాపారులు తెలిపారు. మండలంలో రెండువేల ఎకరాల్లో సీతాఫలాల సాగు చేస్తున్నారు.. సీజన్ ఇప్పుడిప్పుడే ప్రారంభం కావడంతో సీతాఫలాలకు మంచి డిమాండ్ ఉంది. దీంతో బరంపురం, విశాఖపట్నం, రాయగఢ, పర్లాకిమిడి. విజయనగరం, ప్రాంతాల నుంచి కూడా అధిక సంఖ్యలో వ్యాపారులు వచ్చి కొనుగోలు చేయడంతో వ్యాపారుల మధ్య పోటీ నెలకొంటోంది. ఐటీడీఏ ఉద్యానవనాలశాఖ నుంచి ఈసాగుకు ఎటువంటి ప్రోత్సాహం లేకపోయినప్పటికీ గిరిజనులు శ్రద్ధ వహించి పండిస్తున్నారు.



ధరలు బాగున్నాయి

గతంలో కంటే సీతాఫలాల ధరలు అధికంగా ఉన్నాయి. వారానికి రూ.1500లు వరకు సీతాఫలంతో ఆదాయం సమకూరుతోంది.

- సవర సొంబురు, లక్కాయిగూడ

దిగుబడి తగ్గినా...

ఈ ఏడాది వాతావరణ పరిస్థితులు అనుకూలించక దిగుబడి తగ్గినప్పటికీ ధర అధికంగా ఉంది. దీంతో కొంత లాభంగా ఉంది. ఇదే ధర కొనసాగితే ఆర్థికంగా వెసులుబాటు.

- జగదీష్, ఈతమానుగూడ



వ్యాన్‌కు రూ.5 వేల లాభం

ఏజెన్సీలో కొనుగోలు చేసిన సీతాఫలాలను అమరావతిలో విక్రయిస్తే వ్యాన్ సరుకుకు సుమారు రూ. 5వేల వరకు ఆదాయం లభిస్తోంది. మేము తీసుకువెళ్లిన ఫలాలే మార్కెట్‌లో ఉంటే మరిన్ని లాభాలు.

- పడాల నాగభూషణరావు, వ్యాపారి, అమరావతి





సీతంపేటలో కొనుగోలు చేసి అమరావతి తరలిస్తున్న వ్యాపారి

శ్రీముఖలింగం



వంశధారనది హంసతీర్థంలో స్నానాలు చేస్తున్న భక్తులు

భక్త జనసంద్రం

● శివనామస్మరణతో మార్మోగిన హంసతీర్థం
● మూడో రోజు అష్టతీర్థ స్నానాలకు పోటెత్తిన భక్తులు
● వంశధార నదిలో పిండ ప్రదానాలు
● శ్రీముఖలింగేశ్వరుడికి ప్రత్యేక పూజలు

శ్రీముఖలింగం (జలుమూరు):

అష్టతీర్థ రాజమహాయోగం సందర్భంగా మూడో రోజు బుధవారం శ్రీముఖలింగానికి భక్తులు పోటెత్తారు. గత రెండు రోజుల కంటే భక్తజనం తాకిడి బాగా పెరిగింది. సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన వారు తొలుత హంస తీర్థం (వంశధారనదిలో) స్నానాలు ఆచరించి మధుకేశ్వర స్వామిని దర్శించుకున్నారు. పరిసర గ్రామాలతో పాటు జిల్లా నలుమూలల నుంచి భారీగా భక్తులు తరలిరావడంతో శ్రీముఖలింగం శివనామస్మరణతో మార్మోగింది. ఉదయం 6 గంటలకు అర్చకులు వంశధార నదిలో హంసతీర్థం వద్ద సంప్రోక్షణం చేశారు. అనంతరం ఆలయ ధర్మకర్త పర్లాకిమిడి రాజు పేరున పూజలు చేశారు. వంశధారనదికి సంకల్పం చెప్పిన తర్వాత భక్తుల స్నానాలకు అనుమతించారు. 9 గంటల తరువాత పెరిగిన రద్దీ ఒంటి గంటవరకు కొనసాగింది. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా హంస తీర్థం వద్ద బారికేడ్లు నిర్మించి గజ ఈతగాళ్లను ఏర్పాటు చేశారు.

బారులుదీరారు

శ్రీముఖలింగేశ్వరుని దర్శనార్థం భక్తులు బారులుదీరారు. ప్రత్యేక, ఉచిత దర్శనాలకు వేర్వేరు బారికేడ్లు ఏర్పాటు చేసి స్వామి దర్శనం సాఫీగా జరిగేలా దేవాదాయశాఖ అధికారులు చర్యలు చేపట్టారు. భక్తులకు ఎండ తగలకుండా ఆలయం ప్రాంగణంలో, వంశధారనది హంసతీర్థం వద్ద షామియానాలు ఏర్పాటు చేశారు. తాగునీటి సౌకర్యం కూడా కల్పించారు. హంసతీర్థంలో స్నానాలు చేసిన భక్తులు శ్రీముఖలింగేశ్వరస్వామితో పాటు క్షేత్రంలోగల వారాహి అమ్మవారిని, సోమేశ్వర, భీమేశ్వర ఆలయాలను దర్శించుకుని పూజలు నిర్వహించారు.



శ్రీముఖలింగేశ్వరుడి దర్శనార్థం బారులుదీరిన భక్తులు

● వంశధారనది హంసతీర్థంలో భక్తులు స్నానాలు ఆచరించి పిండప్రదానాలు చేశారు.

● ఆలయం ఎదురుగా ఎంపీటీసీ ప్రతినిధి తమ్మన్నగారి సతీష్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

● ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి భక్తుల కోసం వాటర్ ప్యాకెట్ల బస్తాలు అందించారు.

● కొమనాపల్లి, బుడితి సత్యసాయి భక్తులు శ్రీముఖలింగం వచ్చే వారికి పలు సేవలందించారు.

● అచ్యుతాపురం వైద్యాధికారి విజయలక్ష్మి శ్రీముఖలింగంలో ఆరోగ్య వైద్యశిబిరం ఏర్పాటుచేశారు.

● నరసన్నపేట సీఐ పి.పైడిపునాయుడు, జలుమూరు ఎస్.ఐ ఎం.గోవింద ఆధ్వర్యంలో వంద మంది పోలీసులతో గట్టి పోలీసు బందోబస్తు నిర్వహించారు.

● ఆలయంలో ఏర్పాటు చేసిన వసతులను టెక్కలి ఆర్డీవో పరిశీలించి తహసీల్దార్‌కు తగు సూచనలు చేశారు. ఆలయ ఈవో వి.వి.సూర్యనారాయణ, ఆలయ ట్రస్టుబోర్డు చైర్మన్ బైరి బలరాం, సర్పంచ్ ప్రతినిధి తర్ర బలరాం పరిస్థితులను సమీక్షించారు.

● శ్రీముఖలింగేశ్వరుడిని దర్శించుకున్న ఎస్పీ

హంసతీర్థంలో సాయంత్రం అర్చకుల సంఘం అధ్యక్షుడు పెద్దలింగన్న ఆధ్వర్యంలో అర్చకులు వంశధారనదికి సంకల్పం చెప్పి గణపతిపూజ చేశారు. పుణ్యాహవచనం నిర్వహించి వంశధారనదికి అష్టాదశ హారతితో పాటు దశా , పంచహారతిని అందించారు. కార్యక్రమంలో ఎస్పీ త్రివిక్రమవర్మ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. అనంతరం వారు శ్రీముఖలింగేశ్వరస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు వేదమంత్రాలతో గోత్రనామాలతో పూజలు నిర్వహించి స్వామివారికి అభిషేకం చేయించారు. స్వామివారి శేషవస్త్రాలు అందించి దీవించారు.

● ఆర్డీవో ప్రత్యేక పూజలు

టెక్కలి ఆర్డీవో ఎం.వెంకటేశ్వరరావు శ్రీముఖలింగేశ్వరుని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలుత అర్చకులు ఆలయ మర్యాదలతో ఆయనకి స్వాగతం పలికారు. గోత్రనామాలతో పూజలు చేసి అభిషేకం చేయించారు. అనంతరం స్వామివారి శేషవస్త్రాలు అందించి దీవించారు. ఆలయ విశిష్టతను వివరించి స్వామివారి ఔన్నత్యాన్ని విశదపరిచారు. తహసీల్దార్ కె.ప్రవల్లికప్రియ, డిప్యూటి తహసీల్దార్ నారాయణరావు, ఆలయ ఈవో వి.వి.సూర్యనారాయణ, రెవెన్యూ పరిశీలకులు చిన్నారావు, వీఆర్వో చంద్రశేఖరరావు, దేవాదాయ సిబ్బంది పాల్గొన్నారు.





హంసతీర్థంలో పూజలు చేస్తున్న ఎస్పీ కుటుంబ సభ్యులు, స్వామిని దర్శించుకుంటున్న టెక్కలి ఆర్డీవో

నగిరికటకం వద్ద పిశాచ విమోచన తీర్థం



నేడు పిశాచ విమోచన తీర్థంలో స్నానాలు

అష్టతీర్థ రాజమహాయోగంలో భాగంగా నాలుగో రోజు శ్రావణ మాసం శుద్ధ ఏకాదశి గురువారం పిశాచ విమోచన తీర్థంలో భక్తులు స్నానాలు ఆచరిస్తారు. తర్వాత నగిరకటకం వద్ద ముక్తేశ్వరస్వామిని దర్శించుకుంటారు. నగిరికటకం గ్రామానికి, మెట్టపేటకు మధ్యలో శ్రీముఖలింగం రోడ్డుకు అనించి ఈ తీర్థం ఉంది. అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

'ఫోర్బ్స్' ప్రపంచ ధనవంతుల జాబితాలో తొలిస్థానం ఎవరిది?

1. 'మ్యాన్ బుకర్ ప్రైజ్-2017' ఎంపిక జాబితాలో నిలిచిన భారత రచయిత్రి అరుంధతిరాయ్ రచించిన పుస్తకం?
ఎ) ద షేప్ ఆఫ్ ద బీస్ట్
బి) ద చెకెబుక్ అండ్ ద క్రూయిజ్ మిస్సైల్
సి) ద మినిస్ట్రీ ఆఫ్ అట్ మోస్ట్ హ్యాపీనెస్
డి) బ్రోకెన్ రిపబ్లిక్

2. ప్రధాని రేడియో ప్రసంగాలను పొందుపరుస్తూ ఇటీవల వెలువడిన 'మన్ కి బాత్ ఎ సోషల్ రెవల్యూషన్ ఆన్ రేడియో'ను రచించింది?
ఎ) ఎన్.సి.ఉల్లేఖ్ బి) ఎ.సూర్యప్రకాశ్
సి) కె.సి.మాథుర్ డి) రాజేష్ జైన్

3. మానవ అక్రమ రవాణ వ్యతిరేక దినోత్సవం?
ఎ) ఆగస్టు 2 బి) జూలై 30
సి) జూలై 25 డి) ఆగస్టు 8

4. డిఆర్‌డిఒ రూపొందించిన తొలి స్వదేశీ మానవరహిత యుద్ధ ట్యాంక్?



ఎ) వైజయంతి
బి) మిథుల
సి) మంత్ర
డి) ఫారత్

5. డిఆర్‌డిఒకు సంబంధించి సరైనది?
ఎ) డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్
బి) స్థాపన - 1958 సి) డైరెక్టర్ - క్రిస్టోఫర్
డి) పైవన్నీ

6. ప్రపంచ బ్యాడ్మింటన్ సంఘం ఇటీవల ప్రకటించిన ర్యాంకింగ్స్‌లో పురుషుల విభాగంలో అత్యుత్తమంగా 8వ ర్యాంక్ ఎవరిది?
ఎ) సాయిప్రణీత్ బి) పారుపల్లి కశ్యప్
సి) కిదాంబి శ్రీకాంత్ డి) అజయ్ జయరాం

7. ప్రపంచ బ్యాడ్మింటన్ సంఘం ఇటీవల ప్రకటించిన మహిళల ర్యాంకింగ్స్‌లో అత్యుత్తమంగా 5వ ర్యాంక్ పొందినది?
ఎ) సైనా నెహ్వాల్ బి) సయాలి గోఖలే
సి) పి.వి.సింధు డి) గుత్తా జ్వాల

8. అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో వందేమాతరం తప్పనిసరిగా ఆలపించాలని ఇటీవల ఏ హైకోర్టు తీర్పునిచ్చింది?
ఎ) మద్రాస్ హైకోర్టు బి) అలహాబాద్ హైకోర్టు
సి) కేరళ హైకోర్టు డి) ముంబై హైకోర్టు

9. ఆసియా నోబెల్‌గా పరిగణించే రామన్ మెగసెసె అవార్డుకు సంబంధించిన సరైనది?
ఎ) 1958 నుంచి ప్రదానం బి) విభాగాలు - 6
సి) తొలి భారత గ్రహీత - ఆచార్య వినోబా భావే (1958) డి) పైవన్నీ

10. అండర్ 19 ఆసియా ఫుట్‌బాల్ చాంపియన్‌షిప్ పోటీలకు 2018లో ఆతిథ్యం ఇస్తున్న దేశం?
ఎ) ఇండోనేషియా బి) ఇండియా
సి) ఫిలిప్పీన్స్ డి) సింగపూర్

11. ఇటీవల మరణించిన ఎన్.ధరంసింగ్ ఏ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా పనిచేశారు?
ఎ) పంజాబ్ బి) హర్యానా సి) కర్ణాటక డి) మహారాష్ట్ర

12. దేశంలోనే తొలిసారిగా 'ఆన్ గో' అనే మొబైల్ ఆధారిత టికెట్ వ్యవస్థను ప్రవేశపెట్టిన మెట్రో రైలు?
ఎ) కోల్‌కతా మెట్రో బి) ఢిల్లీ మెట్రో
సి) బెంగళూరు మెట్రో డి) ముంబై మెట్రో

13. నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజి ఇటీవల 'India Quake' అనే మొబైల్ యాప్‌ను ప్రవేశపెట్టింది. సిస్మోలజి అంటే?
ఎ) భూకంపాల అధ్యయన శాస్త్రం
బి) మృత్తిక అధ్యయన శాస్త్రం
సి) వాతావరణ అధ్యయన శాస్త్రం
డి) జనాభా అధ్యయన శాస్త్రం

14. ప్రపంచ హెపటైటిస్ దినోత్సవం?
ఎ) జూలై 29 బి) జూలై 30
సి) జూలై 28 డి) ఆగస్టు 7

15. ఆసియాభివృద్ధి బ్యాంక్ గవర్నర్స్ బోర్డుకు భారత తరపున ఇటీవల ఎవరు నామినేట్ అయ్యారు?
ఎ) శక్తికాంత్ దాస్
బి) సుభాష్ చంద్రగార్గ్
సి) అమితాబ్ కాంత్
డి) అరవింద్ సుబ్రమణియం

16. ఆసియాభివృద్ధి బ్యాంక్‌కు సంబంధించి సరైనది?
ఎ) స్థాపన - 1966
బి) ప్రధాన కార్యాలయం - మనీలా (ఫిలిప్పీన్స్)
సి) సభ్య దేశాలు - 67
డి) పైవన్నీ

17. కార్గిల్ విజయానికి గుర్తుగా జూలై 26న విజయ్‌దివస్‌గా నిర్వహిస్తారు. అయితే కార్గిల్ విజయం కోసం సైన్యం చేపట్టిన కార్యక్రమం?
ఎ) ఆపరేషన్ పరాక్రమ్ బి) ఆపరేషన్ విజయ్
సి) ఆపరేషన్ రాహత్
డి) ఆపరేషన్ సంకటమోచన్

18. బెంగాల్ ప్రభుత్వం అందించే 'మహానాయక్ సమ్మాన్-2017' అవార్డు గ్రహీత?
ఎ) శరద్ పవార్ బి) విరాట్ కోహ్లి
సి) శకుంతల బారువ డి) లతా మంగేష్కర్

19. 'ప్రపంచ బాక్సింగ్ చాంపియన్‌షిప్-2021'కి ఆతిథ్యం ఇవ్వనున్న దేశం?
ఎ) క్యూబా బి) ఇండియా సి) మంగోలియా డి) టర్కీ



ఎస్.మహిపాల్ రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

జికె అండ్ కరెంట్ అఫైర్స్

20. దేశంలోనే తొలిసారిగా ప్రైవేటు రంగ సంస్థ రిలయన్స్ నిర్మించిన గస్తీ నౌకలు?
ఎ) భారతి, కోకిల బి) శచి, శృతి
సి) భారతి, సింధు డి) సింధు, సాగరిక

21. 'CANDI' అనే పేరుతో బెంగళూరు కేంద్రంగా తొలి డిజిటల్ బ్యాంకింగ్ శాఖను ప్రారంభించింది?
ఎ) బ్యాంక్ ఆఫ్ ఇండియా బి) కర్ణాటక బ్యాంక్
సి) కెనరా బ్యాంక్ డి) ఇండియన్ బ్యాంక్

22. కాంబోడియాలోని ఆంగ్‌కోర్‌వాట్ వంటి సాంస్కృతిక కేంద్రాల పరిరక్షణకు చేసిన కృషికి 2017లో 'రామన్ మెగసెసె' అవార్డు పొందింది?
ఎ) గిత్సె షణ్ముగం(శ్రీలంక)
బి) టోనీటా(సింగపూర్)
సి) లిలియ డి లిమ(ఫిలిప్పీన్స్)
డి) యోషియాకి ఇషిజావ(జపాన్)

23. యాక్సిస్ బ్యాంక్ మేనేజింగ్ డైరెక్టర్‌గా తిరిగి నియామకమైనవారు?



ఎ) పి.ఎస్.జయకుమార్
బి) దీనబంధు మహాపాత్ర
సి) జైకుమార్ నర్గ్
డి) శిఖాశర్మ

24. తీర ప్రాంత ప్రజలు, పర్యాటకులకు అన్ని రకాల సమాచారం, సలహాలు అందించడానికి కేంద్రం ప్రారంభించిన సాఫ్ట్‌వేర్ ప్రాజెక్టు?
ఎ) సేతు సముద్రం బి) సాగరవాణి
సి) సాగరిక డి) సాగర సహాయ్

25. సైకిల్ వినియోగాన్ని ప్రోత్సహించేందుకు ప్రత్యేక ట్రాక్‌ల నిర్మాణానికి పైలెట్ ప్రాజెక్టును ప్రారంభించిన రాష్ట్రం?
ఎ) కర్ణాటక బి) మహారాష్ట్ర
సి) ఆంధ్రప్రదేశ్ డి) త్రిపుర

26. ఇటీవల మండే స్వభావం గల ఐస్(మీథేన్ హైడ్రేట్) నుంచి విజయవంతంగా సహజ వాయువును వేరు చేసిన దేశం?
ఎ) జపాన్ బి) కెనడా సి) రష్యా డి) చైనా

27. పనామా పత్రాల లీకేజీ నేపథ్యంలో పదవి కోల్పోయిన పాక్ ప్రధాని నవాజ్ షరీఫ్ ఏ పార్టీకి చెందినవారు?
ఎ) పాకిస్తాన్ పీపుల్స్ పార్టీ
బి) తెహ్రీక్-ఎ-ఇన్సాఫ్
సి) పాకిస్తాన్ ముస్లిం లీగ్
డి) అవామీ నేషనల్ పార్టీ

28. 2017 జూలై 27న ట్రాన్స్ జెండర్లు మిలటరీలో పనిచేయడానికి అనర్హులుగా ప్రకటించిన దేశం?
ఎ) ఫ్రాన్స్ బి) నైజీరియా
సి) అమెరికా డి) బొలీవియా

29. దేశ అత్యున్నత న్యాయమూర్తులను ఏ ఇతర సంస్థలతో సంప్రదించకుండానే నియమించే అధికారం అధ్యక్షుడికి అప్పగిస్తూ రాజ్యాంగాన్ని సవరించిన దేశం?
ఎ) బొలీవియా బి) జింబాబ్వే
సి) ఫిలిప్పీన్స్ డి) సింగపూర్

30. ప్రపంచ బ్యాంక్, ప్రపంచ ద్రవ్యనిధి సంస్థల నుంచి పూర్తిగా విముక్తి పొందినట్లు ప్రకటించిన దేశం?
ఎ) కొలంబియా బి) సోమాలియా
సి) సిరియా డి) బొలీవియా

31. 2017 జూలై 27న 'సిమోర్గ్' అనే ఉపగ్రహ ఆధారిత రాకెట్‌ను అంతరిక్షంలోకి ప్రవేశపెట్టిన దేశం?
ఎ) ఉత్తర కొరియా బి) ఇరాన్
సి) పాలస్తీన డి) ఇజ్రాయెల్

32. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2017 ఆగస్టు 1 నుంచి సెప్టెంబరు 8 వరకు ఏ వ్యాధుల కోసం ప్రత్యేక టీకా కార్యక్రమాన్ని నిర్వహిస్తుంది?
ఎ) తట్టు, రూబెల్లా బి) తట్టు, హెపటైటిస్
సి) రుబెల్లా, పోలియో డి) తట్టు, టెటానస్

33. హంగేరియన్ ఫార్ములా వన్ గ్రాండ్‌ప్రి-2017 విజేత?
ఎ) లూయిస్ హామిల్టన్ బి) రైకోనిన్
సి) సెబాస్టియన్ వెటెల్ డి) బొట్టాస్

34. ప్రపంచంలోనే అతి పొడవైన పాదచారుల వంతెనను ఇటీవల ప్రారంభించిన దేశం?
ఎ) ఇండియా బి) చైనా సి) స్విట్జర్లాండ్ డి) జర్మనీ

35. ఇటీవల చైనాలోని ఫుజియాన్ ప్రావిన్స్‌లో విధ్వంసం సృష్టించిన టైఫూన్?
ఎ) హైటాంగ్ బి) నొమురా
సి) తుయయు డి) ఇయాంగ్

36. 'ఫోర్బ్స్' ప్రపంచ ధనవంతుల జాబితాలో తొలిస్థానంలో ఎవరిది?



ఎ) బిల్‌గేట్స్(మైక్రోసాఫ్ట్)
బి) జెఫ్ బెజోస్ (అమెజాన్)
సి) వారన్ బఫెట్ (వాల్‌మార్ట్)
డి) అజీం ప్రేమ్‌జీ(విప్రో)

37. ఆహార పదార్థాలు, పానీయాల్లో ద్రవ నైట్రోజన్ కలపడంపై నిషేధం విధించిన రాష్ట్రం?
ఎ) గుజరాత్ బి) హర్యానా
సి) రాజస్థాన్ డి) ఉత్తరప్రదేశ్

38. ప్రపంచంలోనే 100 శాతం 'గ్రీన్ రైల్వే'గా ఇటీవల గుర్తింపు పొందినది?
ఎ) చెన్నై మెట్రో రైల్వే
బి) బెంగళూరు మెట్రో రైల్వే
సి) కోల్‌కత మెట్రో రైల్వే డి) ఢిల్లీ మెట్రో రైల్వే

39. 2017 జూలై 27, 28 తేదీల్లో బ్రిక్స్ దేశాల జాతీయ భద్రత సలహాదారుల సమావేశాన్ని నిర్వహించిన నగరం?
ఎ) సోచి(రష్యా) బి) ఫోర్టలెజా(బ్రెజిల్)
సి) బీజింగ్(చైనా) డి) డర్బన్(దక్షిణాఫ్రికా)

40. 'హంబంటోటా' పోర్టులో 70 శాతం వాటాను ఏ దేశానికి విక్రయిస్తూ శ్రీలంక నిర్ణయించింది?
ఎ) ఫిలిప్పీన్ బి) ఇండియా సి) జపాన్ డి) చైనా

సమాధానాలు

1) సి	7) సి	13) ఎ	20) బి	27) సి	34) సి
2) డి	8) ఎ	14) డి	21) సి	28) సి	35) ఎ
3) బి	9) డి	15) బి	22) డి	29) బి	36) బి
4) సి	10) ఎ	16) డి	23) డి	30) డి	37) బి
5) డి	11) సి	17) బి	24) బి	31) బి	38) డి
6) సి	12) డి	18) సి	25) బి	32) ఎ	39) సి
		19) బి	26) డి	33) సి	40) డి

ఉద్యోగాలు

ఇండియన్ నేవీ



కేరళ ఎజిమలలోని ఇండియన్ నేవీ- ఎగ్జిక్యూటివ్& టెక్నికల్ బ్రాంచ్‌ల్లో షార్ట్ సర్వీస్ కమిషన్ ఆఫీసర్స్, నేవల్ ఆర్మమెంట్ ఇన్‌స్పెక్టరేట్ కేడర్‌లో పర్మనెంట్ కమిషన్ ఆఫీసర్స్ పోస్టుల భర్తీకోసం ఇంజనీర్ల నుంచి దరఖాస్తులు కోరుతోంది. ఈ పోస్టులకు సంబంధించిన కోర్సు 2018 జూన్ నుంచి ప్రారంభమవుతుంది.
ఎగ్జిక్యూటివ్ బ్రాంచ్ విభాగాలు: జనరల్ సర్వీస్/ హైడ్రోగ్రఫీ
టెక్నికల్ బ్రాంచ్ విభాగాలు: జనరల్ సర్వీస్/ నేవల్ ఆర్కిటెక్చర్
వయసు: అభ్యర్థులు 1993 జూలై 2 నుంచి 1999 జనవరి 1 మధ్య జన్మించి ఉండాలి.
అర్హత: 60 శాతం మార్కులతో బిఇ/ బిటెక్/ ఇంటిగ్రేటెడ్ కోర్సులు పూర్తిచేసినవారు దరఖాస్తు చేసుకోవచ్చు. చివరి ఏడాది చదువుతున్నవారు కూడా అర్హులే
ఎంపిక: అకడమిక్ మెరిట్, సర్వీస్ సెలెక్షన్ బోర్డ్(ఎస్ఎస్‌బి) ఇంటర్వ్యూ ద్వారా
ఇంటర్వ్యూ కేంద్రాలు: బెంగళూరు/ భోపాల్/ కోయంబత్తూరు, విశాఖపట్నం
ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 5 నుంచి
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 25
వెబ్‌సైట్: www.joinindiannavy.gov.in

జిటిబిహెచ్

న్యూఢిల్లీలోని గురు తేజ్ బహదూర్ హాస్పిటల్ (జిటిబిహెచ్)- జూనియర్ రెసిడెంట్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 176(జనరల్ వర్గానికి 90, ఎస్సీలకు 26, ఎస్టీలకు 13, ఒబిసిలకు 47 పోస్టులను కేటాయించారు)
అర్హత: ఎంబిబిఎస్ డిగ్రీ ఉత్తీర్ణతతోపాటు ఢిల్లీ మెడికల్ కౌన్సిల్ గుర్తింపు పొంది ఉండాలి. దరఖాస్తు తేదీకి రెండేళ్ల ముందు ఇంటర్న్‌షిప్ పూర్తిచేసిన అభ్యర్థులు ఈ పోస్టులకు అనర్హులు.
వయసు: దరఖాస్తు నాటికి 30 ఏళ్లు మించరాదు
ఎంపిక: ఇంటర్వ్యూ ద్వారా
ఇంటర్వ్యూ: ఆగస్టు 21 నుంచి 24 వరకు
ఎంపికైన అభ్యర్థుల లిస్టు విడుదల: ఆగస్టు 19న
దరఖాస్తు ఫీజు: రూ.500
దరఖాస్తు స్వీకరణకు ఆఖరు తేదీ: ఆగస్టు 8
చిరునామా: Medical Director, GTB Hospital, Delhi
వెబ్‌సైట్: http://www.delhi.gov.in


రాజ్యసభ సెక్రటేరియెట్


రాజ్యసభ సెక్రటేరియెట్ - కింది పోస్టుల భర్తీకోసం దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 115
పోస్టులు - ఖాళీలు: పార్లమెంటరీ ఇంటర్‌ప్రిటర్ (ఇంగ్లీష్ / తెలుగు 1, ఒడియా 1), అసిస్టెంట్ లెజిస్లేటివ్ / కమిటీ / ప్రోటోకాల్/ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ 20, స్టెనోగ్రాఫర్ (ఇంగ్లీష్) 11, సెక్యూరిటీ అసిస్టెంట్(గ్రేడ్ 2) 21, సెక్రటేరియెట్ అసిస్టెంట్ (ఇంగ్లీష్ 30, హిందీ 7, ఉర్దు 2), ట్రాన్స్‌లేటర్ 19, ప్రూఫ్ రీడర్ 3)
అర్హత: డిగ్రీ/ సంబంధిత విభాగంలో పీజీ పూర్తిచేసి ఉండాలి. నిమిషానికి 40 ఇంగ్లీష్/ హిందీ పదాల టైపింగ్.
వయసు: పోస్టును అనుసరించి దరఖాస్తు నాటికి 18 నుంచి 35 ఏళ్ల మధ్య ఉండాలి.
ప్రొబేషన్: రెండేళ్లు
ఎంపిక: ప్రిలిమినరీ & మెయిన్ ఎగ్జామ్స్, స్కిల్ టెస్ట్, రాత పరీక్ష ద్వారా
ప్రిలిమినరీ ఎగ్జామ్ సెంటర్లు: హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం
దరఖాస్తు ఫీజు: రూ.300
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 18
వెబ్‌సైట్: www.rajyasabha.nic.in

What is the ratio between the speed..

QUANTITATIVE APTITUDE

Direction (1-5) Study the following line graph carefully and answer the given question.
The first line graph shows the total distance travelled by 5 different trains on Monday, while the second graph shows the corresponding time taken to cover that distance.





1. If the average speed of Train L on Monday and Tuesday is 75 km/hr, while the time of travelling is same on both the days, then find the total distance travelled by Train L on Tuesday.
(1) 290 km (2) 240 km (3) 280 km (4) 250 km
(5) None of these

2. What is the ratio between the speed of Train M and Train O on Monday ?
(1) 4 : 5 (2) 3 : 4 (3) 2 : 3 (4) 3 : 5
(5) None of these

3. The speed of the slowest Train is **approximately** what percent of the speed of fastest Train on Monday?
(1) 48% (2) 54% (3) 60% (4) 64%
(5) None of these

4. If the speed of Train M is decreased by 25% on Tuesday and of Train L increases by 20% on Tuesday, then speed of Train M on Tuesday is **approximetely** what percentage of speed of Train L on Tuesday ?
(1) 62% (2) 64% (3) 68% (4) 66%
(5) None of these

5. If the distance travelled by Train O is increased by $11\frac{1}{9}$% km on Tuesday, while the time of travelling of Train O on Tuesday is 4 hrs, then find the speed of Train O on Tuesday.
(1) 72 km/hr (2) 90 km/hr
(3) 112.5 km/hr (4) 100 km/hr
(5) None of these

6. Sohan bought a Mobile and a Laptop for ₹ 78,000. He sold the Mobile at a gain of 25% and the Laptop at a loss of 15% and thereby gaining 5% on the whole transaction, then find the cost price of Mobile.
(1) ₹ 39,000 (2) ₹ 34,000 (3) ₹ 30,000
(4) ₹ 38,000 (5) None of these

7. A and B started a business with the investments in the ratio of 5 : 3 respectively. After 6 months from the start of the business, C joined them and the respective ratio between the investments of B and C is 2 : 3. If the annual profit earned by them is ₹ 12,300, what is the difference between B's share and C's share in the profit ?
(1) ₹ 900 (2) ₹ 800 (3) ₹ 600 (4) ₹ 400 (5) ₹ 700

8. A group of 30 men, working 4 hours a day can do a piece of work in 10 days. Find the number of days in which another group of 45 men working 8 hrs a day can do twice the work. Assume that 2 men of the first group do as much work in 2 hours as 4 men of the second group do in 1 hr.
(1) $6\frac{1}{3}$ days (2) $6\frac{2}{3}$ days (3) $5\frac{5}{6}$ days
(4) $3\frac{1}{6}$ days (5) None of these

9. Javed borrowed some money at the rate of 7% per annum for the first three years, 9% per annum for the next six years and 10% per annum for the period beyond nine years. If the total interest paid by him at the end of fifteen years is ₹ 4050, how much money did he borrow?(if simple interest be reckoned)
(1) ₹ 2800 (2) ₹ 3600 (3) ₹ 3000 (4) ₹ 3500
(5) None of these

10. The average marks of 100 students were found to be 40. Later on it was discovered that a score of 53 was misread as 83. Find the correct average corresponding to the correct score.



B. Krishna Kishore
Senior Faculty
Dimensions Coaching
Centre, Guntur.

RRB, PO's Special

(1) 38.7 (2) 39 (3) 39.7 (4) 41
(5) None of these

Direction (11-15) : In the following question two equations I and II are given. Solve the equations and answer the questions.
Give Answer if
(1) $a > b$ (2) $a \geq b$
(3) $a < b$ (4) $a \leq b$
(5) $a = b$ or the relationship can't be established

11. I. $a(a + 7) = 30$ II. $b = \left(\frac{400}{36}\right)^{\frac{1}{2}}$

12. I. $6a^2 - 32a + 42 = 0$
II. $6b^2 + 25b + 21 = 0$

13. I. $5a^{15}\left(a^{-12}\right) = 640$ II. $\frac{1}{24}b^{13} = \frac{1}{192}b^{15}$

14. I. $20a^2 - 108a + 144 = 0$
II. $25b^2 - 90b + 72 = 0$

15. I. $9a^2 + 81a + 162 = 0$
II. $7b^2 - 7b - 84 = 0$

Hints & Solutions

(1-5) :

1. (3) speed of Train L on Monday
$= \frac{245}{3.5} = 70$ km /hr
∴ speed of Train L on Tuesday
$= 2 \times 75 - 70 = 80$ km/hr
∴ Required distance travelled by Train L on tuesday
$= 80 \times 3.5 = 280$ km


2. (1) Required ratio
$= \frac{180}{2.5} : \frac{405}{4.5} = 72 : 90 = 4 : 5$

3. (2) Speed of Train L $= \frac{245}{3.5}$
$= 70$ km/hr
Speed of Train M $= \frac{180}{2.5}$
$= 72$ km/hr
Speed of Train N $= \frac{285}{5}$
$= 57$ km/hr
Speed of Train O $= \frac{405}{4.5}$
$= 90$ km/hr
Speed of Train P $= \frac{315}{3}$
$= 105$ km/hr
Required % $= \left(\frac{57}{105} \times 100\right)$%
$= 54.28\% \approx 54\%$

4. (2) Speed of Train M on Monday
$= 72$ km/hr
Speed of Train M on Tuesday
$= 72 \times \frac{75}{100} = 54$ km/hr
Speed of Train L on Monday
$= 70$ km/hr
Speed of Train L on Tuesday
$= 70 \times \frac{120}{100} = 84$ km/hr
Required% $= \left(\frac{54}{89} \times 100\right)$%
$= 64.28\% \approx 64\%$

5. (3) Distance travelled by Train O on Tuesday
$= 405 \times \frac{1000}{9 \times 100} = 450$ km
Required Speed
$= \frac{450}{4} = 112.5$ km/hr

6. (1) By Alligation method



Required ratio = 1 : 1
C.P of mobile $= \frac{78000}{2} \times 1$
$= ₹ 39,000$

7. (1) A : B = 5 : 3 = 10 : 6
B : C = 2 : 3 = 6 : 9
A : B : C = 10 : 6 : 9
Ratio of profit
$= 10 \times 12 : 6 \times 12 : 9 \times 6$
$= 20 : 12 : 9$
Required difference $= \frac{12300}{41} \times 3$
$= ₹ 900$

8. (2) Let in first group a man can do x unit in 1 hr and in second group a man can do y unit in 1 hr.
ATQ,
$2 \times x \times 2 = 4 \times y \times 1$
$\Rightarrow x = y$
$2 \times 30 \times 4 \times 10 = 45 \times 8 \times d$
(Here d = days)
$d = \frac{2 \times 30 \times 4 \times 10}{45 \times 8}$
$= 6\frac{2}{3}$ day

9. (3) Let the borrowed sum be ₹ x.
ATQ, $\frac{x \times 7 \times 3}{100} + \frac{5 \times 9 \times 6}{100} + \frac{5 \times 10 \times 6}{100}$
$= 4050$
$\Rightarrow 0.21x + 0.54x + 0.60x = 4050$
$\Rightarrow x = \frac{4050}{1.35} = ₹ 3,000$

10. (3) Average marks of 100 students = 40
Total marks = 40 × 100 = 4000
Required correct average
$= \frac{4000 - (83 - 53)}{100} = \frac{3970}{100} = 39.7$

(11-15):

11. (3) I. $a(a + 7) = 30$
$\Rightarrow a^2 + 7a - 30 = 0$
$\Rightarrow a^2 + 10a - 3a - 30 = 0$
$\Rightarrow a(a + 10) - 3(a + 10) = 0$
$\Rightarrow (a - 3)(a + 10) = 0$
$\Rightarrow a = 3, -10$
II. $b = \left(\frac{400}{36}\right)^{\frac{1}{2}}$
$\Rightarrow b = \frac{20}{6} = \frac{10}{3}$
Clearly, $a < b$

12. (1) I. $6a^2 - 32a + 42 = 0$
$\Rightarrow 6a^2 - 18a - 14a + 42 = 0$
$\Rightarrow 6a(a - 3) - 14(a - 3) = 0$
$\Rightarrow (6a - 14)(a - 3) = 0$
$\Rightarrow a = \frac{14}{6}, 3$
II. $6b^2 + 25b + 21 = 0$
$\Rightarrow 6b^2 + 18b + 7b + 21 = 0$
$\Rightarrow 6b(b + 3) + 7(b + 3) = 0$
$\Rightarrow (6b + 7)(b + 3) = 0$
$\Rightarrow b = \frac{-7}{6}, -3$ clearly $a > b$

13. (4) I. $5a^{15}(a^{-12}) = 640$
$\Rightarrow a^{15} \times a^{-12} = \frac{640}{5}$
$\Rightarrow a^3 = 128 \Rightarrow a = 4\sqrt{2}$
II. $\frac{1}{24}b^{13} = \frac{1}{142}b^{15}$
$\Rightarrow \frac{b^{15}}{b^{13}} = \frac{192}{24} \Rightarrow b^2 = 8$
$\Rightarrow b = +2\sqrt{2}, -2\sqrt{2}$
Clearly, $a > b$

14. (2) I. $20a^2 - 108a + 144 = 0$
$\Rightarrow 5a^2 - 27a + 36 = 0$
$\Rightarrow 5a^2 - 15a - 12a + 36 = 0$
$\Rightarrow 5a(a - 3) - 12(a - 3) = 0$
$\Rightarrow (5a - 12)(a - 3) = 0$
$\Rightarrow a = \frac{12}{5}, 3$
II. $25b^2 - 90b + 72 = 0$
$\Rightarrow 25b^2 - 60b - 30b + 72 = 0$
$\Rightarrow 5b(5b - 12) - 6(5b - 12) = 0$
$\Rightarrow (5b - 6)(5b - 12) = 0$
$\Rightarrow b = \frac{6}{5}, \frac{12}{5}$
Clearly $= a \geq b$

15. (4) I. $9a^2 + 81a + 162 = 0$
$\Rightarrow 9a^2 + 54a + 27a + 162 = 0$
$\Rightarrow 9a(a + 6) + 27(a + 6) = 0$
$\Rightarrow (9a + 27)(a + 6) = 0$
$\Rightarrow a = -\frac{27}{9}, -6 = -3, -6$
II. $7b^2 - 7b - 84 = 0$
$\Rightarrow b^2 - b - 12 = 0$
$\Rightarrow b^2 - 4b + 3b - 12 = 0$
$\Rightarrow b(b - 4) + 3(b - 4) = 0$
$\Rightarrow (b + 3)(b - 4) = 0$
$\Rightarrow b = -3, 4$
Clearly, $a \leq b$

అడ్మిషన్స్

ఎన్ఐఇఎల్ఐటి

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ & ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఎన్ఐఇఎల్ఐటి)- కింది కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
కోర్సులు: పీజీ డిప్లొమా(క్లౌడ్ కంప్యూటింగ్/ ఇన్ఫర్మేషన్ సిస్టం సెక్యూరిటీ)
కాల వ్యవధి: 24 వారాలు
కోర్సుల ప్రారంభం: సెప్టెంబరు 18 నుంచి
కోర్సు: జాబ్ ఓరియంటెడ్ అడ్వాన్స్‌డ్ డిప్లొమా
విభాగం: బిగ్ డేటా అనలిటిక్స్
కాల వ్యవధి: 16 వారాలు
కోర్సు ప్రారంభం: సెప్టెంబరు 18 నుంచి
విభాగాలు: ఇన్ఫర్మేషన్ సిస్టం సెక్యూరిటీ లెవెల్ 1/ ఆండ్రాయిడ్ అప్లికేషన్ డెవలప్‌మెంట్/ జావా ఎంటర్‌ప్రైజ్ ఎడిషన్
కాల వ్యవధి: 12 వారాలు
కోర్సు ప్రారంభం: సెప్టెంబరు 11 నుంచి
వెబ్‌సైట్: http://nielit.gov.in/calicut

కాకతీయ విశ్వవిద్యాలయం

వరంగల్‌లోని కాకతీయ విశ్వవిద్యాలయ దూరవిద్యా కేంద్రం- **డిగ్రీ కోర్సు**ల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
కోర్సులు: బీఏ/ బీకాం(జనరల్/ కంప్యూటర్స్)
అర్హత: ఇంటర్ ఉత్తీర్ణులైన అభ్యర్థులకు డైరెక్ట్ అడ్మిషన్ ఉంటుంది. ఎటువంటి విద్యార్హత లేని అభ్యర్థులు యూనివర్సిటీ నిర్వహించే ప్రవేశ పరీక్షకు హాజరుకావాల్సి ఉంటుంది.
వయసు: 18 ఏళ్లు నిండి ఉండాలి
యూనివర్సిటీ ప్రవేశ పరీక్ష: సెప్టెంబరు 10
దరఖాస్తు ఫీజు: రూ.200
ఆసక్తిగల అభ్యర్థులు వెబ్‌సైట్ నుంచి దరఖాస్తు ఫారాన్ని డౌన్‌లోడ్ చేసుకొని నింపి దగ్గరలోని స్టడీ సెంటర్‌లో సమర్పించాలి.
దరఖాస్తు చేరడానికి ఆఖరు తేదీ: సెప్టెంబరు 1
వెబ్‌సైట్: www.sdlceku.co.in

ఐఐఎఫ్‌టి

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్ (ఐఐఎఫ్‌టి)- ఎంబీఏ (ఇంటర్నేషనల్ బిజినెస్) ప్రోగ్రామ్‌లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
కోర్సు వ్యవధి: రెండేళ్లు
క్యాంపస్‌లు: న్యూఢిల్లీ, కోల్‌కతా, కాకినాడ (ఆంధ్రప్రదేశ్)
అర్హత: కనీసం 50 శాతం మార్కులతో మూడేళ్ల డిగ్రీ పూర్తిచేసి ఉండాలి. ఆఖరు ఏడాది చదువుతున్నవారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు.
ఎంపిక: రాత పరీక్ష, గ్రూప్ డిస్కషన్, రైటింగ్ స్కిల్ అసెస్‌మెంట్, ఇంటర్వ్యూ ద్వారా అభ్యర్థులను ఎంపిక చేస్తారు. విదేశీ అభ్యర్థులకు జీమ్యాట్ స్కోరు, ఇంటర్వ్యూ ద్వారా ప్రవేశం కల్పిస్తారు.
రాత పరీక్ష: నవంబరు 26న
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 8
విదేశీ విద్యార్థులు జీమ్యాట్ స్కోరు సబ్మిట్ చేసేందుకు ఆఖరు తేదీ: ఫిబ్రవరి 15
వెబ్‌సైట్: www.iift.edu

ఉద్యోగాలు

ఎన్ఐఇపిఐడి

నెల్లూరులోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ ద ఎంపవర్‌మెంట్ ఆఫ్ పర్సన్స్ విత్ ఇంటెలెక్చువల్ డిజెబిలిటీస్(ఎన్ఐఇపిఐడి)- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
పోస్టులు: అసిస్టెంట్ ప్రొఫెసర్స్(మెడికల్ పిఎంఆర్/ స్పెషల్ ఎడ్యుకేషన్), ప్రోస్థటిస్ట్& ఆర్థోటిస్ట్, ఒకేషనల్ ఇన్‌స్ట్రక్టర్, అకౌంటెంట్, ఓరియంటేషన్& మొబైల్ ఇన్‌స్ట్రక్టర్
దరఖాస్తు సబ్మిషన్‌కు ఆఖరు తేదీ: ఆగస్టు 31
వెబ్‌సైట్: www.niepid.nic.in

ఆంగ్లంపై పట్టు సాధించాలి

సోంపేట: విద్యార్థులు ఆంగ్లంపై పట్టుసాధించి అనర్గళంగా మాట్లాడ డంతో పాటు రాయడం వస్తే ఉన్నత కొలువులు సాధించవచ్చని రవీంద్రభారతి పలాస డీన్ డి.రమేష్ అన్నారు. బుధవారం పాఠశాలలో ఇంగ్లీష్ క్లబ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంగ్లీషులో అనర్గళంగా మాట్లాడిన విద్యార్థులకు ప్రమాణ పత్రాలు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ఆంగ్ల భాషను తప్పనిసరిగా నేర్చుకోవాలని, ఇంగ్లీషు వచ్చే వారికి ఉపాధి అవకాశాలు మెండుగా ఉంటాయని తెలిపారు. ఎలాంటి కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు వేదుల నాగరాజు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



శ్రీనుకు చంద్రన్న బీమా అందిస్తున్న కమిషనర్

పేదలకు అండగా చంద్రన్న బీమా

ఇచ్ఛాపురం: చంద్రన్న బీమా పథకం పేదలకు అండగా నిలుస్తుందని మున్సిపల్ కమిషనర్ పి.రవిబాబు అన్నారు. 22వ వార్డుకు చెందిన శంశెట్టి మోహిని కిడ్నీ వ్యాధితో మృతి చెందడంతో ఆమె భర్త శ్రీనుకు చంద్రన్న బీమా ద్వారా రూ.5వేలను బుధవారం అందజేశారు. మిగిలిన రూ.25వేలు బ్యాంక్ అకౌంట్‌లో జమవుతుందని కమిషనర్ చెప్పారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ కాళ్ల శకుంతల, వైసీపీ పట్టణ అధ్యక్షుడు కాళ్ల దేవరాజు, సీహెచ్ జగన్, ఆర్‌పీ రమణమ్మ, ఆరోగ్యమిత్ర సునీత పాల్గొన్నారు.

బీమా పథకాలను సద్వినియోగం చేసుకోండి



ఆటోడ్రైవర్లకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

సోంపేట : ప్రధానమంత్రి జీవన జ్యోతి, సురక్ష యోజన, అటల్ పెన్షన్ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని బీజేపీ యువమోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి బీన వంశీ అన్నారు. బుధవారం స్థానిక దుర్గామాత ఆలయంలో ఆటోయూనియన్ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ బీమా పథకాల్లో చేరితే భవిష్యత్‌కు భరోసా లభిస్తుందని ఆయన చెప్పారు. కార్యక్రమంలో టి.విజయ్‌కుమార్, బి.సోమేష్, పవన్‌సాయి, బిసాయి చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధికి నోచుకోని సాగునీటి కాలువ

పొలేరు(కంచిలి): మండలంలోని గోవిందసాగరం, తెల్లిగాయి కాలువలు ఆధునికీకరణకు నోచుకోవడం లేదు. ఈ కాలువల్లో పిచ్చిమొక్కలు, ఇసుక దిబ్బలను తొలగించకపోవడంతో సాగునీరు పంట పొలాలకు చేరడం లేదని పోలేరు, తదితర గ్రామాల రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాత్కాలికంగా బాగు చేయాలని అధికారులను కోరినా పట్టించుకోవడం లేదన్నారు. గోవిందసాగరం నుంచి కొండపొలేరు వరకు సుమారు 5 కిలోమీటర్ల కాలువను పిచ్చిమొక్కలు పూర్తిగా కప్పేశాయని, దీంతో దుమ్ము చేసుకునేందుకు నీరందక నానా ఇబ్బందు లు పడుతున్నామని రైతులు వాపోతున్నారు. ఇప్పటికైనా ఇరిగేషన్ అధికారులు స్పందించి కాలువలు బాగుచేయాలని కోరుతున్నారు.



పిచ్చిమొక్కలతో నిండిన కాలువ

'ఐకమత్యమే మహాబలం'

టెక్కలిటౌన్: విద్యార్థుల్లో క్రమశిక్షణతో పాటు ఐకమత్యం అవసరమని, తద్వారా దేశభక్తి భావాలను పెంపొందించవచ్చునని నర్సింగపల్లి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నారాయణమూర్తి అన్నారు. జాతీయ పతాక రూపశిల్పి పింగళి వెంకయ్య 102వ జయంతిని బుధవారం పాఠశాల ఆవరణలో నిర్వహించారు. తెలుగు ఉపాధ్యాయుడు దుంపా శ్రీనివాస్ వెంకయ్య జీవిత చరిత్రను వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు చిన్నవాడు, సుమలత, ప్రమీల, డిల్లేశ్వరరావు, రాజా తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి పనుల్లో అవకతవకలు

● దుర్గమ్మపుట్టుగ ఫీల్డ్ అసిస్టెంట్‌పై ఫిర్యాదు
● బినామీ పేర్లతో బిల్లులు కాజేస్తున్నారని ఆరోపణ
● అంగన్‌వాడీ ఆయాకు పింఛన్ ● సామాజిక తనిఖీలో వెలుగులోకి

నెలవంక(కవిటి రూరల్): మండలంలోని నెలవంక పంచాయతీ దుర గ్గమ్మపుట్టుగలో చేపట్టిన ఉపాధి పనుల్లో అవకతవకలు చోటు చేసుకున్నట్టు సామాజిక తనిఖీ బృందం అధికారులు గుర్తించారు. బుధవారం నెలవంక పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ మోహిని బిసాయి ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. డీఆర్పీ పోలిరాజు ఆడిట్ నివేదికను చదివి వినిపించారు. బినామీ పేరులతో ఉపాధి పనులు చేసినట్టు గుర్తించామని ఆయన తెలిపారు. పంచాయతీ పరిధిలో ఉపాధి రికార్డులు కూడా సరిగాలేవన్నారు. జాబ్ కార్డులను అప్‌డేట్ చేయడం లేదని చెప్పారు. సీమూరు అంగన్‌వాడీ ఆయా మహాలక్ష్మి పింఛన్ పొందుతున్నట్టు ఆడిట్‌లో తేలిందన్నారు. ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న వారు పింఛన్ తీసుకోవడం నేరమన్నారు.

ఫీల్డ్ అసిస్టెంట్‌పై ఫిర్యాదు..

ఈ సమావేశంలో దుర్గామ్మపుట్టుగకు చెందిన ఫీల్డ్ అసిస్టెంట్ దుర్గాసి లతపై గ్రూప్ సభ్యురాలు దుర్గాసి మహాలక్ష్మి అధికారులకు ఫిర్యాదు చేసింది. ఉపాధి పనుల్లో అవకతవకలకు పాల్పడుతుందని లిఖిత పూర్వకంగా మహాలక్ష్మి ఫిర్యాదు అందించింది. తన భర్త తులసీదాస్ ఉపాధి పనులకు రావడం లేదని అయినా ఆయన అకౌంట్‌లో రూ.4,500 జమ చేశారన్నారు. ఆ నగదును డ్రా చేసి ఇవ్వాలని ఫీల్డ్ అసిస్టెంట్ ఒత్తిడి చేస్తున్నట్టు మహాలక్ష్మి అధికారులకు వివరించింది. అలాగే, తన అంకౌంట్‌లో జమచేసిన రూ.3 వేలను తీసిఇవ్వకపోతే గ్రూప్ నుంచి తొలగిస్తామని ఎఫ్‌ఏ బెదిరిస్తుందని ఫిర్యాదులో పేర్కొంది. దీనిపై ఫీల్డ్ అసిస్టెంట్ లత వివరణ అధికారులు అడిగితెలుసుకున్నారు. ఈ నివేదికను ఉన్నతాధికారులకు అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఏపీవో భాస్కరరావు, పంచాయతీ కార్యదర్శి సంధ్య, గ్రామస్థులు పాల్గొన్నారు.



అధికారులకు ఫిర్యాదు అందిస్తున్న మహాలక్ష్మి

విద్యాభివృద్ధికి ప్రభుత్వం కృషి

●ఎమ్మెల్యేలు శివాజీ, అశోక్ ● విద్యార్థినులకు సైకిళ్ల పంపిణీ





కొర్లాం, పి.మెళియాపుట్టుగలో విద్యార్థినులకు సైకిళ్లు అందజేస్తున్న ఎమ్మెల్యేలు, జడ్పీటీసీ సభ్యుడు రమేష్

కొర్లాం (సోంపేట) : విద్యాభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని, అందులో భాగంగా విద్యార్థినులకు సైకిళ్ల పంపిణీ చేస్తుందని పలాస, ఇచ్ఛాపురం ఎమ్మెల్యేలు గౌతు శ్యామసుందరశివాజీ, బెందాళం అశోక్ అన్నారు. బుధవారం కొర్లాం ఉన్నత పాఠశాల విద్యార్థినులకు సైకిళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, బాలికా విద్యకు అధిక ప్రాధాన్యమిస్తున్నట్టు చెప్పారు. చదువులో వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం పాఠశాలలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు సూరాడ చంద్రమోహన్, ఎంపీటీసీ సభ్యుడు పీవీ రమణ, సర్పంచ్ ఎస్.సావిత్రి, ఎంఈవో ఎస్.జోరాడు, తదితరులు పాల్గొన్నారు.

పెద్దమెళియాపుట్టుగ(కవిటి రూరల్): మండలంలోని పెద్దమెళియాపుట్టుగ జడ్పీ హైస్కూల్ విద్యార్థినులకు జడ్పీటీసీ సభ్యుడు బి.రమేష్ బుధవారం సైకిళ్లు పంపిణీ చేశారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలని ఆయన తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ శేఖర్, ప్రధానోపాధ్యాయుడు ఏకే మహాపాత్రో యర్రబాసు, గంతి ప్రసాద్, పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం రూరల్ : మండలంలోని డొంకూరు, బూర్జపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల విద్యార్థినులకు ఎంపీపీ దక్కత డిల్లీరావు సైకిళ్లు అందచేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు ఎ.లింగరాజు, ఏఎంసీ చైర్మన్ ఎస్.సహదేవ్‌రెడ్డి, డి.కామేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



బూర్జపాడులో...

అధికారుల ఫోన్‌నెంబర్లు

తహసీల్దార్:
ఆర్.గోపాలరత్నం 9441852965
ఎంపీడీవో:
సీహెచ్ మల్లేశ్వరరావు 8121644667
పంచాయతీరాజ్ ఏఈ
సీహెచ్ సూర్యారావు 9441853963
ఈవోపీఆర్‌డీ
ఎన్.రాజేంద్రప్రసాద్ 8985922599
ఏవో వ్యవసాయశాఖ
పి.శ్రీదేవి 8886612655
సోంపేట సీహెచ్‌సీ సూపరిండెంటెంట్
లక్ష్మీనారాయణ 9652592590
పశు వైద్యాధికారి
కె.నాగశివకుమార్ 9640990506
హౌసింగ్ ఏఈ
కేవీ రమణరావు 7093930231
మండల విద్యాశాఖాధికారి
జోరాడు 8985008903
ఏఈఈ (ఆర్అండ్‌బీ)
ఈ.రవికాంత్ 9440459129
ఏఈ (విద్యుత్‌శాఖ)
కోటేశ్వరరావు 9440812436
హెచ్‌వో(హర్టీకల్చర్)
భరణి 8187890299
ఏపీవో (ఎన్ఆర్‌జీఎస్)
నాగరాజు 8790008376
ఎంసీవో(సాక్షరభారత్)
ఎం.శంకరరావు 9000051045
ఏఈ (నీటిపారుదలశాఖ)
జి.సంతోష్‌కుమార్ 9100120643
సీడీపీవో రంగలక్ష్మి 9441178864
ఏసీడీపీవో మాధవిలత 8019613696
(సోంపేట)

9 నుంచి 'శౌచాలయాల' వారోత్సవాలు

టెక్కలి: ప్రతి ఇంటా మరుగుదొడ్డి ఉండాల్సిన ఆవశ్యకతపై ప్ర జల్ని చైతన్యవంతం చేసేందుకు ఈ నెల 9 నుంచి 15 వరకూ వా రోత్సవాలు నిర్వహించాలని ఉన్నతాధికారుల నుంచి మండల స్థాయి అధికారులకు ఆదేశాలు అందాయి. 9న ఉన్నత పాఠశాల, కళా శాల విద్యార్థులు, స్వయంశక్తి సంఘాల సభ్యులు, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు, పంచాయతీ స్థాయి అ ధికారులు, ప్రజాప్రతినిధులతో ర్యాలీలు నిర్వహించాలి. 10న విద్యార్థుల తల్లిదండ్రులకు మరుగుదొడ్లు కట్టండని ఉత్తరాలు రాయడం, కళాజాత, పాఠశాల స్థాయిలో ప్లకార్డుల ప్రదర్శన, వక్తృత్వ పోటీలు నిర్వహించాలని ఆదేశించారు. 11న ఇంటింటికి వెళ్లి ప్రచారం, 12న మరుగుదొడ్ల నిర్మాణానికి కృషిచేసిన అధికారులకు సన్మానం, 13న మండల స్థాయిలో నిర్వహించిన డ్రాయింగ్ పోటీలు నిర్వహించా లని ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. 14న ప్రతి పంచాయతీలోనూ ము గ్గుల పోటీలు నిర్వహించి ప్రోత్సాహకాలు అందించాలి. 15న ము గింపు ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలి.

విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించండి

ఇచ్ఛాపురం : విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించాలని శ్రీకాకుళం సర్వశిక్షా అభియాన్ కో-ఆర్డినేటర్ మజ్జి మురళీకృష్ణ ఉపాధ్యాయులకు సూచించారు. బుధవారం బెల్లుపడ కస్తూర్బా గాంధీ పాఠశాలను ఆయన సందర్శించారు. రికార్డులు, విద్యార్థుల హాజరుపట్టిక, వంట గదిని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఎటువంటి సమస్య ఉన్నా పాఠశాల ప్రత్యేక అధికారి దృష్టికి తీసుకెళ్లాలని చెప్పారు. పాఠశాల ఎస్‌వో వాసంతి పాల్గొన్నారు.

చెరువులపై చిన్నచూపు

● ఆధునికీకరణను పట్టించుకోని అధికారులు
● పేరుకుపోయిన గుర్రపుడెక్క, పిచ్చిమొక్కలు
● కొన్ని చోట్ల ఆక్రమణలకు గురైన వైనం
● తీవ్ర దుర్వాసనతో ప్రజల అవస్థలు

ఇచ్ఛాపురం: మున్సిపాల్టీలోని చెరువులు ఆధునికీకరణకు నోచుకోవడం లేదు. ఏళ్ల తరబడి వీటిని పట్టించుకోకపోవడంతో ఆక్రమణలకు గురై రోజురోజుకూ కుచించుకుపోతున్నాయి. ఏ చెరువు లో చూసినా గుర్రపు డెక్క, నాచు, పిచ్చిమొక్కలే దర్శనమిస్తోన్నాయి. దూరం నుంచి చూస్తే క్రీడా మైదానాలను తలపిస్తోన్నాయి. మున్సిపాల్టీలోని దానంపేటలో కోదండరామచెరువు, దాసన్నపేటలో ఎర్రచెరువు, బెల్లుపడ కాలనీలో సయ్యద్‌ఖాన్‌చెరువు, గిలాయివీధిలో కోమటి చెరువుల అభివృద్ధిని అధికారులు పట్టించుకోవడం లేదు. ఏళ్లుగా పూడిక తొలగించకపోవడంతో ఈ చెరువుల్లో నీటి సామర్థ్యం బాగా తగ్గిపోయింది. దీంతో శివారు పొలాలకు సాగునీరు అందడం లేదు. ఎంతో ప్రాముఖ్యత ఉన్న దానంపేట కోదండరామచెరువుని గుర్రపు డెక్కలు కప్పేశాయి. ఒకప్పుడు ఈ చెరువులో చుట్టు పక్క వార్డుల ప్రజలు స్నానాలు చేసేవారు. అలాగే, రైల్వే ప్రయాణికులు సైతం కాలకృత్యాలు తీర్చుకునేందుకు ఈ చె రువుకి వచ్చేవారు. ప్రస్తుతం గుర్రపు డెక్కతో నిండిపోయి చెరువు నుంచి దుర్వాసన వస్తుండ డంతో ఇక్కడకు వచ్చేందుకు ఎవరూ సాహసించడం లేదు. ఈ చెరువుపై ఆధారపడిన 30 రజక కుటుంబాలు నేడు బట్టలు ఎక్కడ ఉతకాలో తెలియక ఇబ్బందులు పడుతున్నారు. చెరువుని అభివృద్ధి చేయాలని వార్డు కౌన్సిలర్ నందిగాం సరస్వతి కోరుతున్నారు. అలాగే, సయ్యద్‌ఖాన్‌చెరువులోని పిచ్చిమొక్కలు,



నిధులు కేటాయించాలి



గిలాయివీధిలోని కోమటి చెరువు అభివృద్ధికి నిధులు కేటాయించాలి. ఈ చెరువుకి 4,5, 6,7,8, వార్డుల ప్రజలు స్నానాలకు వస్తుంటారు. అలాగే, ఇతర అవసరాల కోసం నీటిని పట్టుకొని వెళ్తుంటారు. అలాంటి చెరువు ప్రస్తుతం గుర్రపు డెక్కలతో పేరుకుపోయింది. ఇప్పటికైనా బాగుచేసేందుకు నిధులు మంజూరు చేయాలి.

-పరపటి మంజులత,
ఆరో వార్డు కౌన్సిలర్

నిర్లక్ష్యం తగదు



ఎన్నో ఏళ్ల చరిత్ర కలిగిన కోదండ రామచెరువు అభివృద్ధిపై అధికారుల నిర్లక్ష్యం తగదు. చెరువులో గుర్రెపు డెక్క, పిచ్చి మొక్కలు పేరుకుపోవడంతో కనీసం బిందెడు నీరు తీయాలన్నా కష్టంగా మారింది. చెరువు ఆధునికీకరణకు నిధులు కేటాయించి పనులు చేపడితే ప్రజలకు ఎంతో ఉపయోగంగా ఉంటుంది.

-నందిగాం కోటి, 15వ వార్డు ప్రతినిధి

కోమటి చెరువులో వ్యర్థాలు

గుర్రపుడెక్కలు తొల గించి శుభ్రపరిస్తే ఆరు వార్డుల రైతులకు చెందిన వందల ఎకరాలకు పుష్కలంగా సాగునీరు అందే అవకాశం ఉంది. దాసన్నపేట జంక్షన్‌లోని ఎర్రచెరువు పిచ్చి మొక్కలతో నిండిపోయి ఆక్రమణలకు గురౌతున్నా అధికారులు స్పందించం లేదు. కోమటి చెరువు పూర్తిగా మురికిమయంగా మా రింది. ఈ చెరువు సమీపంలోని కాలువలు దెబ్బ తినడంతో మురికి నీరంతా చెరువులో చేరుతుం ది.

చెరువులను అభివృద్ధి చేస్తాం



మున్సిపాల్టీలోని నాలుగు ప్రధాన చెరువులను అభివృద్ధి చేస్తాం. చెరువులన్నీ ఒకేసారి బాగుచేసేందుకు అధిక మొత్తంలో నిధులు అవసరం. అంతా బడ్జెట్ లేదు. విడతల వారీగా నిధులు కేటాయించి ఆధునికీకరణ పనులు చేపడతాం. 14వ ఆర్థిక సంఘ నిధులు కూడా కేటాయించి త్వరలో పనులు ప్రారంభిస్తాం.

-పిలక రాజలక్ష్మి,
మున్సిపల్ ఛైర్‌పర్సన్

దీంతో చెరువు నీరు కలుషితమై దుర్వాసన వస్తుందని, ఇప్పటికైనా చెరువుని బాగు చేయాలని కౌన్సిలర్ పరపటి మంజుల, వార్డు ప్రతినిధులు కోటి, ధర్మారాజు కోరుతున్నారు.





గుర్రపు డెక్కలతో మైదానాన్ని తలపిస్తున్న కోదండరామచెరువు, ఆక్రమణలకు గురౌతున్న ఎర్రచెరువు

అధికారుల ఫోన్‌నెంబర్లు

తహసీల్దార్:
ఎం.సురేష్ 83398-87881
ఎంపీడీవో
పి.రామకృష్ణ 8790007929
వ్యవసాయ అధికారి
బి.నరసింహమూర్తి 8886612652
మండల విద్యాశాఖాధికారి
ఎం.మురళీకృష్ణ 9441729951
మున్సిపల్ కమిషనర్
పి.రవిబాబు 9849905782
ఏఈ (హౌసింగ్)
కె.రాజగోపాల్ 7093930228
పశువైద్యాధికారి
టి.శిరీష 8790996646
వెలుగు ఏపీఎం
ఎస్.ప్రసాద్ 8008803897
ఎన్‌ఆర్‌జీఎస్ ఏపీవో
ప్రమీలా 8790007651
ఆర్‌అండ్‌బీ జేఈ
రవికాంత్ 9440459129
ఐసీడీఎస్ పీవో
డి.నాగమణి 9618104943
ఐసీడీఎస్ సూపర్‌వైజర్
బి.మంగమ్మ 9980425792
ఇచ్ఛాపురం

వైద్య సమాచారం

కంచిలి మండలం ఎంఎస్‌పల్లి పీహెచ్‌సీ పరిధిలోని బైరిపురం, డీజీపురం గ్రామాల్లో గురువారం చందన్న సంచార వైద్య సేవలు అందించనున్నట్టు సంబంధి అధికారులు తెలిపారు. రోగులను పరీక్షించి ఉచితంగా మందులు అందజేస్తామని, ఈ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వైద్యాధికారులు కోరారు.

గ్యాస్ సమాచారం

● సోంపేట శ్రీ సాయి ఏజెన్సీలో ఈ నెల 3న గ్యాస్ బుకింగ్ చేసుకున్న పట్టణ వినియోగదారులకు 4న, రూరల్ ప్రాంత వినియోగదారులకు 5న గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేస్తామని ఏజెన్సీ ప్రతినిధులు తెలిపారు.

● ఇచ్ఛాపురం సిద్ధభైరవి గ్యాస్ ఏజెన్సీ ద్వారా మండలంలోని శాసనాం, అరకభద్ర, టి.బరంపురం, జగన్నాథపురం, అయ్యవారిపేట, లొద్దపుట్టి, మశాఖపురం గ్రామాల్లో గురువారం గ్యాస్ సరఫరా చేస్తామని ఏజెన్సీ ప్రతినిధులు వెంకటేష్, రామకోటి తెలిపారు.

కవిటి విద్యార్థుల శ్రమదానం

కవిటి : స్థానిక ప్రాథమిక పాఠశాల విద్యార్థులు బుధవారం శ్రమదాన కార్యక్రమం నిర్వహించారు. ఆగస్టు 15 వేడుకల నిర్వహణ కోసం పాఠశాల ఆవరణలో చెత్తా చెదారం తొలగించి నిప్పు పెట్టారు. రహదారికి ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కలను తొలగించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం ఎస్.బెనర్జీ, ఉపాధ్యాయులు ఎం.గోపి, జి.సుభాష్, ఎ.హిమకుమార్ పాల్గొన్నారు.



పాఠశాల ఆవరణ శుభ్రం చేస్తున్న విద్యార్థులు

విచ్చలవిడిగా మద్యం విక్రయాలు

● కానరాని బెల్టుషాప్‌ల నియంత్రణ

కంచిలి : బెల్టు దుకాణాలపై రాష్ట్ర ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతున్నా క్షేత్రస్థాయిలో మాత్రం ఎక్సైజ్ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. దీంతో మండలంలో మద్యం విక్రయాలు విచ్చలవిడిగా సాగుతున్నాయి. గ్రామాల్లో బెల్ట్ షాప్‌లు యధావిధిగా నడుస్తున్నప్పటికీ అధికారులు చూసీచూడనట్టు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. మండలంలో సుమారు 75కు పైగా బెల్టు దుకాణాలు ఉన్నా ఒకటి కూడా మూతపడలేదు. దొంగచాటుగా మద్యం సీసాలు తీసుకువచ్చి క్వార్టర్‌పై రూ.50 అదనంగా వసూలు చేస్తున్నారు. కంచిలి, ఎంఎస్‌పల్లి, జలంత్రకోట, తలతంపర, తదితర గ్రామాల్లో మద్యం



తలతంపరలో ఓ దుకాణంలో మద్యం సీసాలు

విక్రయాలు జోరుగా జరుగుతున్నాయని ఆ గ్రామాలకు చెందిన మహిళా సంఘాలు 'ఆంధ్రజ్యోతి'కి తెలిపాయి. ఇప్పటికైనా ఎక్సైజ్, పోలీసులు చర్యలు చేపట్టాలని మహిళలు కోరుతున్నారు.

సినిమాలు

సోంపేట
శ్రీనివాస.. గౌతమ్‌నంద
శివ...... ఫిదా

ఇచ్ఛాపురం
పూర్ణ .... ఫిదా
శ్రీమణికంఠ... గౌతమ్‌నంద

కవిటి
మహాలక్ష్మి.. గౌతమ్‌నంద
అశోక్..... ఫిదా

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 3, 9



మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): ప్రియతములతో చర్చలు, ప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి. సన్నిహితుల నుంచి మెయిల్స్, సందేశాలు అందుకుంటారు. పొదుపు పథకాలు, పెట్టుబడులకు ప్రణాళికలు రూపొందిస్తారు. విద్యార్థులకు శుభప్రదం.



వృషభరాశి: (ఏప్రిల్21-మే20): ఆర్థిక విషయాల్లో మీ వైఖరిని సమీక్షించుకుంటారు. గతించిన వ్యక్తులను స్మరించుకుంటారు. కుటుంబ సభ్యుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపుతారు. రియల్ ఎస్టేట్ రంగాల వారికి అనుకూలం.



మిథునరాశి:(మే21-జూన్21): శ్రీవారు, శ్రీమతి విషయాల్లో శుభపరిణామాలు సంభవం. వేడుకల్లో పాల్గొంటారు. కాంట్రాక్టులు, అగ్రిమెంట్లు ఫలిస్తాయి. కొత్త స్నేహాలు, పరిచయాలు ఆనందం కలిగిస్తాయి.



కర్కాటకరాశి:(జూన్22-జూలై23): పరిశ్రమలు, వ్యవసాయరంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది. ఆస్పత్రులు, హోటల్, ఔషధ రంగా వారు లాభాలు ఆర్జిస్తారు. ఆర్థిక విషయాల్లో సహోద్యోగుల సహకారం లభిస్తుంది.



సింహరాశి:(జూలై24-ఆగస్ట్23): ప్రేమానుబంధాలు బలపడతాయి. కొత్త స్నేహాలు చిగురిస్తాయి. చిన్నారుల విద్యా విషయాలపై దృష్టి సారిస్తారు. వేడుకల్లో పాల్గొంటారు. సాంకేతిక కోర్సుల్లో చేరే వారికి అనుకూల సమయం.



కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): నిత్యావసరాలు, నిర్మాణం, రియల్ ఎస్టేట్ రంగాల వారికి ప్రోత్సహకరం. కుటుంబ వ్యవహారాల్లో మీ వైఖరిని సమీక్షించుకుంటారు. సంస్మరణల్లో పాల్గొంటారు. బంధుమిత్రులతో ఇల్లు సందడిగా ఉంటుంది.




తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): విద్యా సంస్థలతో పనులు పూర్తవుతాయి. ప్రియతములతో చర్చలు, ప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి. పెట్టుబడులకు సంబంధించి కీలక సమాచారం సేకరిస్తారు. సంకల్పం నెరవేరుతుంది.



వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): వృత్తి, ఉద్యోగాల్లో ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం. అదనపు సౌకర్యాలు అందుకుంటారు. ఇంక్రిమెంట్లు, ప్రమోషన్లకు అవకాశం ఉంది. శ్రమకు తగిన ప్రతిఫలం అందుకుంటారు.



ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): లక్ష్య సాధన కోసం కొత్త పథకాలు రూపొందిస్తారు. సమావేశాలు, బృందకార్యక్రమాల్లో కీలక పాత్ర పోషిస్తారు. ఉన్నత విద్యా విషయాల్లో ఒక నిర్ణయానికి వస్తారు. వేడుకల్లో పాల్గొంటారు.



మకరరాశి(డిసెంబర్22-జనవరి21): దీర్ఘకాలిక పెట్టుబడులు లాభిస్తాయి. ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాల కోసం అవరసరమైన నిధులు సర్దుబాటవుతాయి. బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటారు. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం.



కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): స్నేహానుబంధాలు బలపడతాయి. బంధుమిత్రులతో వేడుకల్లో ఉల్లాసంగా గడుపుతారు. పెట్టుబడులు లాభిస్తాయి. ప్రియతముల కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. లక్ష్య సాధనకు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తారు.



మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు. పెద్దల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. వైద్యం, హోటల్, పరిశ్రమలు, వ్యవసాయ రంగాల వారికి ప్రోత్సాహకరం. ఆరోగ్యం మెరుగుపడుతుంది.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

ఇదెక్కడి న్యాయం

- సంక్షేమ పథకాలు యథావిధిగా కొనసాగించండి
- ఈ నెల 5లోగా పూర్తిస్థాయిలో సమస్యలు పరిష్కరించండి
- అధికారులకు వంశధార నిర్వాసితుల అల్టిమేటం

(హిరమండలం)

వంశధార నిర్వాసితులు మరోసారి ఆందోళనబాట పట్టారు. ప్రభుత్వం ప్రస్తుతం తాము నివాసం ఉంటున్న గ్రామాల్లో పింఛన్లు, రేషన్ సరుకులు, అంగన్ వాడీ కేంద్రాల్లో పౌష్టికాహారం, రెవెన్యూ సేవలు, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాల మంజూరు ఈ నెల నుంచి నిలిపివేసింది. ఈ నేపథ్యంలో బుధవారం తులగాం జంక్షన్ వద్ద అన్నిగ్రామాల నిర్వాసితులు సమావేశమయ్యారు. సమస్యలు పరిష్కరించకుండా సంక్షేమ పథకాలు నిలిపివేయడం దారుణమని, వీటిని యథావిధిగా కొనసాగించాలంటే పోరాటం చేయాల్సిందేనని ఏకాభిప్రాయానికి వచ్చారు. సమావేశం అనంతరం బ్యారేజీ సెంటర్‌లో చేపడుతోన్న స్పిల్‌వే, హెడ్ రెగ్యులేటర్ పనులు అడ్డుకునేందుకు పయనమయ్యారు. దీంతో పనులు చేస్తున్న వారు పరుగులు తీశారు. పనులు అడ్డుకోవద్దు. ఎలాంటి ఆస్తినష్టానికి పాల్పడవద్దని పాతపట్నం సీఐ ప్రకాశ్, స్థానిక ఎస్‌ఐ వెంకటేశ్వరరావు నిర్వాసితులకు నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. దీంతో వారితో వాగ్వాదానికి దిగారు. 'పునరావాస స్థలాలు కేటాయించకుండా గ్రామాలు ఖాళీ చేయమంటున్నారు. సంక్షేమ పథకాలు నిలిపివేశారు. కొంతమందికి స్థలాలు ఇచ్చి 20రోజులైనా కాలేదు. అప్పుడే ఎలా ఇళ్లు నిర్మించగలం. ఇదెక్కడి న్యాయం' అంటూ ప్రశ్నించారు. గ్రామాలవారీ సమస్యలు పరిష్కరిస్తేనే.. ఖాళీ చేస్తామని స్పష్టం చేశారు. జిల్లా అధికారులతో మాట్లాడి.. సమస్య పరిష్కరించేందుకు కొంత సమయం కావాలని పోలీసులు కోరారు. అయినా, నిర్వాసితులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ.. పనులు చేసే ప్రదేశానికి వెళ్లారు. అప్పటికే గుత్తేదారులు పనులు నిలిపివేయడం.. మరోవైపు పోలీసులు వారించడంతో ఎటువంటి విధ్వంసకర చర్యలకు పాల్పడకుండా వెనుదిరిగారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయానికి చేరుకుని.. రెవెన్యూ, వంశధార, పోలీసు అధికారులతో చర్చలు జరిపారు. ఈ సందర్భంగా ఆర్డీవో గున్నయ్య మాట్లాడుతూ.. 99శాతం సమస్యలు పరిష్కరించామని పేర్కొనడంతో నిర్వాసితులు ఒక్కసారిగా ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏ గ్రామంలో పూర్తిస్థాయిలో సమస్యలు పరిష్కరించారో చెప్పాలని నిలదీశారు. ఇప్పటివరకూ ఎక్కడా పూర్తిస్థాయిలో పునరావాసం కల్పించలేదని, ప్యాకేజీలు మంజూరు చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రిజర్వాయర్ నిర్మాణానికి తాము వ్యతిరేకం కాదని.. పూర్తిస్థాయిలో సమస్యలు పరిష్కరిస్తే గ్రామాలు ఖాళీ చేస్తామని స్పష్టం చేశారు. ఈ నెల 5లోగా గ్రామాల వారీ సమస్యలు పరిష్కరించాలని, సంక్షేమ పథకాలు పునరుద్ధరించాలని లేదంటే ఆందోళన బాట పడతామని హెచ్చరించారు. అంతవరకూ పనులు చేపట్టరాదంటూ.. వెనుదిరిగారు. అనంతరం ఆర్డీవో గున్నయ్య విలేకరులతో మాట్లాడుతూ, ప్రస్తుతానికి పనులు నిలిపివేశామని, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తదుపరి నిర్ణయం తీసుకుంటామన్నారు. సమవేశంలో వంశధార ఈఈ సీతారాంనాయుడు, తహసీల్దారు ఎం.కాళీప్రసాదరావు ఉన్నారు.



నిర్వాసితులతో అధికారుల చర్చలు

'అణు'వణువునా.. అన'కొండలు'

(మొదటి పేజీ తరువాయి)

అవసరం. అందులో 1,474 ఎకరాలు ప్రభుత్వ భూములే. దీంతో అధికారులు ఈ భూముల్లో సర్వే చేపట్టారు. ప్రభుత్వ భూములను ఆక్రమించుకుని సాగు చేసుకుంటున్న వారు, గతంలో డీ పట్టా పొంది భూములను అనుభవిస్తున్న వారిని గత ఏడాది గుర్తించారు. ఇప్పుడు అణువిద్యుత్ ప్రాజెక్టు కోసం ఆ భూములన్నీ సేకరిస్తున్నందున వీటిపై ఆధారపడి ఎన్నో ఏళ్లగా బతుకుతున్న వారికి పరిహారం అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో డీ-పట్టా భూములు 650 ఎకరాలు ఉన్నట్లు గుర్తించారు. వీరికి ప్రస్తుత భూసేకరణ చట్టం ప్రకారం ఎకరాకు రూ.18లక్షలు ఇవ్వాలని నిర్ణయించారు. డీ పట్టాలతో సంబంధం లేకుండా ప్రభుత్వ భూములను ఆక్రమించుకుని సాగుచేసుకుం టున్న సుమారు 400మందికి ఎకరాకు రూ.9లక్షలు ఇవ్వాలని ధర నిర్ధారించారు. ఇక్కడే అక్రమార్కుల కన్ను పడింది. ఆక్రమణదారుల జాబితాలో చోటు దక్కించుకుంటే ఎంచక్కా రూ.9లక్షలు కొట్టేయవచ్చని పన్నాగం పన్నారు. వీరంతా కీలక నేతను ఆశ్రయించి తమ వ్యూహం వివరించారు. జాబితాలో తమ పేర్లు ఆక్రమణదారులుగా చేర్పించాలని ఒత్తిడి తెచ్చారు. డీపట్టా దారుల బాధితులకంటే ఆక్రమణదారులుగా పరిహారం జాబితాలోకి ఎక్కించడం కొంతవరకు సులభమైన ప్రక్రియ కాబట్టి తమ మనుషులు సుమారుగా 36మందికి 36 ఎకరాల ఆక్రమణదారులుగా గుర్తించాలని సదరు నేత ఒత్తిడి ప్రారంభించారు. ఆరు నెలల నుంచీ ఇదే పని. అప్పటి కలెక్టర్ లక్ష్మీనృసింహంపైనా భారీగా ఒత్తిడి తీసుకువచ్చారు. రూ.9లక్షల చొప్పున 36మందికి రూ.3.24కోట్లు ఖర్చవుతుందని.. ఇది పెద్ద విషయం కాదని ఒప్పించేందుకు విశ్వ ప్రయత్నాలు చేశారు.

ఎక్కడ ఆక్రమణలో కూడా చెప్పేస్తున్నారు..

అధికారులతో చేయించే తప్పుడు పనులకు ఎక్కడా ఇబ్బంది లేకుండా, విషయం వెలుగులోకి రాకుండా వీరే ప్రణాళిక రచించారు. కొవ్వాడకు భూములు సేకరించే ప్రాంతాల్లో ఒకటైన రామచంద్రపురం రెవెన్యూ విలేజ్ పరిధిలోని కొవ్వాడలో కొండలున్నాయి. ఇవన్నీ ప్రభుత్వ భూములే. ఇక్కడ ఎప్పటినుంచో కొందరు ఆక్రమించి రకరకాల పంటలు సాగుచేస్తున్నారు. వీరిని ఆక్రమణదారులుగా ఇప్పటికే పరిహారం జాబితాలోకి చేర్చారు. కొండచుట్టూ ఆక్రమణలున్నా పైభాగంలో ఎవరూ సాగుచేయడం లేదు. దీంతో ఇప్పుడు సదరు కీలక నేత చెప్పిన తమ మనుషలను కొండపై భాగంలో ఆక్రమణదారులుగా చూపించాలని ఒత్తిడి తెస్తున్నారు. ఈ విధంగా 36 ఎకరాలకు సంబంధించి పేర్లు నమోదు చేస్తే.. ఎవరికీ అనుమానం కూడా రాదని భరోసా ఇస్తున్నారు. దీంతో ఇప్పుడు అధికారులు ఏం చేయాలో తెలియక సతమతమవుతున్నారు. ఇప్పటివరకు కొవ్వాడ భూములకు సంబంధించి అధికారికంగా 432ఎకరాలకు డీపట్టాదారులు, ఆక్రమణదారులకు కలిపి తొలివిడత బాధితుల జాబితాకు రూ.39.61కోట్లు పరిహారం విడులైంది. ఇందులో 135ఎకరాలకు సంబంధించి రూ.10కోట్ల చెల్లించారు. మలివిడత జాబితాలో మరో 500ఎకరాల ప్రభుత్వ భూములకు రూ.45కోట్ల వరకు పరిహారం చెల్లించేందుకు జాబితా తయారుచేశారు. ఈ జాబితాలో లేదా మలి జాబితాలో ఈ పేర్లు చేర్జాలని కీలక నేతతోపాటు ఇతర అనుచరుల నుంచి అదేపనిగా ఫోన్లు వెళ్తున్నాయి. అందులోభాగంగా ఇటీవల జిల్లా కేంద్రంలో ఓ చోట కలెక్టర్, జేసీ ఇతర రెవెన్యూ అధికారులను పిలిపించి ఎలాగైనా తమ వారి జాబితాకు ఆమోదముద్ర వేయాలంటూ ఒత్తిళ్లు మళ్లీ పెంచారు. కానీ ఇలా చేస్తే తమ మెడకు చుట్టుకుంటుందనే భయం వీరిని వెన్నాడుతోంది. కిందిస్థాయిలో ఒకరిద్దరు రెవెన్యూ అధికారులు ఈ పని తాము చేయలేమని, ఒకవేళ సదరు నేత ఆగ్రహంతో బదిలీ అయినా ఫర్వాలేదనే నిర్ణయానికి వచ్చేశారు. పరిహారం జాబితాలో నకిలీ విషయం బయటపడితే.. ఉద్యోగాలు కూడా పోయే పరిస్థితి ఉంటుందని రెవెన్యూ అధికారులు బెంబేలెత్తిపోతున్నారు.

> **కాదంటే ప్రాజెక్టుకు వ్యతిరేకంగా గొడవే...**
>
> కొవ్వాడ ప్రాజెక్టుకు కావలసిన 2,074 ఎకరాల భూసేకరణలో 599ఎకరాల ప్రైవేటు భూములు మినహాయిస్తే మిగిలిందంతా ప్రభుత్వభూమే. కావున ప్రాజెక్టుకు ఏ సమస్యా లేకుండా భూములు తీసుకోవచ్చని అధికారులు నిర్ణయానికి వచ్చారు. ప్రాజెక్టుకు భూమి సేకరిస్తోన్న రామచంద్రపురం, జీరుకొవ్వాడ, గూడెం, టెక్కలి, కోటపాలెం గ్రామాల్లో సుమారు 1,500మంది వరకు భూములతోపాటు ఇళ్లు కోల్పోతున్నారు. ఈ నేపథ్యంలో తమకు ఇచ్చే పరిహారం చాలడం లేదని వీరంతా ఆందోళన చేస్తున్నారు. దీంతో భూసేకరణ ప్రక్రియ ముందుకెళ్లడంలేదు. ఈ నేపథ్యంలో స్థానికుల నుంచి నిరసనలు వ్యక్తం కాకుండా ఉండేలా వారిని సముదాయించి అధికారుల పని సులువవ్వాలంటే తాము చెప్పిన పేర్లను ఆక్రమణదారుల జాబితా లోకి చేర్చాలని పాత కలెక్టర్ ఉన్నప్పుడే సదరు నేత ఓ ప్రతిపాదన తీసుకువచ్చి.. దాదాపు ఒప్పించారు. ఈ లోగా కలెక్టర్ లక్ష్మీనృసింహం బదిలీ అయిపోయారు. కొన్నాళ్లపాటు ఆగిన పైరవీలు మళ్లీ ఇటీవల ఊపందుకున్నాయి. అధికారులపై ఒత్తిళ్ల ప్రారంభమయ్యాయి.

అధి'కారుల'.. దోపిడీ

(మొదటి పేజీ తరువాయి)

ఇంజినీరింగ్ శాఖల్లో పనిచేస్తున్న డీఈ స్థాయి నుంచి ఉన్నత అధికారులకు ప్రభుత్వం అద్దెవాహనాలను అందిస్తోంది. ప్రభుత్వశాఖల్లో ఉన్నతాధికారులు, ప్రాంతీయస్థాయి సిబ్బందికి కూడా వాహన సౌకర్యం కల్పించింది. ఈ మేరకు జిల్లాలో వివిధ శాఖలకు సంబంధించి సుమారు 200 నుంచి 300 వరకు అద్దెవాహనాలు ఉన్నాయి. ఇందులో సగానికిపైగా సొంతవాహనాలనే అధికారులు అద్దె వాహనాలు కింద వాడుకుంటూ బిల్లులు సొంతం చేసుకుంటున్నారు. కొన్నిశాఖల అధికారులకు వాహనాల అద్దె మరో జీతంగా అందుతోంది.

అద్దెలు పెరగడంతో మరింత డిమాండ్

వాహనాల అద్దెలు పెంచుతూ.. ఇటీవల రాష్ట్ర సర్కార్ పాత జీవోను సవరిస్తూ.. జీవోనెంబర్ 87 విడుదల చేసింది. గతంలో పెద్ద వాహనాల మాట ఎలా ఉన్నా రూ.10లక్షల లోపు విలువ కలిగిన వాహనాలకు 2500 కిలిమీటర్లకు సంబంధించి రూ.24 వేలు మాత్రమే అద్దె చెల్లించేంది. అంతకు మించి తిరిగితే కిలోమీటర్ మరి కొంత అదనంగా చెల్లించేది. అయితే కొత్త జీవో ప్రకారం రూ. 15 లక్షల విలువ కలిగిన వాహనానికి సంబంధించి 2500 కిలోమీటర్లకు గాను నెలకు రూ.60 వేలు అద్దె చెల్లిస్తున్నారు. పరిధి దాటితే అదనంగా ఒక్కో కిలోమీటర్‌కు రూ.15లు చొప్పున చెల్లిస్తున్నారు. రూ.10 లక్షల నుంచి రూ.15 లక్షల లోపు వాహనాలకు నెలకు రూ. 45 వేలు, అదనంగా ఒక్కో కిలోమీటర్‌కు రూ. 12లు అందిస్తున్నారు. రూ.10లక్షల లోపు వాహనానికి నెలకు రూ. 35 వేలు, పరిధి దాటి ఒక్కో కిలోమీటర్‌కు రూ. 10లు చొప్పున అద్దెలు చెల్లించేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. పెరిగిన పెట్రోల్ ,డీజీల్ ధరలకు అనుగుణంగా ఈ అద్దెలు పెంచేందుకు సర్కార్ నిర్ణయించింది. ఇంత పెద్దమొత్తంలో అద్దెలు పెంచడంతో అధికారుల కళ్లు అద్దెవాహనాల వైపు పడింది. సొంతవాహనాలనే అద్దె కింద వాడుకుంటే నెలకు మరికొంత ఆదాయం వస్తుందని ఆశపడుతున్నారు. ఇందుకు ట్యాక్సీ బోర్డు(పసుపురంగు)కు బదులుగా ఓన్‌బోర్డు (తెలుపు రంగు) గల వాహనాలను వాడుకుని బిల్లులు స్వాహా చేస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇదిలా ఉండగా సొంతానికి వాడుకున్న కిలోమీటర్లను కూడా ప్రభుత్వ ఖాతాలో కలుపుకుంటున్నారనే విమర్శలు లేకపోలేదు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

> **ప్రమాదం జరిగితే..!**
>
> సాధారణంగా అధికారులు వాడే అద్దెవాహనాలకు ట్యాక్సీ బోర్డు ఉండడం వల్ల ఏదైనా ప్రమాదం జరిగిన సందర్భాల్లో.. ఇబ్బంది పడే పరిస్థితి ఉండదు. ఓన్‌బోర్డులో వాహనంలో ప్రయాణం చేసేటప్పుడు రోడ్డు ప్రమాదాలు జరిగితే ఫస్టుపార్టీ బీమా మాత్రమే వర్తిస్తోంది. ఇదే ట్యాక్సీ బోర్డుకైతే వాహనంతో పాటు, డ్రైవర్, ప్రయాణం చేసేవారికి కూడా మూడోపార్టీ బీమా వర్తిస్తుంది. అయితే అధికారులు ఇవేవీ పట్టించుకోవడం లేదు. బిల్లులు కోసం ట్యాక్సీ బోర్డుకు బదులుగా ఓన్‌బోర్డ్ కలిగిన సొంత వాహనాలను విధినిర్వహణకు వాడుతున్నారు.

దారి కనుక్కోండి



ఔనా!

బంగారం నిల్వలు ఎక్కువగా ఉన్న దేశాల్లో భారతదేశ స్థానం 11.



చెప్పగలరా?

సూదిలో ఉన్నా కానీ దూదిలో లేను
చరణంలో ఉన్నా కానీ మరణంలో లేను
నరంలో ఉన్నా కానీ వరంలో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?



ప్రతి వంద మందిలో..

ప్రపంచంలో ప్రతి విషయమూ వింతే. మనుషుల రంగు నుంచి తినే తిండి దాకా అన్నింటి గురించి అందరికీ ఆసక్తే. ప్రపంచంలో ఎన్ని ప్రాంతాల్లో విద్యుత్ వెలుగులు ఉన్నాయి? ఎంతమంది కాలేజీ విద్యను అభ్యసిస్తున్నారు? కంప్యూటర్లు ఎంతమంది కలిగి ఉన్నారు?

ప్రపంచాన్ని ఓ గ్రామంగా ఊహించుకుంటే..
అందులో ఉన్నది ఓ వంద మంది అయితే..



మేని ఛాయ (స్కిన్ కలర్)

తెలుపు - 30
తెలుపు రంగు కాకుండా - 70



జాతీయత

ఆసియన్లు - 61
యూరోపియన్లు - 12
ఆఫ్రికన్లు - 13
ఉత్తర/ దక్షిణ అమెరికన్లు - 13
ఆస్ట్రేలియా, పసిఫిక్ ఐలాండ్స్ వాసులు - 1



హెచ్ఐవీ


(హ్యూమన్ ఇమ్యునో డెఫిషియన్సీ వైరస్)

సోకిన వాళ్లు - 1
హెచ్ఐవీ లేనివాళ్లు - 99




అక్షరాస్యత

అక్షరాస్యులు - 86
నిరక్షరాస్యులు - 14




స్వేచ్ఛ

స్వాతంత్ర్యంగా ఉన్నోళ్లు - 52
స్వేచ్ఛగా మాట్లాడలేని వాళ్లు - 48
(చిత్రవధ, జైలు శిక్ష, మరణ శిక్ష వంటి కారణాలతో వీళ్లు సరిగా మాట్లాడలేరు)



ఆహారం

స్థూలకాయం(ఓవర్ వెయిట్) - 15
ఎప్పుడూ సంపూర్ణంగా తినేంత ఆహారం ఉన్నోళ్లు - 30
తినడానికి కొరత ఉండేవాళ్లు, కొన్ని సమయాల్లో అసలు ఆహారం దొరక్కపోయేవాళ్లు - 50
పోషకాహారం లోపంతో ఉన్న వాళ్లు - 20
ఆకలితో అలమటించి మరణించే వారు - 1




విద్య

కాలేజీ విద్య అభ్యసిస్తున్న వారు - 1
హైస్కూలింగ్‌తో ఫుల్‌స్టాప్ పెట్టినవాళ్లు - 99


కంప్యూటర్

సిస్టమ్ కలిగి ఉన్నవాళ్లు - 7
లేని వాళ్లు - 93




లైంగికత

మహిళలు - 52
పురుషులు - 48




విద్యుత్

విద్యుత్ ఉన్న ప్రాంతాలు - 76
కరెంటు లేని ప్రాంతాలు - 24



నవ్వుల్ నవ్వుల్

వీరేందర్ : నేను ఏడాదికోసారి కచ్చితంగా రక్తదానం చేస్తాను రా!
మిస్టర్ మేధావి : దానికి అంత గొప్పగా చెప్పుకుంటున్నావా? నేనైతే ప్రతిరోజూ చేస్తాను ఏమనుకున్నావో!
వీరేందర్ : అలా ఎలా చేస్తావు రా?
మిస్టర్ మేధావి : నేను చేసేది దోమలకు రా!
వీరేందర్ : !!!!!!!!!!



జంతర్‌మంతర్

ఈ కింది పదాలను సరిచేయండి

1. గంభాభూ ▸ ....
2. లఆస్యం ▸ ....
3. మాదంప్ర ▸ ....

మీకుతెలుసా?

రోజూ మనదేశంలో తిరిగే రైళ్ల సంఖ్య దాదాపుగా 12,000



జవాబులు

చెప్పగలరా? : సూచన జంతర్ మంతర్ : 1. భూభాగం 2. ఆలస్యం 3. ప్రమాదం

పదాలు కనుక్కోండి


M	B	C	R	I	B	V	S	K	U	F	R	D
V	O	U	P	E	G	E	Z	K	L	U	A	K
E	N	T	Z	M	L	A	L	W	R	T	N	O
J	E	E	R	V	W	T	A	I	T	F	J	N
A	S	L	C	E	G	R	T	N	M	O	G	M
M	I	G	R	V	C	Y	A	A	W	S	Q	I
K	E	Y	P	I	K	N	P	X	R	N	R	Z
E	L	G	G	I	G	L	U	E	Z	U	Q	A
R	A	A	J	E	K	J	P	O	I	G	Q	U
U	B	J	R	U	N	A	Y	O	B	G	E	Q
C	O	P	A	C	I	F	I	E	R	R	L	A
H	R	L	I	D	G	M	Y	F	W	E	M	W
Y	B	A	B	O	T	T	L	E	J	E	D	G

BABY	CUTE	PREGNANT
BOTTLE	DIAPERS	PACIFIER
BOUNCER	GIGGLE	RATTLE
BOY	GIRL	SMILE
CRAWL	LABOR	SNUGGLE
CRIB	ONESIE	SOFT

రంగులు వేయండి



బొమ్మ గీయండి



పనిచేయకపోతే.. వెళ్లిపోండి

- ● వంశధార అధికారులపై కలెక్టర్ తీవ్ర ఆగ్రహం
- ● లష్కర్లను నియమించక పోవడంపై మండిపాటు
- ● వనరులు సద్వినియోగం చేసుకోవాలని సూచన

(కలెక్టరేట్)

సక్రమంగా పనిచేయకపోతే పక్క జిల్లాలకు పోవాలని వంశధార అధికారులపై కలెక్టర్ ధనుంజయరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జల వనరుల, వ్యవసాయ శాఖల అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్..లష్కర్లను వంశధార ప్రాజెక్టుకు సంబంధించి ఎందుకు నియమించలేదని అధికారులపై మండిపడ్డారు. సాగునీ రందించడంలో ఎటువంటి లోపాలు జరిగినా చర్యలు తప్పవని హెచ్చరించారు. గతేడాదికి సంబంధించి లష్కర్ల వేతనాలు ఇవ్వకపోవటం వల్ల ఈ ఏడాది నియమించలేదని వంశధార అధికార్లు చెప్పగా కథలు చెప్పొద్దని ఒక్కసారిగా కలెక్టర్ ఆగ్రహించారు. గతేడాది బిల్లు దస్త్రాలను ఇప్పుడు పంపితే.. ఈ ఏడాదికి ఎప్పుడు చెల్లిస్తామని నిప్పులు చెరిగారు. గతే డాదికి సంబంధించి లష్కర్ల వేతనాలకు ప్రత్యేక నిధులు మంజూరు చేశానన్నారు. తక్షణమే లష్కర్లను నియమించాలని అధికారు లకు ఆదేశించారు.

● ప్రతీ ఎకరానికి సాగునీరు లక్ష్యం

జిల్లాలో పుష్కలంగా ఉన్న నీటి వనరులను వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రతీ ఎకరానికి సాగునీరందించటమే లక్ష్యమని, ఇందుకు పూర్తి బాధ్యత నీటి పారుదల శాఖ అధికారులదేనన్నారు. తోటపల్లి ద్వారా రబీ పంటకు నీరందిస్తున్నట్లు చెప్పారు. ఈ ఏడాది జిల్లాలో 65 వేల హెక్టార్లకు రబీ పంటకు నీరందించేందుకు చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఈ విషయంపై వ్యవసాయ శాఖాధికారులు రైతులకు అవగాహన కల్పించాలని చెప్పారు. వరదలతో ఎక్కడైనా గండ్లు పడితే తక్షణమే యంత్రాల ద్వారా పూడ్చి నీరందించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ఈ ఏడాది 18 వేల పంటకుంటల ఏర్పాటుకు లక్ష్యంగా నిర్ణయించామని, వీటిని పూర్తిచేయాలని ఆదేశించారు. ఎన్‌టీఆర్ జలసిరి పథకం ద్వారా బోర్లు నిర్మాణం వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. వ్యవసాయ శాఖ ద్వారా నీటి ఇంజన్లు రైతులకు అందించి సాగునీటికి ఇబ్బంది లేకుండా చూడాలన్నారు.

● సకాలంలో పనులు పూర్తి చేయాలి

సాగునీటి కాలువల మరమ్మతులు, నిర్వహణ పనులు సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రతిపాదనలు పంపడం ఆలస్యం కావడంతో పనులు కూడా జాప్యం జరిగి, రైతాంగానికి పూర్తి స్థాయిలో నీరందించలేకపోతున్నామని చెప్పారు. ఈ ఏడాదికి సంబంధించి ముందుగానే పనులు గుర్తించి జనవరి నాటికి ప్రతిపాద నలు పంపాలని, వాటిని ఆమోదించిన వెంటనే పనులు ప్రారంభించి ఏప్రిల్, మే నెలాఖరునాటికి పూర్తి చేయాలన్నారు. పనుల్లో నాణ్యత లోపిస్తే చర్యలు తీవ్రంగా ఉంటాయని అధికారులను హెచ్చరించారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ జేడీ జి.రామారావు, ఆత్మ పీడీ ప్రమీల, ఉప సంచాలకులు కె.శ్రీధర్, జల వనరుల శాఖ ఈఈ బి.రవీంద్ర, వంశధార ఈఈలు కె.శ్రీహరి, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.




సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ధనుంజయరెడ్డి, హాజరైన జలవనరులు, వ్యవసాయ శాఖల అధికారులు

దాడులు చేసినవారిపై తీవ్ర చర్యలు

సాగునీరు మళ్లించేందుకు కొందరు రైతులు అధికారులపై దాడులు చేసిన విషయం తన దృష్టికి వచ్చిందని, వారిపై చర్యలు తప్పవన్నారు. ఆ పరిస్థితి ఎక్కడైనా ఎదురైతే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. పోలీసుల ద్వారా కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. వ్యవసాయ రంగంలో జిల్లా ఉన్నత స్థానానికి చేరేవిధంగా ప్రతీఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. జలవనరులు, వ్యవసాయ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. వరదలతో నష్టపోతే రైతులకు రాయితీపై విత్తనాలు అందించాలని చెప్పారు. ఎరువులను ముందుగానే రైతులకు అందించేవిధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.



కౌన్సెలింగ్ హాల్‌లో కిక్కిరిసిన ఉపాధ్యాయులు

తుది అంకానికి టీచర్ల బదిలీలు

- ● సుదీర్ఘంగా కొనసాగిన ప్రక్రియ
- ● నేటితో పూర్తయ్యే అవకాశం

(శ్రీకాకుళం సిటీ)

ఉపాధ్యాయుల బదిలీల కౌన్సెలింగ్ తుది అంకానికి చేరుకుంది. బుధవారం ఉదయం నుంచి రాత్రి వరకు 1200 మంది సెకండరీగ్రేడ్ ఉపాధ్యాయుల బదిలీల ప్రక్రియను పూర్తిచేశారు. గతనెల 22న ప్రారంభమైన కౌన్సెలింగ్ వివిధ రకాల పరిణామాల నడుమ సుదీర్ఘంగా కొనసాగుతోంది. గురువారంతో పూర్తయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. మధ్య మధ్యలో కొన్ని ఇబ్బందులు ఎదురైనా బదిలీల ప్రక్రియను విజయవంతంగా నిర్వహించడంలో జిల్లావిద్యాశాఖ చురుగ్గా వ్యవహరించింది. ఇప్పటికే స్కూల్ అసిస్టెంట్లు, గ్రేడ్-2 హెచ్ఎంలు, అడ్‌హాక్ హెచ్ఎంలు, పీడీలు, పీఈటీలు, గ్రేడ్-1 భాషాపండితులు పోస్టుల స్థానాలకు బదిలీలు పూర్తికాగా సెకండరీగ్రేడ్ ఉపాధ్యాయుల్లో మరో 1200మందికి బదిలీలు నిర్వహించాల్సి ఉంది. వీరికి గురువారంతో పూర్తిచేయాలని అధికారులు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు.

● నేటి బదిలీలు ఇలా...

ఇదిలా ఉండగా బుధవారం రాత్రికి 2100 మంది ఎస్జీటీల బదిలీలు పూర్తయ్యాయి. గురువారం 2101 నుంచి 3293 వరకు కౌన్సెలింగ్ నిర్వహించేందుకు జిల్లా విద్యాశాఖ ఏర్పాట్లు చేస్తోంది. దీంతో మొత్తం ఉపాధ్యాయ బదిలీల ప్రక్రియ పూర్తికానుంది. ఈ సందర్భంగా డీఈవో డా.ఆబోతుల ప్రభాకరరావు 'ఆంధ్రజ్యోతి'తో మాట్లాడుతూ సెకండరీగ్రేడ్ ఉపాధ్యాయుల బదిలీలు గురువారంతో పూర్తవుతాయన్నారు.



బదిలీ ఉత్తర్వులపై ఉపాధ్యాయుల సంతకాలు

సాంకేతిక సమస్యలు ఎదురుకాకపోతే ముందుగానే పూర్తి చేసి ఉండేవారమని వివరించారు.

● భాషాపండితులు

నేటిలోగా అభ్యంతరాలు చెప్పవచ్చు

జిల్లాలోని అన్ని ప్రభుత్వ, జిల్లాపరిషత్ యాజమాన్యాల పాఠశాలల్లో అర్హత కలిగిన భాషాపండితులకు స్కూల్ అసిస్టెంట్ కేటగిరీలో పదోన్నతికి సీనియారిటీ జాబితా జిల్లా విద్యాశాఖాధికారి వెబ్‌సైట్‌లో పొందుపరిచినట్టు డీఈవో ఎ.ప్రభాకరరావు బుధవారం రాత్రి తెలిపారు. సీనియారిటీ జాబితాలో అభ్యంతరాలు ఉంటే గురువారం సాయంత్రం 5 గంటల్లోగా డీఈవో కార్యాలయానికి తెలియజేయాలని ఆయన సూచించారు.

అంతర్జాతీయ కరాటే పోటీల్లో జిల్లాకు స్వర్ణాలు

● సాధించిన కోటబొమ్మాళి కుర్రాళ్లు

కోటబొమ్మాళి : కోల్‌కతాలోని నేతాజీ ఇండోర్ స్టేడియంలో జూలై 29, 30 తేదీల్లో నిర్వహించిన మూడో అంతర్జాతీయ కరాటే చాంపియన్‌షిప్ పోటీల్లో కోటబొమ్మాళి విద్యుత్‌నగర్‌కు చెందిన సామ గౌతమ్‌కుమార్ 60 కేజీల విభాగంలో, సరియాపల్లి గ్రామానికి చెందిన పాల సాయిరాం 55 కేజీల విభాగంలో బంగారు పతకాలు సాధించారు. కరాటేలో జిల్లాకు బంగారు పతకాల దక్కడం తొలిసారి కావడం విశేషం. ఈ చాంపియన్‌షిప్‌లో శ్రీలంక, బంగ్లాదేశ్, ఇరాన్, ఇరాక్, మలేషియా, చైనా, నేపాల్ దేశాల క్రీడాకారులు తలపడ్డారు. ఏపీ నుంచి పదిమంది పాల్గొనగా శ్రీకాకుళం జిల్లా నుంచి వీరిద్దరే ఎంపిక కావడం గమనార్హం. నవంబర్‌లో శ్రీలంకలో జరగనున్న అంతర్జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనేందుకు కూడా వీరిద్దరు ఎంపికయ్యారు. వీరు హైదరాబాద్‌కు చెందిన కేశవ సోటోకాన్ అకాడమీలో శిక్షణ పొందారు. వీరు బంగారు పతకాలు సాధించడంపై కోచ్ కేశవగౌడ్, సీనియర్ కరాటే మాస్టర్ పూర్ణచందర్, నరేష్, నవీన్ టెక్కలి డివిజన్ సీఐటీయూ కన్వీనర్ హెచ్.ఈశ్వరరావు, టెలికాం జేటీవో టి.హేమసుందర్ కుమార్, తల్లిదండ్రులు సామ సంజీవరావు, అరుణ, పాల నారాయణరావు, లక్ష్మి హర్షం వ్యక్తం చేశారు. వీరికి దుశ్శాలువాలు కప్పి అభినందించారు. ఇటువంటి క్రీడాకారులకు ప్రభుత్వ ప్రోత్సాహకం కూడా లభిస్తే దేశ ఖ్యాతిని అంతర్జాతీయ స్థాయిలో ఇనుమడింపజేయగలరని వారు అభిప్రాయపడ్డారు.




బంగారు పతకాలతో గౌతమ్, సాయిబాబా

రాపాక కార్యదర్శి తల్లి మృతికి సంతాపం

పొందూరు: మండలం రాపాక పంచాయతీ కార్యదర్శి తమ్మినేని రమణ తల్లి తమ్మినేని సీతారామమ్మ మృతి పట్ల పలువురు సంతాపం వ్యక్తం చేశారు. స్వగ్రామం కావలిలో అంత్యక్రియలు నిర్వహించారు. ఆమె మృతి పట్ల జడ్పీటీసీ సభ్యుడు శ్రీరామునాయుడు, పీఏసీఎస్ అధ్యక్షుడు కూన సత్యనారాయణ, టీడీపీ మండల అధ్యక్షుడు జిహెచ్ రామ్మోహన్, ఏఎంసీ అధ్యక్షుడు అన్నెపు రాము, జిల్లా కార్యదర్శుల సంఘం ప్రధాన కార్యదర్శి మూల భాస్కర్, పండల కార్యదర్శుల సంఘం అధ్యక్ష కార్యదర్శులు కె.మోహన్‌బాబు, జగదీష్, కార్యదర్శులు రాపాక సర్పంచ్ నాయకులు సంతాపం వ్యక్తం చేశారు.

ఏం ఆలోచన గురూ..

● వృథాగా ఉన్న పాఠశాల భవనాలు గ్రంథాలయాలుగా వినియోగంలోకి..
● ఎంఈవో వినూత్న ఆలోచన ● ప్రజాప్రతినిధులతో సంప్రదింపులు


ప్రారంభానికి ముందుగానే మూతపడిన చెవ్వాకులపేట పాఠశాల భవనం

ఆమదాలవలస రూరల్: ఒక వినూత్న ఆలోచనతో నిరుపయోగంగా ఉన్న పాఠశాల భవన నిర్మాణాలు వినియోగంలోకి వస్తున్నాయి. వృథాగా ఉన్న భవన నిర్మాణాలు గ్రంథాలయాలుగా రూపుదిద్దుకోబోతున్నాయి. విద్యార్థుల హాజరు తక్కువగా ఉన్న పాఠశాలలను పక్క గ్రామాలకు తరలిస్తూ విలీనం చేయడంతో అక్కడ గతంలో నిర్మించిన భవనాలు వృథాగా పడిఉంటున్నాయి. ఈ పాఠశాల భవనాలను వినియోగంలోకి తేవాలని ఎంఈవో బి.చంద్ర శేఖర్ వినూత్న ఆలోచన చేశారు. ఈ భవనాలను గ్రంథాలయాలుగా రూపు దిద్దబోతున్నారు. మండలం, పట్టణంలో 101 ప్రభుత్వ పాఠశాలలున్నాయి. వాటిలో శ్రీహరిపురం, ఆనందపురం, దండేంవలస, కె.కుమ్మరిపేట, చెవ్వాకులపేట, దూసి ఆర్ఎస్, రాధా కృష్ణపురం, నారిపేట, సువ్వారిపేట గ్రామాల్లో కొన్ని పాఠశాల భవనాలు నిరుపయోగంగానే దర్శనమిస్తున్నాయి. వీటితో పాటు కె.కంచరాపు వానిపేట సీపాన చంద్రయ్యపేటలో, టి.కంచ రాపు వానిపేట తమ్మయ్యపేటలో, కట్యాచార్యుల పేట, ఈసర్లపేట పాఠశాలలు మూసివేయడంతో పాఠశాల భవనాలు వృథాగానే ఉన్నాయి. ఈ భవనాలు వినియోగంలోకి తీసుకురావాలనే ధృడ నిశ్చయంతో ఎంఈవో బి.చంద్రశేఖర్ ప్రజా ప్రతినిధులతో సంప్రదింపు జరుపుతున్నారు. ఈ భవనాలను గ్రంథాలయాలుగా తీర్చిదిద్దాలనే నూతన ఆలోచన చేస్తున్నారు. ఉత్సాహం ఉన్న దాతల సహాయంతో పత్రికలు, ప్రసిద్ధి చెందిన పుస్తకాలు, పోటీ పరీక్షలకు సరిపడ మెటీరియల్ ఏర్పాటు చేయాలని సంకల్పించారు. దీంతో గ్రామాల్లో పేద విద్యార్థులు.. పోటీ పరీక్షలకు సన్నద్ధం కావచ్చని ఆయన ఉద్దేశ్యం. ప్రజాప్రతినిధుల అభీష్టం మేరకు పక్కా ప్రణాళికలు తయారు చేయడం హర్షనీయం.


రాధాకృష్ణపురంలో పాఠశాల భవనం

ప్రజాప్రతినిధుల అనుమతితో..



గ్రామాల్లో నిరుపయోగంగా ఉన్న పాఠశాల భవనాలను గ్రంథాలయాలుగా మార్చేందుకు ప్రయత్నిస్తున్నా. ప్రజాప్రతినిధులతో సంప్రదించి వారి అనుమతితో వినియోగంలోకి తీసుకువస్తాం.
- బి.చంద్రశేఖర్, ఎంఈవో, ఆమదాలవలస

తాగునీటి సమస్యలు అధిగమిస్తాం

● మున్సిపల్ చైర్‌పర్సన్ గీత


చేతి పంపును ప్రారంభించి నీటి అందిస్తున్న చైర్‌పర్సన్

ఆమదాలవలస: పురపాలక సంఘ పరిధిలో తాగునీటి సమస్యను అధిగమించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని మున్సిపల్ చైర్‌పర్సన్ తమ్మినేని గీత అన్నారు. పట్టణంలోని 5వ వార్డు సొట్టవానిపేట గ్రామంలో ఎస్‌డీఆర్ఎఫ్ నిధులు రూ.0.85 లక్షలతో నిర్మించిన చేతి బోరును ఆమె బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వార్డుల్లో ఇప్పటికే ట్యాంకర్ల ద్వారా నీటి అందిస్తున్నామన్నారు. తాగు నీటి ఎద్దడి శాశ్వత పరిష్కారదిశగా చేతి బోర్లను కూడా మంజూరు చేస్తున్నామని తెలిపారు. తాగునీరు అందని వార్డులకు తాగునీరు అందించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నామని చెప్పారు. ప్రభుత్వ విప్ కూన రవికుమార్ చొరవతో పట్టణంలో 2,300 ఇళ్లు మంజూరయ్యాయని తెలిపారు. టీడీపీ పేదల సంక్షేమానికి పాటు పడుతోందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బి.రాము, జన్మభూమి కమిటీ సభ్యులు తమ్మినేని విద్యాసాగర్, కౌన్సిలర్ చెంచల భారతి, ఏఈ డీబీ శ్రీనివాసరావు, తంగి గురయ్య, ఎల్ గణేష్, పి.అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

ముర్రుపాలు బిడ్డకు అమృతం

● అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు


తల్లిపాల వారోత్సవాలు నిర్వహిస్తున్న దృశ్యం

రొట్టవలస (సరుబుజ్జిలి): పుట్టిన వెంటనే బిడ్డకు ఇచ్చే ముర్రుపాలు అమృతం వంటివని ఐసీడీఎస్ రొట్టవలస సెక్టార్ సూపర్‌వైజర్ ఎం.రత్నాంజలి అన్నారు. మండలంలోని రొట్టవలస అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం తల్లిపాలు వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ మాట్లాడుతూ తల్లి పాలు పడితేనే శిశువులో ఆరోగ్యవంతమైన పెరుగుదలను చూడగలమని ఆమె అన్నారు. గర్భిణులు మంచి పోషక విలువలతో కూడిన ఆహార పదార్థాలు తీసుకుంటే పుట్టబోయే బిడ్డ కూడా ఆరోగ్యంగా ఉంటుందన్నారు. హెల్త్ సూపర్‌వైజర్ ఎల్.లలిత మాట్లాడుతూ గర్భిణులు 12వారాల నుంచి క్రమం తప్పకుండా టీకాలు వేయించుకోవాలన్నారు. ప్రభుత్వం అందజేస్తున్న ఐరిన్ పోలిక్, కాల్షియం మాత్రలు విధిగా వాడాలన్నారు. ప్రసూతి సమయంలో ప్రభుత్వ ఆసుపత్రిలో డెలివరీ జరిగేందుకు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఏఎన్ఎం టి.ధనలక్ష్మి అంగన్‌వాడీ కార్య కర్తలు రమణమ్మ, సునంద, విశాలాక్షి, సుజాత, నీలవేని, పాఠశాల హెచ్ఎం జనార్ధనరావు పాల్గొన్నారు.

విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ప్రారంభం


ట్రాన్స్‌ఫార్మర్ పనులు ప్రారంభిస్తున్న ఎస్ఈ సత్యనారాయణ

ఆమదాలవలస: పురపాలక సంఘం పరిధి బొడ్డేపల్లిపేట వద్ద ఉన్న 33కేవీ సబ్‌స్టేషన్‌లో 5కేవీ ట్రాన్స్‌ఫార్మర్‌ను ట్రాన్స్‌కో ఎస్ఈ జి.సత్యనారాయణ ప్రారంభించారు. ఈ సబ్‌స్టేషన్‌లో 3.5కేవీ ట్రాన్స్‌ఫార్మర్‌తో తరచూ విద్యుత్ సమస్యలు తలెత్తడంతో అధికారులు కొత్తదాన్ని అమర్చారు. గడిచిన రెండు రోజులుగా ఆమదాలవలస పట్టణానికి పగటిపూట విద్యుత్ సరఫరా నిలుపుదల చేసిన అధికారులు బుధవారం సాయంత్రం నుంచి పూర్తిస్థాయిలో విద్యుత్‌ను పునరుద్ధరించారు.

గోకర్ణపల్లి డీలర్‌గా శారద పునర్నియామకం

పొందూరు: మండలంలో గోకర్ణపల్లి రేషన్‌డీలర్‌గా సీపాన శారదను పునర్నియమించారు. గతంలో వ్యక్తిగత, రాజకీయ కారణాల వల్ల రెండు సంవత్సరాలు డీలర్ బాధ్యతలనుంచి వైదొలిగారు. మరలా డీలర్‌గా నియమించాలంటూ ఆమె దరఖాస్తు చేసుకున్నారు. ఈమేరకు ఆమెను డీలర్‌గా నియమిస్తూ తిరిగి ఉత్తర్వులు ఇచ్చారు.

లక్ష్ముడిపేటలో సత్యసాయి ప్రశాంతి మందిరం



మందిరాన్ని ప్రారంభిస్తున్న సత్యసాయి భక్తులు, కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్‌పర్సన్ గీత, కమిషనర్ రాము

ఆమదాలవలస: పురపాలక సంఘ పరిధి 22వ వార్డు లక్ష్ముడిపేట గ్రామంలో పీవీఎస్ సూర్యనాయణ దంపతులచే నిర్మించిన సత్యసాయి ప్రశాంతి మందిరం (సాయి ధ్యాన సదన్)ను బుధవారం మున్సిపల్ చైర్‌పర్సన్ తమ్మినేని గీత ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సత్యసాయి కీర్తనలు, ప్రవచనాలు భక్తులను ఆధ్యాత్మిక చింతన కలిగిస్తాయన్నారు. సమాజానికి మంచి చేయాలన్న సంకల్పంతోనే సత్యసాయి దీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం సత్యసాయి భక్తులు ఆధ్వర్యంలో అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో తమ్మినేని విద్యాసాగర్ కౌన్సిలర్ దుంపల చిరంజీవిరావు, డాక్టర్ పి.తాతయ్య, బగాది సుందరావు, ఎం.రవీంద్ర బాబు, వీటీ చౌదరి, సీహెచ్ అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

‘రైతు సేవలో రెవెన్యూ’లో 10,982 వినతులు

● టెక్కలి ఆర్డీవో వేంకటేశ్వరరావు

శ్రీముఖలింగం (జలుమూరు): టెక్కలి డివిజనులో ఇంతవరకు నిర్వహించిన రైతు సేవలో రెవెన్యూ సదస్సుల్లో 10,982 వినతులు వచ్చినట్లు టెక్కలి ఆర్డీవో ఎం.వేంకటేశ్వరరావు తెలిపారు. శ్రీముఖలింగంలో బుధవారం కలసిన విలేకర్లతో మాట్లాడుతూ డివిజన్‌లో ఇప్పటివరకు ఆయా మండలాల్లో 140 సదస్సులు ఏర్పాటుచేసి రైతు సమస్యలపై వినతులు స్వీకరించినట్లు ఆయన తెలిపారు. అయితే రైతులు సదస్సులకు 20 నుంచి 30 శాతం మాత్రమే హాజరవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. దీంతో రైతుల సమస్యలు పూర్తిస్థాయిలో పరిష్కారానికి నోచుకోవడం లేదని ఆయన తెలిపరు. సదస్సుల్లో వచ్చిన వినతులపై జాయింట్ కలెక్టర్ ప్రతీవారం సమీక్ష జరిపి సమస్యలు పరిష్కరిస్తున్నట్లు ఆయన చెప్పారు. రైతుల సమస్యలు పూర్తిస్థాయిలో పరిష్కారం కానందున మరలా రైతు సేవలో రెవెన్యూ సదస్సులు పొడిగించడానికి జిల్లా అధికారులు యోచిస్తున్నట్లు ఆయన తెలిపారు. డివిజన్‌లో నందిగాం, టెక్కలి మండలాల్లో సమస్యలపై హెచ్చుగా అర్జీలు వచ్చాయని ఆయన తెలిపారు. కవిటి, సోంపేట మండలాల నుంచి అతి తక్కువగా అర్జీలు అందినట్లు ఆయన వివరించారు. రైతు సేవలో రెవెన్యూలో వచ్చిన సమస్యలు అర్జీలు ఉచితంగా మీసేవలో పొందుపర్చి పరిష్కరిస్తున్నట్లు ఆయన తెలిపారు. రైతుసేవలో రెవెన్యూలో వచ్చిన దరఖాస్తులకు ఎటువంటి రుసుము లేకుండా ఉచితంగా దరఖాస్తులు పరిష్కరిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇప్పటివరకు మీసేవలో వచ్చిన దరఖాస్తులు 610 పెండింగ్ ఉన్నట్లు ఆయన తెలిపారు. ప్రస్తుతం ఆన్‌లైన్‌లో నమోదైన రైతులు వన్‌బీలను శతశాతం రైతులకు పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు. భూమిశిస్తు బకాయిలు డివిజనులో ఈఏడాది 10 కోట్లు రూపాయలు బకాయి ఉండగా రూ.2.40 కోట్లు మాత్రమే వసూలు జరిగినట్లు ఆయన తెలిపారు.

సరుగుడు రైతులకు న్యాయం చేయండి

పొలాకి: అంపలాం పంచాయతీ రేవులంపలాం గ్రామపరిధిలో ఉన్న భూములను సర్వే చేయించి, సరుగుడు తోటలు వేసిన మత్స్యకార రైతులకు న్యాయం చేయాలని అటవీ శాఖాధికారి సంజీవ్ కుమార్‌కు తహసీల్దార్ జెన్ని రామారావు సూచించారు. అటవీ శాఖాధికారులు తాము నాటిన సరుగుడు మొక్కలను తొలగిస్తున్నారని తహసీల్దార్ జెన్ని రామారావుకు రైతులంతా కలిసి బుధవారం వినతి పత్రం సమర్పించారు. గత 16 సంవత్సరాలుగా సరుగుడు మొక్కలు నాటుకుని జీవనం సాగిస్తున్న మత్స్యకారులతో అటవీ శాఖాధికారులు వివాదాలు పెట్టుకోవడం సరికాదన్నారు.

అనుమానితులను అప్పగించండి

● దేహశుద్ధి చేయవద్దు ● పోలాకి పోలీసుల పిలుపు

పోలాకి: సాగర తీర గ్రామాల్లో అనుమానితుల జాడ కనిపిస్తే తమకు అప్పగించాలి కాని దేహశుద్ధి చేయకూడదని పోలాకి పోలీసులు కోరారు. స్థానిక పోలీస్ ఠాణా కార్యాలయంలో హెచ్‌సీ ధర్మారావు బుధవారం మాట్లాడుతూ గ్రామాల్లో అనుమానితులు తారసపడితే తొలుత పోలీసులకు ఫిర్యాదు చేయాలన్నారు. ప్రజలకు దేహశుద్ధి చేసే అధికారం లేదన్నారు. మండలంలోని దొంగల బెడద అధికంగా ఉందని పిచ్చివాళ్లను దొంగలుగా భావించి దేహశుద్ధి చేయడం భావ్యం కాదన్నారు. గుప్పెడుపేట, బెలమర పాలవలస రాళ్లపాడు, పోలాకి, గంగివలస, చెల్లాయివలస, జోగంపేట, ఒడిపాడు, గుల్లవానిపేట, రాజారాంపురం తదితర గ్రామాల్లో దొంగలు సంచరిస్తున్నట్లు ప్రచారం జరగడంతో పోలీసు బలగాలను గ్రామాల్లో మోహరించామని తెలిపారు. దేహశుద్ధి చేసి స్టేషన్‌కు అప్పగిస్తే వారి నుంచి ఫిర్యాదులు స్వీకరించబోమన్నారు.

విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

కొత్తరౌతుపేట(లావేరు) : కొత్తరౌతుపేట ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు బుధవారం నోట్ పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. హైదరాబాద్‌కు చెందిన వసుధా ఫౌండేషన్ సంస్థ చైర్మన్ ఎం.వెంకటరామరాజు సౌజన్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం ఎంవీ రమణమూర్తి, ఉపాధ్యాయులు మాధురి, సీతారాములు పాల్గొన్నారు.


పుస్తకాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించండి


సమావేశంలో మాట్లాడుతున్న రవికుమార్

జి.సిగడాం: రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించాలని ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ కుమరాపు రవికుమార్ అన్నారు. బుధవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వర్షాకాలం దృష్ట్యా గ్రామాల్లో వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టాలన్నారు. వైద్యసిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి ఆరోగ్యస్థితిగతులపై ఆరా తీయాలని సూచించారు. ఆసుపత్రిలో పూర్తిస్థాయిలో మందులు ఉండేలా చూడాలన్నారు. ఆసుపత్రుల్లో మౌలిక వసతుల కల్పనకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. పాడైన పరికరాలను త్వరితగతిన మరమ్మతులు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో పొందూరు క్లస్టర్ వైద్యాధికారి ముంజేటి కోటేశ్వరరావు, వైద్యాధికారులు జి.సుజాత, గౌతమీ ప్రియాంక, సూపర్‌వైజర్ త్రినాథరావు, నాయని సింహాచలం, బి.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

కొట్లాటలో ఏడుగురికి గాయాలు

పైడాయవలస(లావేరు) : పైడాయవలసలో మంగళవారం రాత్రి నిర్వహించిన గ్రామదేవత ఉత్సవాల్లో ఇరువర్గాల మధ్య ఘర్షణ జరిగింది. ఇది కొట్లాటకు దారితీయడంతో ఏడుగురుకి గాయాలయ్యాయి. పీరుకట్ల లక్ష్మునాయుడు, పీరుకట్ల వనతేజ, పిన్నింటి రాము, సత్యవతి, ప్రత్యర్థి వర్గానికి చెందిన పీరుకట్ల శ్రీనివాసరావు, ఎస్.గొల్లారావు, వి.చిన్నప్పుడులకు గాయాలయ్యాయి. వీరందరూ శ్రీకాకుళం రిమ్స్‌లో చికిత్స పొందుతున్నారు. ఇరువర్గాలు ఇచ్చిన ఫిర్యాదుల మేరకు లావేరు ఎస్‌ఐ సీహెచ్ రామారావు కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నారు.

ఆగని ఇసుక దందా

ఎచ్చెర్ల: మండలంలో నాగావళి నదీ పరివాహక గ్రామాలైన తమ్మినాయుడుపేట, పొన్నాడ, బొంతలకోడూరు వద్ద ఇసుకను ఇష్టానుసారంగా తవ్వేస్తున్నారు. కొంతమంది సిండికేట్లు ఆ ఇసుకను విశాఖపట్నానికి పంపిస్తున్నారు. చిలకపాలెం టోల్‌ప్లాజాకు సమీపంలో చెక్‌పోస్టు ఏర్పాటుచేసినా ఇసుక అక్రమ రవాణా మాత్రం జోరుగానే సాగుతోంది. ఇదిలా ఉండగా కింతలి మిల్లు జంక్షన్‌కు సమీపంలో విజిలెన్స్, రెవెన్యూ అధికారులు 500 క్యూబిక్ మీటర్ల ఇసుకను మంగళవారం సీజ్ చేశారు. ఇందులో 240 క్యూబిక్ మీటర్లను తీర ప్రాంతాల్లో ఇళ్ల నిర్మాణానికి హౌసింగ్ శాఖ ఆధ్వర్యంలో తరలించారు. మిగిలిన ఇసుకలో కొంతమేర రాత్రికి రాత్రే ఇసుకాసురాలు ఎత్తుకుపోయారు. అయితే నిఘా కొరవడంతోనే ఇసుక వ్యాపారం అడ్డుఅదుపూ లేకుండా పోయిందన్న ఆరోపణలు ఉన్నాయి. దీనిపై తహసీల్దార్ కిమిడి రామ్మోహనరావును 'ఆంధ్రజ్యోతి' అడగ్గా.. ఇసుక అక్రమ రవాణాపై నిఘా వేశామని ఆయన తెలిపారు. ఇసుక అక్రమ తరలింపును అడ్డుకునేందుకు వీఆర్వోలకు బాధ్యత అప్పగించాం. ఇసుక నిల్వలు కనిపిస్తే సీజ్ చేసి ప్రభుత్వ అవసరాలకు వినియోగిస్తున్నాం.

ఇస్నిప్ ప్రాజెక్ట్ ఉద్యోగాలకు ఆన్‌లైన్ టెస్ట్

చిలకపాలెం(ఎచ్చెర్ల): ఐసీడీఎస్ పరిధిలో ఇస్నిప్ ప్రాజెక్ట్‌లో ఉద్యోగాల భర్తీ కోసం బుధవారం శివానీ ఇంజినీరింగ్ కళాశాల (చిలకపాలెం)లో ఆన్‌లైన్ టెస్ట్ నిర్వహించారు. కోఆర్డినేటర్ పోస్టుకు 31 మంది, అసిస్టెంట్ కోఆర్డినేటర్ పోస్టుకు ఏడుగురు హాజరయ్యారు.

బూత్ కమిటీలతో టీడీపీ బలోపేతం

ఎచ్చెర్ల: బూత్‌కమిటీ సభ్యత్వాలతో టీడీపీ బలోపేతమవుతుందని ఎంపీపీ బీవీ రమణారెడ్డి అన్నారు. బూత్‌కమిటీ కన్వీనర్, సభ్యులతో కూడిన జాబితాలను బుధవారం ఎంపీపీకి పలువురు అందజేశారు. సర్పంచ్‌లు నక్క లక్ష్మణరావు, అల్లుపల్లి రాంబాబు, వారది ఎర్రయ్య, పార్టీ నేతలు గోపిన నాగేంద్రకుమార్‌బాబు, మజ్జి విజయ్‌కుమార్ పాల్గొన్నారు.


బూత్ కమిటీ జాబితాలను అందజేస్తున్న పార్టీ నేతలు

తోటపల్లి పిల్ల కాలువ, చెరువులకు..

జలకళ



తోటపల్లి కాలువ ఇలా.., నిండుగా కొండములగాం చెరువు

రణస్థలం : 'తోటపల్లి' పిల్ల కాలువలు జలకళతో ఉట్టిపడుతున్నాయి. చెరువులు నిండు కుండల్లా దర్శనమిస్తుండడంతో అన్నదాతలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. తోటపల్లి కాలువ నుంచి గత నాలుగు రోజులుగా నీరు వస్తుండగా, దీనిని చెరువులకు కూడా అనుసంధానం చేశారు. దీంతో వేలుపురాయి, కొండములగాం, సంచాం, కమ్మసిగడాం, దేవరాపల్లి, వల్లభరావుపేట, దేరసాం, పాతర్లపల్లి, కోటపాలెం తదితర చెరువులు కళకళలాడుతున్నాయి. వరిసాగు చేపట్టే.. రైతులు ఇప్పటివరకూ ఆకాశం వైపు ఆశగా చూసేవారు. వర్షం కోసం నిరీక్షించేవారు. అయితే ప్రస్తుతం పరిస్థితి మారింది. తోటపల్లి నీరు పరవళ్లు తొక్కడం, చెరువుల్లోకి చేరడంతో అన్నదాతలు ధైర్యంగా ఉన్నారు. ఈ ఏడాది పంటలకు ఇక ఢోకా లేదని ధీమా వ్యక్తం చేస్తున్నారు. వాస్తవంగా గత ఏడాది కూడా తోటపల్లి నీటితో చెరువులు పూర్తిస్థాయిలో నిండాయి. పంటలు పుష్కలంగా పండడంతో కొంత వరకు వలసలు తగ్గుముఖం పట్టాయని అన్నదాతలు తెలిపారు. జిల్లాలో రాజాం, సంతకవిటి, వంగర, జి.సిగడాం, రణస్థలం, లావేరు, రేగిడి మండలాల్లో 60 వేల ఎకరాలకు ప్రత్యక్షంగాను, మరికొన్ని వేల ఎకరాలకు పరోక్షంగాను తోటపల్లి సాగునీరు అందుతోంది. పిల్లకాలువల పనులు పూర్తయితే.. రైతులకు చేతినిండా పనిదొరుకుతుంది.

పిల్లకాలువలు పూర్తి కాలేదు



సంచాం పరిధిలో తోటపల్లి పిల్లకాలువ పనులు పూర్తి కాలేదు. దీంతో రైతులు కొంత అసంతృప్తితో ఉన్నారు. తోటపల్లి నీరు మిగతా చెరువులకు చేరిన తర్వాతే.. సంచాం చెరుతుంది. దీంతో ఇబ్బందులు తప్పడం లేదు.

- కె.రమణ, సంచాం

పుష్కలంగా నీరు



తోటపల్లి ద్వారా కొండములగాం చెరువుకు పుష్కలంగా నీరు వస్తుంది. ఈ ఏడాది వరి సాగుకు తిరుగులేదు. గత ఏడాది బాగా పంటలు పండాయి. భూగర్భజలాలు పెరగడంతో బోర్ల నుంచి కూడా నీరు వస్తుంది.

- దన్నాన స్వామినాయుడు, కొండములగాం

అర్హులందరికీ ఇళ్లు


సర్వే వివరాలను తహసీల్దార్‌కు అందజేస్తున్న ఏఈ

రణస్థలం : అర్హులందరికీ పీఎంఆర్‌వై గ్రామీణ ఇళ్లు మంజూరు చేయనున్నట్లు హౌసింగ్ ఈఈ జి.నారాయణరావు తెలిపారు. మంగళవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో విలేఖర్లతో ఆయన మాట్లాడారు. గ్రామాల్లో సర్వే చేపడుతున్నామని, ఇళ్లు లేనివారిని గుర్తించి గృహాలు మంజూరు చేస్తామని స్పష్టం చేశారు. ఇందుకోసం 3 సర్వే బృందాలు గ్రామాల్లో పర్యటిస్తున్నాయన్నారు. ఈ ప్రక్రియ రెండు వారాల పాటు జరుగుతుందని, సర్వే పూర్తి అయిన తరువాత రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి నివేదిస్తుందని తెలిపారు. ప్రతిఒక్కరూ ఈ సర్వేకు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కె.శ్రీరాములు, ఏఈ రమేష్, నాయుడు ఉన్నారు.


ఎచ్చెర్ల: పరిశీలిస్తున్న ఈఈ నారాయణ

లబ్ధిదారుల ఎంపికకు గ్రామ సభలు

ఎచ్చెర్ల: కొత్త ఇళ్ల మంజూరు, లబ్ధిదారుల ఎంపిక తదితర అంశాలను గ్రామసభల్లో చర్చిస్తున్నట్టు హౌసింగ్ ఈఈ జి.నారాయణ తెలిపారు. ఎంపీడీవో, తహసీల్దార్, ఐసీడీఎస్ అధికారులు 3 బృందాలుగా ఏర్పడి గ్రామ సభలు నిర్వహిస్తున్నట్టు చెప్పారు. ఈ నెల 2 నుంచి 10వ తేదీ వరకు ప్రక్రియ కొనసాగుతుందన్నారు. గతంలో నిర్వహించిన పల్స్ సర్వే ఆధారంగా ఇళ్లు లేని వారి జాబితా తయారైందని, ఈ విషయాన్ని గ్రామ సభల్లో చర్చించి లబ్ధిదారులను ఎంపిక చేస్తామని తెలిపారు. ఆ నివేదికను రాష్ట్ర ప్రభుత్వం ద్వారా కేంద్రానికి పంపనున్నట్టు చెప్పారు. ఏఈ అప్పలనాయుడు తదితరులు ఉన్నారు.


లాడ్జీని ప్రారంభిస్తున్న గొల్లపూడి

యువత వ్యాపారాల్లో రాణించాలి : గొల్లపూడి

రణస్థలం : యువత వ్యాపార రంగంలో రాణించాలని ప్రముఖ సినీ నటుడు, రచయిత గొల్లపూడి మారుతీరావు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని లాడ్జీ, హోటల్‌ను ఆయన ప్రారంభించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇటువంటి వసతిసౌకర్యం ఏర్పాటు చేయడం శుభ పరిణామమని అన్నారు. పోషకవిలువలతో కూడిన ఆహారం అందించాలని యాజమాన్యానికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్ని లక్ష్మణరావు, జగన్, తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తిగత మరుదొడ్ల సర్వేలను త్వరగా పూర్తిచేయండి

లావేరు : మండలంలోని 26 గ్రామ పంచాయతీల్లోనూ వ్యక్తిగత మరుగుదొడ్ల సర్వేలను త్వరితగతిన పూర్తి చేయాలని ఏపీవో ఎం.శ్రీనివాసనాయుడు కోరారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి సిబ్బందితో మాట్లాడారు. క్షేత్రసహాయకులు ఇంటింటా తిరిగి మరుగుదొడ్డు ఉన్నదీ లేనిది సర్వే చేయాలన్నారు. పంట సంజీవిని గుంతల పనులను చేపట్టాలని సూచించారు. వేతనదారుల సెల్‌నెంబర్లను ఆన్‌లైన్ చేయించాలన్నారు. గ్రామాల్లో ఉపాధి పనులపై సిబ్బంది శ్రద్ధ వహించాలన్నారు. కార్యక్రమంలో ఈసీ ఎస్.గౌరీకృష్ణ, సాంకేతిక సహాయకులు రమణమూర్తి, హైమావతి, గౌతమ్, రవికుమార్ పాల్గొన్నారు.


కొయ్యాంలో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

కొయ్యాంలో ర్యాలీ

కొయ్యాం(ఎచ్చెర్ల): తల్లిపాలు శ్రేష్టమంటూ కొయ్యాంలో అంగన్‌వాడీ కార్యకర్తలు బుధవారం ర్యాలీ నిర్వహించారు. అంగన్‌వాడీలు యోజనలక్ష్మి, సంతోషికుమారి, హైమావతి, విజయలక్ష్మి, డి.సీతాలక్ష్మి, ఉపాధ్యాయురాలు కల్పన తదితరులు పాల్గొన్నారు.

పెంట(జి.సిగడాం): ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సన్యాసమ్మ ఆధ్వర్యంలో పెంట గ్రామంలో తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. అంగన్‌వాడీలు విజయలక్ష్మి, మక్క రూపావతి, ప్రసన్న, ఏఎన్‌ఎం నాగమణి పాల్గొన్నారు.

గ్యాస్‌పై సబ్సిడీ ఎత్తివేయడం దారుణం

చిలకపాలెం(ఎచ్చెర్ల): వంటగ్యాస్‌పై కేంద్ర సర్కార్ సబ్సిడీ ఎత్తివేయడం దారుణమని సీఐటీయూ జిల్లా కార్యదర్శి డి.గోవిందరావు, డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు ఎన్‌వీ రమణ, పితేజేశ్వరరావు అన్నారు. ఈ మేరకు బుధవారం వారు చిలకపాలెంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం గ్యాస్ బండతో ర్యాలీ చేశారు. శ్యాంపిస్టన్స్, వరం పవర్ ప్లాంట్, నాగార్జున అగ్రికెమ్ నాయకులు ఎం.శ్యామ సుందరావు, పి.దుర్గాప్రసాద్, పి.భాస్కరరావు, రామప్పుడు, పి.చిన్నా, జె.బాలరాజు పాల్గొన్నారు.


ర్యాలీ నిర్వహిస్తున్న సీఐటీయూ నేతలు

'మీ ఇంటికి మీ రేషన్' ప్రారంభం

నరసన్నపేట: పట్టణంలో మీ ఇంటికి మీ రేషన్ కార్యక్రమాన్ని సివిల్ సప్లయ్ అధికారి పి.శ్రీనివాసరావు బుధవారం ప్రారంభించారు. రేషన్‌కార్డు కలిగి ఒక్కరే ఉన్న వృద్ధులకు నేరుగా సరుకులను ఇంటికి పంపిణీ చేయడమే మీ ఇంటికే.. మీ రేషన్ కార్యక్రమం ఉద్దేశమన్నారు. కార్యక్రమంలో జన్మభూమి కమిటీ సభ్యులు జామి వెంకట్రావు, పీస కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వృద్ధురాలికి రేషన్ పంపిణీ చేస్తున్న దృశ్యం



పేటలో పెరుగుతున్న ఆక్రమణలు

- స్టేట్‌బ్యాంకు ఎదురుగా అక్రమ నిర్మాణాలు
- పేదల పేరుతో పెద్దలే కీలక పాత్ర..




స్టేట్‌బ్యాంకుకు ఎదురుగా అక్రమ నిర్మాణాలు చేపడుతున్న దృశ్యం

నరసన్నపేట: పట్టణంలో ప్రభుత్వ స్థలాల్లో ఉన్న ఆక్రమణలు తొలగించాలని జిల్లా మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, ఎమ్మెల్యే బగ్గు రమణ మూర్తి ప్రకటించిన నాటి నుంచి పేటలో మరింత ఆక్రమణలు పెరుగుతూ ఉన్నాయి. గుట్టుచప్పుడు కాకుండా ప్రభుత్వ స్థలాల్లో బడ్డీలు ఏర్పాటు చేసుకుంటూ.. తర్వాత పెద్ద పెద్ద స్థలాలను ఆక్రమిస్తున్నారు. పట్టణంలో స్టేట్‌బ్యాంకు కార్యాలయం ముందు అక్రమ నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయి. పల్లిపేట జంక్షన్ నుంచి పోలీసు స్టేషన్ రోడ్డు వరకు గల ఎంపీడీవో కార్యాలయం ముందు సుమారు 20 బడ్డీలు ఇటీవల కాలంలో ఏర్పాడ్డాయి. ఈ బడ్డీలను పంచాయతీ కార్యాలయంలో పనిచేసే కొందరు ఉద్యోగులు ఏర్పాటు చేసి నెలవారీ అద్దెకు ఇచ్చినట్లు సమాచారం. స్టేట్‌బ్యాంకు రోడ్డులో రోడ్డును ఆక్రమించి నిర్మాణా లు చేపడుతున్నారు. మరొక వైపు బడ్డీలను ఏర్పాటు చేస్తున్నారు. ఇలా పట్టణంలో పలు ప్రాంతాల్లో పేదలు పేరుతో బడ్డీలు ఏర్పాటు చేసిన కొందరు పెద్దలు అద్దెలకు ఇచ్చినా.. అటు రెవెన్యూ, ఇటు పంచాయతీ అధికారులు పట్టించు కోవడం లేదు. మరి ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి, మంత్రి అచ్చెన్నాయుడు ఆదేశాలను బేఖాతరు చేస్తూ ఆక్రమణలు పెరుగుతున్నా.. పంచాయతీ, రెవెన్యూ అధికారులు పట్టించుకోకపోవడం గమనార్హం. ఈవిషయంపై ఈవో మధుసూదనరావు వద్ద ప్రస్తవించగా అక్రమ నిర్మాణాలు చేపడుతున్నట్లు తన దృష్టికి రాలేదని తెలిపారు.

'రైతు సేవలో రెవెన్యూ'లో 10,982 వినతులు

- 7వేల వినతులు సత్వర పరిష్కారం
- టెక్కలి ఆర్డీవో వేంకటేశ్వరరావు

శ్రీముఖలింగం (జలుమూరు): టెక్కలి డివిజనులో ఇంతవరకు నిర్వహించిన రైతు సేవలో రెవెన్యూ సదస్సుల్లో 10,982 వినతులు వచ్చినట్లు టెక్కలి ఆర్డీవో ఎం.వేంకటేశ్వరరావు తెలిపారు. శ్రీముఖలింగంలో బుధవారం కలసిన విలేకర్లతో మాట్లాడుతూ డివిజన్‌లో ఇప్పటివరకు ఆయా మండలాల్లో 140 సదస్సులు ఏర్పాటుచేసి రైతు సమస్యలపై వినతులు స్వీకరించినట్లు ఆయన తెలిపారు. అయితే రైతులు సదస్సులకు 20 నుంచి 30 శాతం మాత్రమే హాజరవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. దీంతో రైతుల సమస్యలు పూర్తిస్థాయిలో పరిష్కారానికి నోచుకోవడం లేదని ఆయన తెలిపరు. సదస్సుల్లో వచ్చిన వినతులపై జాయింట్ కలెక్టర్ ప్రతీవారం సమీక్ష జరిపి సమస్యలు పరిష్కరిస్తున్నట్లు ఆయన చెప్పారు. రైతుల సమస్యలు పూర్తిస్థాయిలో పరిష్కారం కానందున మరలా రైతు సేవలో రెవెన్యూ సదస్సులు పొడిగించడానికి జిల్లా అధికారులు యోచిస్తున్నట్లు ఆయన తెలిపారు. డివిజన్‌లో నందిగాం, టెక్కలి మండలాల్లో సమస్యలపై హెచ్చుగా అర్జీలు వచ్చాయని ఆయన తెలిపారు. కవిటి, సోంపేట మండలాల నుంచి అతి తక్కువగా అర్జీలు అందినట్లు ఆయన వివరించారు. రైతు సేవలో రెవెన్యూలో వచ్చిన సమస్యలు అర్జీలు ఉచితంగా మీసేవలో పొందుపర్చి పరిష్కరిస్తున్నట్లు ఆయన తెలిపారు. రైతుసేవలో రెవెన్యూలో వచ్చిన దరఖాస్తులకు ఎటువంటి రుసుము లేకుండా ఉచితంగా దరఖాస్తులు పరిష్కరిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇప్పటివరకు మీసేవలో వచ్చిన దరఖాస్తులు 610 పెండింగ్ ఉన్నట్లు ఆయన తెలిపారు. ప్రస్తుతం ఆన్‌లైన్‌లో నమోదైన రైతులు వన్‌బీలను శతశాతం రైతులకు పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు. భూమిశిస్తు బకాయిలు డివిజనులో ఈఏడాది 10 కోట్లు రూపాయలు బకాయి ఉండగా రూ.2.40 కోట్లు మాత్రమే వసూలు జరిగినట్లు ఆయన తెలిపారు. ప్రస్తుతం వరినాట్లు వేసే పనుల్లో రైతులు నిమగ్నమై ఉండడం వలన భూమి శిస్తు వసూళ్ల ప్రస్తుతానికి ముమ్మరంగా చేయడం లేదని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో తహసీల్దారు కె.ప్రవల్లికప్రియ, డెప్యూటి తహశీల్దారు నారాయణరావు పాల్గొన్నారు.



టీడీపీకి గుర్తింపు తీసుకురండి

మేజర్ పంచాయతీ నాలుగో వార్షికోత్సవం

నరసన్నపేట: టీడీపీ ప్రభుత్వ హయాంలో మేజర్ పంచాయతీలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి పార్టీకి మరింత గుర్తింపు తీసుకురావాలని మండల ప్రత్యేకాహ్వానితుడు శిమ్మ పాపినాయుడు అన్నారు. పంచాయతీ కార్యాలయంలో బుధవారం పంచాయతీ నాలుగో వార్షికోత్సవాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా గతేడాది చేపట్టి అభివృద్ధి కార్యక్రమాలను సర్పంచ్ చిట్టిబాబు వివరించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బైరి భాస్కరరావు, టీడీపీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు బెవర రాము, పార్టీ మండల అధ్యక్షుడు శిమ్మ చంద్రశేఖర్, పార్టీ పట్టణ అధ్యక్షుడు కింజరాపు రామారావు, ఎంపీటీసీల విప్ తాళా భక్తుల గోవిందరావు, జట్టు కళాసీ యూనియన్ అధ్యక్షుడు కింజరాపు ముసలినాయుడు, జన్మభూమి కమిటీ సభ్యులు పూతి రమణ, పలు గ్రామ సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.



వార్షికోత్సవాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

ఉన్నత విద్యకు తొలిమెట్టు ఇంటర్మీడియట్

- ఘనంగా ప్రెషర్స్ డే వేడుకలు

నరసన్నపేట: ఉన్నత విద్య అభ్యసనకు ఇంటర్మీడియట్ విద్యయే తొలిమెట్టు అని స్థానిక జ్ఞానజ్యోతి విద్యాసంస్థల సెక్రటరీ వరుదు కళ్యాణి అన్నారు. స్థానిక జగన్నాథ కల్యాణ మండపంలో బుధవారం ప్రెషర్స్‌డే వేడుకలను నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ గత 16 సంవత్సరాలుగా గ్రామీణ ప్రాంత విద్యార్థులకు కార్పొరేట్ స్థాయిలో విద్యను అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ గొండు రంగారావు, మేనేజ్‌మెంట్ సభ్యులు నేతింటి విజయ రమణయ్య, మత్స నిరంజన్, ఎస్.సౌభాగ్యం, జ్ఞానజ్యోతి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ చింతు కృష్ణారావు, ఏవోలు పి.భానుప్రకాష్, అప్పారావు, శంకరావు సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జ్ఞానజ్యోతి విద్యాసంస్థల సెక్రటరీ కళ్యాణి

దోబూచులాడుతున్న మేఘాలు

సారవకోట: మేఘాలు రైతులతో దోబూచులాడుతున్నాయి. వర్షాలు లేక ఆందోళన చెందుతున్న రైతులతో మేఘాలు ఆడుకుంటున్నాయి. చిన్న చినుకులతో సరిపెడుతున్నాయి. వరి పంటకు అవసరమైన వర్షం లేక రైతులు ఆందోళన చెందుతున్నారు. మండలంలో 16 వేల ఎకరాల పైచిలుకు వరి పంటను పండిస్తున్నారు. ఎద పొలాలకు నీరులేక రైతులు అవస్థలు పడుతున్నారు.

ఘనంగా అమ్మతల్లి ప్రతిష్ఠోత్సవం



కుంకుమ పూజల్లో పాల్గొన్న మహిళలు

నరసన్నపేట: జమ్ము గ్రామంలో రెండు రోజులుగా జరుగుతున్న గ్రామదేవత ప్రతిష్ఠోత్సవాల్లో భాగంగా అమ్మతల్లి నూతన విగ్రహాన్ని బుధవారం ప్రతిష్ఠ చేశారు. సత్యవరం రుత్వీకులు వజ్జలు బుచ్చిరామయ్య, మావుడూరి జగదీష్‌బాబు నేతృత్వంలో పూర్ణాహుతి, హోమం నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో 501 మంది మహిళలు కుంకుమ పూజలు చేపట్టారు. అలాగే అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వాన గోవిందరాజులు, సర్పంచ్ రెడ్డి సంధ్య తదితరులు పాల్గొన్నారు.

గ్యాస్ సమాచారం

నరసన్నపేట: స్థానిక హెచ్‌పీ గ్యాస్ వినియోగదారులు గతనెల 31న బుక్‌చేసిన వారికి, గతనెల 30న బుక్ చేసిన ఇండియన్ గ్యాస్ వినియోగదారులకు బుధవారం గ్యాస్ పంపిణీ చేయనున్నారు.

నరసన్నపేటలో సినిమాలు

శ్రీదేవి - రారండోయ్ వేడుక చూద్దాం
రాజేశ్వరి - ఫిదా
శ్రీవెంకటేశ్వర - గౌతమ్‌నంద

అనుమానితులను అప్పగించండి

- దేహశుద్ధి చేయవద్దు • పోలాకి పోలీసుల పిలుపు



పోలీసుల అదుపులో అనుమానిత వ్యక్తి

పోలాకి: సాగర తీర గ్రామాల్లో అనుమానితుల జాడ కనిపిస్తే తమకు అప్పగించాలి కాని దేహశుద్ధి చేయకూడదని పోలాకి పోలీసులు కోరారు. స్థానిక పోలీస్ ఠాణా కార్యాలయంలో హెచ్‌సీ ధర్మారావు బుధవారం మాట్లాడుతూ గ్రామాల్లో అనుమానితులు తారస పడితే తొలుత పోలీసులకు ఫిర్యాదు చేయాలన్నారు. ప్రజలకు దేహశుద్ధి చేసే అధికారం లేదన్నారు. మండలంలోని దొంగల బెడద అధికంగా ఉందని పిచ్చివాళ్లను దొంగలుగా భావించి దేహశుద్ధి చేయడం భావ్యం కాదన్నారు. గుప్పెడుపేట, బెలమర పాలవలస రాళ్లపాడు, పోలాకి, గంగివలస, చెల్లాయివలస, జోగంపేట, ఒడిపాడు, గుల్లవానిపేట, రాజారాంపురం తదితర గ్రామాల్లో దొంగలు సంచరిస్తున్నట్టు ప్రచారం జరగడంతో పోలీసు బలగాలను గ్రామాల్లో మోహరించామని తెలిపారు. దేహశుద్ధి చేసి స్టేషన్‌కు అప్పగిస్తే వారి నుంచి ఫిర్యాదులు స్వీకరించబోమన్నారు. ఆ వ్యక్తికి ప్రాణప్రమాదం సంభవిస్తే అప్పగించిన పెద్దమనుషులే వాటికి బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు.

సరుగుడు రైతులకు న్యాయం చేయండి



తహసీల్దార్‌తో సమీక్షిస్తున్న అటవీ శాఖాధికారులు

పోలాకి: అంపలాం పంచాయతీ రేవులం పలాం గ్రామపరిధిలో ఉన్న భూములను సర్వే చేయించి, సరుగుడు తోటలు వేసిన మత్స్యకార రైతులకు న్యాయం చేయాలని అటవీ శాఖాధికారి సంజీవ్ కుమార్‌కు తహసీల్దార్ జెన్ని రామారావు సూచించారు. అటవీ శాఖాధికారులు తాము నాటిన సరుగుడు మొక్కలను తొలగిస్తున్నారని తహసీల్దార్ జెన్ని రామారావుకు రైతులంతా కలిసి బుధవారం వినతి పత్రం సమర్పించారు. గత 16 సంత్సరాలుగా సరుగుడు మొక్కలు నాటుకుని జీవనం సాగిస్తున్న మత్స్యకారులతో అటవీ శాఖాధికారులు వివాదాలు పెట్టుకోవడం సరికాదన్నారు. ఈమేరకు తహసీల్దార్ అటవీ శాఖాధికారికి సమస్యను వివరించారు. కార్యక్రమంలో మత్స్యకార సంఘం నాయకులు కోనేటి మోహనరావు చిన్న, ఆర్ఐ త్రినాథరావు, ఢిల్లేశ్వరరావు పాల్గొన్నారు.

హార్టీకల్చర్ నిర్వహణకు గోతులు తవ్వించండి



మాట్లాడుతున్న ఏపీడీ అప్పలసూరి

సారవకోట: హార్టీకల్చర్ కోసం గోతులు తవ్వించాలని ఏపీడీ అప్పలసూరి క్షేత్ర సహాయకులకు సూచించారు. మండల పరిషత్ సమావేశ భవనంలో బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలంలో 16 గ్రామ పంచాయతీల్లో 81ఎకరాల్లో హార్టీకల్చర్ పథకంలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు ఆయన వివరించారు. బ్యాంకు ఖాతాలకు ఆధార్ అనుసంధానం చేసిన తర్వాత ఖాతాలకు వేతనాలు జమవుతాయని తెలిపారు. ప్రతీ వేతనదారు బ్యాంకు ఖాతాకు ఆధార్ అనుసంధానం చేయాలని సూచించారు. క్షేత్ర సహాయకులు ఈ విషయాన్ని వేతనదారులకు తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీవో నక్క శశిభూషణరావు, ఇంజనీర్ ఇప్పిలి రవి డిజైబుల్ కోఆర్డినేటర్ గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

పాము కాటుకు ఒకరి మృతి

పాలవలస(పోలాకి): మండలంలోని బెలమర పాలవలసకు చెందిన సీహెచ్ బారికవాడు(64) పాము కాటుకు గురై మృతి చెందారు. బుధవారం పొలం పనులకు వెళ్లి వస్తుండగా మార్గమధ్యంలో పాము కాటేసింది. వెంటనే పోలాకి పీహెచ్‌సీకి తీసుకువెళ్లారు. మర్గమధ్యంలోనే మృతిచెందినట్టు వైద్యులు బలగమురళి, శిమ్మ ఇందుసింహా తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. నిరుపేద కుటుంబానికి చెందిన వ్యవసాయ కూలీ బారికవాడు కుటుంబాన్ని ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని సర్పంచ్ చింతు సరోజిని ఎంపీటీసీ సభ్యురాలు రాజేశ్వరి, మాజీ సర్పంచ్ చింతు సింహాచలం, మాజీ ఎంపీటీసీ కైబాడ నీలం అధికారులను, రాజకీయ పెద్దలను కోరుతున్నారు.

ఘనంగా ఫ్రెషర్స్ డే

భామిని: స్థానిక జూనియర్ కళాశాలలో బుధవారం ఫ్రెషర్స్ డే వేడుకను ఘనంగా నిర్వహించారు. సీనియర్లు జూనియర్ విద్యార్థులకు ఆహ్వానం పలుకుతూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులు పలు సాంస్కృతిక ప్రదర్శనలు చేపట్టారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వై.సుందరరావు, అధ్యాపకులు ధర్మారావు, శంకరరావు, కోటి, విద్యార్థులు పాల్గొన్నారు.



డ్యాన్సులు చేస్తున్న విద్యార్థినులు

పదో తరగతి ఉత్తీర్ణతను మెరుగుపరచండి

● అన్ని గ్రామాలకు మౌలిక వసతుల కల్పనకు చర్యలు
● వీడియో కాన్ఫరెన్స్‌లో ప్రధాన కార్యదర్శి దినేష్‌కుమార్

సీతంపేట: ఐటీడీఏ పరిధిలోని ఆశ్రమ పాఠశాలలు, గురుకులాల్లో పదో తరగతి పరీక్ష ఫలితాల శాతాన్ని మెరుగుపరచాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దినేష్‌కుమార్ ఆదేశించారు. ఐటీడీఏ కార్యాలయంలో పీవో, విద్యాశాఖ అధికారులతో బుధవారం ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఏజెన్సీ విద్యార్థుల ఆధార్ నెంబర్ల అనుసంధాన ప్రక్రియను శతశాతం పూర్తి చేయాలన్నారు. ప్రభుత్వం అందజేస్తున్న అన్ని రకాల సౌకర్యాలను విద్యార్థులకు అందించాలని సూ చించారు. మారుమూల గ్రామాలకు రోడ్డు నిర్మాణం చేపడుతున్నారా అని పీవో ఎల్.శివశంకర్‌ను ప్రశ్నించగా 212 గిరిజన గ్రామాలకు రహదారులు నిర్మించాల్సి ఉందన్నారు. దీనికి అవసరమైన నిధులను కలెక్టర్ మంజూరు చేస్తారని తెలిపారు. దీనికి అవసరమైన ప్రణాళికలు, అంచనాలను తయారు చేయాలని గిరిజన సంక్షేమ శాఖ అధికారులను ఆదేశించారు. ఏజెన్సీలో రహదారులతోపాటు తాగునీరు తదితర మౌలిక సదుపాయాలు మెరుగుపరచాలని, గిరిజనాభివృద్ధి పూర్తి స్థాయిలో చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో డిప్యూటీ డైరెక్టర్ ఎం.రోజారాణి, ఈఈ కె.అశోక్, డిప్యూటీ డీఎంహెచ్‌వో నరేష్‌కుమార్, డిప్యూటీ డీఈవో జి.రామ్మోహనరావు, డీపీవో సతీష్ కుమార్, మేనేజర్ నాగేశ్వరరావు, పరిపాలనాధికారి ఆనందరావు, ఏపీవో కనకయ్య తదితరులు పాల్గొన్నారు.



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న పీవో తదితరులు

అన్ని గ్రామాలకు సీసీ రోడ్ల నిర్మాణం



తహసీల్దార్ రమణతో మాట్లాడుతున్న పీఆర్ ఈఈ

వీరఘట్టం: మండలంలోని అన్ని గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణానికి కలెక్టర్‌కు ప్రతిపాదనలు చేసినట్లు పంచాయతీరాజ్‌శాఖ ఈఈ ఏబీ వరప్రసాద్ అన్నారు. బుధవారం తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్యాలయ భవనం పూర్తిగా పాడైందని, కొత్త భవనం నిర్మించాల్సిన అవసరం ఉందన్నారు. తన పరిధిలో 36 పంచాయతీల్లో రూ.13 లక్షల చొప్పున ఖర్చు చేసి పంచాయతీ కార్యాలయాలను నిర్మించనున్నామన్నారు. ఇందులో భాగంగా కొట్టుగుమ్మడ, పీవీ ఆర్‌పురం, కుమ్మరిగుంట పంచాయతీ భవనాలు నిర్మించడం జరుగుతుందన్నారు. కొట్టుగుమ్మడ వంతెన డిసెంబర్ నెలాఖరుకు పూర్తి చేస్తామన్నారు. ఆయనతోపాటు డీఈఈ రాధారాణి, ఏఈ శ్రీరాములు ఉన్నారు.

సద్గుణాలను అలవరచుకోండి

పాలకొండ రూరల్: విద్యార్థులు నిరాడంబరంగా ఉండడంతోపాటు సద్గుణాలను అలవరచుకోవాలని సత్యసాయి సేవాసమితి సభ్యుడు ఎన్వీరమణ అన్నారు. ఇందిరా నగర్‌కాలనీ గిరిజన సంక్షేమ వసతి గృహంలో బుధవారం జ్ఞానబోధ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సద్బుద్ధి, సత్యనిరతి, భక్తి, కర్తవ్య పాలన, క్రమశిక్షణ చిన్ననాటి నుంచి అలవరుచుకోవాలన్నారు. విద్యార్థులు ఎన్ని విద్యలు నేర్చినా గుణం లేకపోతే ప్రయోజనం ఉండదన్నారు. విద్య, వినయం రెండూ కలిసి ఉన్ననాడే రాణిస్తారని చెప్పారు. కార్యక్రమంలో హెచ్ఎం సుకుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరం



వీరఘట్టం: మాట్లాడుతున్న సీడీపీవో



సీతంపేట: ర్యాలీ నిర్వహిస్తున్న ఐసీడీఎస్ సిబ్బంది

వండువ (వీరఘట్టం): తల్లిపాలు పిల్లలకు శ్రేయస్కరమని ఐసీడీఎస్ సీడీపీవో వి.రమాదేవి అన్నారు. బుధవారం వండువ గ్రామంలో తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గర్భిణులు ఆకుకూరలు, కూర గాయలతో పాటు పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. తల్లి పాలలో రోగ నిరోధకశక్తి ఉంటుందన్నారు. దీంతో పిల్లల ఆరోగ్యం మెరుగుపడుతుందన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ సింహాచలమ్మ, పి.దశరత్నం, ఏఎన్ఎంలు, అంగన్‌వాడీ కార్యకర్తలు, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

గొయిది (సీతంపేట): తల్లిపాలు చిన్నారులకు ఎంతో శ్రేష్ఠమని ఐసీడీఎస్ సీడీపీవో నాగరాణి అన్నారు. బుధవారం గొయిది, సోమగండి అంగన్‌వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. తల్లిపాల వారోత్సవాల సందర్భంగా అంగన్‌వాడీ కేంద్రాల్లో వివిధ రకాల కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. తల్లిపాలలో రోగనిరోధక శక్తి ఉంటుందని, చిన్నారులకు ఏడాది వరకు తల్లిపాలను అందించడం ఆరోగ్యంగా పెరుగుతారన్నారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు కె.ఆదిలక్ష్మి, ఆర్పీ ప్రసన్న, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయండి



సమావేశంలో మాట్లాడుతున్న హౌసింగ్ ఈఈ

భామిని: ఇళ్ల నిర్మాణంలో మండలం వెనుకబడి ఉందని, తక్షణం పనులు వేగవంతం చేయాలని హౌసింగ్ ఈఈ జీవీ రాజేంద్రప్రసాద్ అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ప్రజాప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలానికి 303 ఇళ్లు మంజూరయ్యా యని, అయితే ఇప్పటి వరకు 24 ఇళ్లు మాత్రమే పూర్తయ్యాయన్నారు. అయితే ఇళ్లకు నియోజకవర్గంలో 3,807 ఇళ్లు మంజూరు కాగా 789 ఇళ్ల నిర్మాణం జరిగాయన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేసి ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని సూచించారు. సమావేశంలో హౌసింగ్ ఏఈ రామచంద్రరావు, ప్రత్యేక ఆహ్వానితుడు భూపతి ఆనందరావు, ఎంపీడీవో నిమ్మల మాస, వి.ప్రకాశ రావునాయుడు, సుబ్బారావు చౌదరి తదితరులు పాల్గొన్నారు.

స్వర్ణలతకు డాక్టరేట్ ప్రదానం



స్వర్ణలతకు డాక్టరేట్ ప్రదానం చేస్తున్న ఏయూ వీసీ నాగేశ్వరరావు

పాలకొండ టౌన్: డాక్టర్ సీఎల్ నాయుడు బీఈడీ కళాశాల ప్రిన్సిపాల్ కె.స్వర్ణలతకు ఆంధ్ర విశ్వవిద్యాలయంలో మంగళవారం వైస్ చాన్సలర్ డాక్టర్ జి.నాగేశ్వరరావు డాక్టరేట్‌ను ప్రదానం చేశారు. విద్యా విభాగంలో ఆమె చేసిన పరిశోధనలకు గుర్తింపుగా ఈ డాక్టరేట్‌ను ప్రదానం చేసినట్లు చెప్పారు. ఈసందర్భంగా బుధవారం విద్యాసంస్థల్లో డాక్టర్ కె.స్వర్ణలతను డాక్టర్ సీఎల్ నాయుడు, బీఈడీ, హింది బీఈడీ, డిగ్రీ కళాశాల అధ్యాపకులు, హైస్కూల్ ఉపాధ్యాయులు సత్కరించారు.

నాయీ బ్రాహ్మణులకు రుణాలివ్వండి

వీరఘట్టం: నాయీ బ్రాహ్మణుల జీవన ప్రమాణాలు మెరుగుపరిచేందుకు రుణ సౌకర్యం కల్పించాలని ఎన్టీఆర్, ఎన్‌జీఆర్ నాయీ బ్రాహ్మణ సంఘ ప్రతినిధులు కోరారు. ఈమేరకు వారు బుధవారం ఎం.రాజపురంలో టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి నిమ్మక జయకృష్ణ, తోటపల్లి ప్రాజెక్టు చైర్మన్ నిమ్మక పాండురంగలకు కలిసి వినతి పత్రం అందజేశారు. ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాల్లో వెనుకబడిన తమ కులం లోని యువకులకు రూ.2 లక్షల వంతున బీసీ కార్పొరేషన్ ద్వారా రుణాలందించాలని కోరారు. కుల వృత్తిని మాత్రమే నమ్ముకొని నిరుపేద జీవితం గడుపుతున్న తమకు రుణాలు అందిస్తే కుటుంబాల ఆర్థిక స్థితిగతులు మెరుగుపడతాయన్నారు. దీనిపై నిమ్మక సోదరులు స్పందిస్తూ.. నాయీ బ్రాహ్మణుల సంక్షేమానికి పాటు పడతామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సంఘం నేతలు బి.శ్రీనివాసరావు, ఎస్.గోపాలం, ఎస్.తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న నాయీ బ్రాహ్మణులు

గ్యాస్ సబ్సిడీ ఎత్తివేయాలన్న నిర్ణయం దారుణం

భామిని: గ్యాస్ సిలిండర్ ధర ప్రతినెల ధరలు పెంచుతూ సబ్సిడీ ఎత్తివేయాలని కేంద్ర ప్రభుత్వ నిర్ణయం దారుణమని, దీనిని తక్షణం ఉపసంహరించుకోవాలని సీపీఎం మండల కన్వీనర్ శిర్ల ప్రసాద్ డిమాండ్ చేశారు. బుధవారం గ్యాస్ సిలిండర్లను ఎత్తుకొని నిరసన ర్యాలీ నిర్వహించారు. గ్యాస్‌కు సబ్సిడీ ఎత్తివేయడం వల్ల సామాన్య, నిరుపేద, మధ్యతరగతి ప్రజానీకం తీవ్రంగా ఇబ్బంది పడతారని, వారిపై అదనపు భారం పడుతుందని ఆవేదన వ్యక్తంచేశారు. ఒకపక్క ప్రతి ఇంటికి గ్యాస్ అని ప్రచారం చేస్తూ మరోపక్క సబ్సిడీ ఎత్తివేయడం ద్వారా లబ్ధిదారులకు ఎటువంటి ప్రయోజనం ఉండదన్నారు. కేంద్రం ప్రజావ్యతిరేక విధానాన్ని అవలంబి స్తోందని విమర్శించారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు వి.జగన్నాయకులు, కె.ప్రసాద్, డి.ప్రసాద్, ఎం.అప్పలస్వామి, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.



గ్యాస్ సిలిండర్లతో నిరసన తెలుపుతున్న నాయకులు

సినిమాలు

పాలకొండ
శ్రీరామ కళామందిర్: గౌతమ్ నంద
వెంకటగౌరి: ఫిదా
వీరఘట్టం
జీఎంఆర్ థియేటర్: గౌతమ్ నంద

నీటి కుంటల తవ్వకాలపై అవగాహన అవసరం

వీరఘట్టం: రైతులకు నీటి కుంటల తవ్వకాలపై పూర్తి స్థాయి అవగాహన కలిగించాలని ఉపాధి హామీ పథకం ప్రత్యేకాధికారి శరత్‌కుమార్ అన్నారు. బుధ వారం స్థానిక కార్యాలయంలో టెక్నికల్, ఫీల్డ్ అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. వేతన బకాయిల చెల్లింపులు వేగవంతం చేయాలని, వంద రోజులు పని కల్పించిన కుటుంబాల జాబితాలను సిద్ధం చేయాలని సూచించారు. గ్రామాల్లో అవసరమైన చోట పనులు కల్పించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. సమావేశంలో ఇంజినీరింగ్ కన్సల్టెంట్ హరినారాయణ తదితరులు పాల్గొన్నారు.

'పునరావాస కాలనీల్లో రేషన్ తీసుకోవాలి'

హిరమండలం: నిర్వాసితులు పునరావాస కాలనీల్లో ఏర్పాటుచేసిన రేషన్ డిపోల్లో సరుకులు తీసుకోవాలని జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి మోహన్‌బాబు అన్నారు. బుధవారం ఆయన స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ వంశధార నిర్వాసిత గ్రామాల్లోని 13 డిపోలకు సరుకులు తరలించామని చెప్పారు. గురువారం నుంచి ఈ డిపోల్లో రేషన్ విడిపించుకోవాలని సూచించారు. పాడలిలోని మూడు రేషన్ డిపోలను దుగ్గపురం, పెద్దసంకిలి, బర్రిపేట నిర్వాసిత గ్రామాలకు తరలించామన్నారు. ఆయా గ్రామాల ప్రజలు ఈ డిపోల్లో సరుకులు పొందాలని చెప్పారు.

'తల్లిపాలలో వ్యాధి నిరోధక శక్తి'



మాట్లాడుతున్న సర్పంచ్ సింహాచలం

తెంబూరు(పాతపట్నం): తల్లిపాలలో వ్యాధినిరోధక శక్తి ఉంటుందని సర్పంచ్ బమ్మిడి సింహాచలం చెప్పారు. బుధవారం ఆయన తెంబూరులోని అంగన్‌వాడీ కేంద్రం-1లో నిర్వహించిన తల్లి పాల వారోత్సవాల్లో ప్రసంగించారు. అంతకముందు గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా గర్భిణులకు సామూహిక సీమంతాలు చేశారు. బెస్ట్‌బేబీని ఎంపికచేసి బహుమతి అందజేశారు. బాలింతలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హేమసుందరరావు, వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

'పౌష్టికాహారం సక్రమంగా అందించండి'

కొత్తూరు: మండలంలో అంగన్‌వాడీ కార్యకర్తలు ప్రభుత్వం సరఫరా చేస్తున్న పౌష్టికాహారాన్ని సక్రమంగా అందించాలని సూపర్‌వైజర్ సూర్యకుమారి అన్నారు. బుధవారం ఆమె కొత్తూరు-3 అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలను నిర్వహించి మాట్లాడారు. బిడ్డకు తల్లిపాలు అందిస్తే వారిలో రోగనిరోధకశక్తి పెంపొందుతుందని చెప్పారు. బాలింతలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. పౌష్టికాహారం తీసుకోవాల్సిన ఆవస్యకతను తెలిపారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్త నిర్మల, తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



ఆర్థిక సాయం అందజేస్తున్న దృశ్యం

హిరమండలం: మండల పరిషత్ కార్యాలయంలో అటెండర్‌గా పనిచేస్తున్న డి.శ్రీను(42) మంగళవారం రాత్రి మృతి చెందారు. ఆయన పదిరోజులుగా తీవ్ర జ్వరంతో బాధపడుతూ తుది శ్వాస విడిచారు. విషయం తెలిసి ఎంపీడీవో కాశీవిశ్వనాథం కుటుంబ సభ్యులను పరామర్శించి అంత్యక్రియల నిమిత్తం రూ.20 వేలు ప్రభుత్వం తరఫున అందజేశారు. శ్రీను మృతి పట్ల మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితుడు గవర చిట్టిబాబు, మండల పరిషత్ అధికారులు, సిబ్బంది సంతాపం తెలిపారు.

ఆదాయం ఉన్నా... అభివృద్ధి సున్నా!

మెళియాపుట్టి: మండలంలోని మేజర్ పంచాయతీ చాపర పరిస్థితి అన్నీ ఉన్నా అల్లుడి నోట్లో శని అన్నట్లు తయారయింది. ఈ పంచాయతీకి ఆదాయం సమృద్ధిగా ఉన్నా అభివృద్ధి మాత్రం కనిపించడం లేదు. మేజర్ పంచాయతీతో పాటు వాణిజ్య కేంద్రంగా చాపరకు ఆదాయం గణనీయంగా వస్తోంది. దీనికితోడు ప్రతి ఏడాది కేంద్ర ప్రభుత్వం నుంచి పంచాయతీలకు అధికంగా నిధులు వస్తున్నా పనులు మాత్రం జరగకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. కనీసం తాగునీటి కొళాయిలకు సైతం ట్యాప్‌లు వేయకపోవడంతో నీరంతా వృథాగా రోడ్డుపైనే ప్రవహిస్తోంది. దీంతో వేసిన రోడ్డు పాడైపోతోంది. ముఖ్యంగా గొల్లవీధి, ఎస్సీవీధిలో నీరు నిల్వవుండడంతో రోడ్డు బురదమయమైపోయింది. దీంతో ప్రజలను దోమల బెడద పీడిస్తోంది. వీధిదీపాలు సైతం కొన్ని వీధులకు లేకపోవడంతో చీకట్లోనే నడుస్తున్నారు. కాపువీధిలో సైతం నీటి సమస్య ఉన్నప్పటికీ అధికారులు పట్టించుకునే పరిస్థితి లేదు. ఈ పరిస్థితిని మెరుగుపర్చాలని గ్రామస్థులు విజ్ఞప్తి చేస్తున్నారు.



ట్యాప్‌లు లేని కొళాయి పాయింట్లు



నీరు వృథాగా పోవడంతో బురదమయమైన రోడ్డు

ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోరు

అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోరు. తాగునీరు వృథా అవుతున్నా ట్యాప్‌లు వేసే పరిస్థితి లేదు. పంచాయతీకి ఆదాయం ఉన్నా ప్రగతి మాత్రం కనిపించడం లేదు.



- డిక్కర కరువులు, చాపర

వృథాగా తాగునీరు

తాగునీరు వృథా అవుతున్నా పట్టించుకోవడం లేదు. ఏడాది నుంచి ఇదే పరిస్థితి. వీధిలో నీరు నిల్వవుండడంతో దోమలతో నరకయాతన పడుతున్నాం. ఈ ఇబ్బందులు ఎప్పటికి తప్పుతాయో.



- డిక్కర కృష్ణారావు, చాపర

రాజకీయం చేస్తున్నారు

కొన్ని వీధులను పరిశుభ్రం చేసి మరికొన్ని వీధులను వదిలేసి రాజకీయం చేస్తున్నారు. సమస్యలపై అడిగే నాథుడు లేడనే ఉద్దేశ్యంతోనే పట్టించుకోవడం లేదు. ఎంతకాలం ఇలా ఉండాలో తెలియడం లేదు.



- రాజేష్, చాపర

'నిర్వాసితులందరికీ ప్యాకేజీ'

తాయిమాంబాపురం(ఎల్.ఎన్.పేట): వంశధార ఫేజ్-2 ప్రాజెక్ట్ నిర్మాణంలో సర్వస్వం కోల్పోయిన వారందరికీ పునరావాస సౌకర్యంతోపాటు ప్యాకేజీలో ఉన్నవన్నీ అందజేస్తామని ఆర్‌ఆర్‌కాలనీ కమిషనర్ సిహెచ్.నర్సింగరావు తెలిపారు. బుధవారం ఆయన తాయిమాంబాపురం, మోదుగువలస, జగన్నాథపురం గ్రామాల్లో నిర్వాసితుల కాలనీలను పరిశీలించారు. కాలనీ నిర్మాణాలను, మౌలిక సదుపాయాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం నిర్వాసితులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. డీ పట్టా భూములకు డబ్బులు ఇంతవరకూ చెల్లించలేదని, ఇళ్ల నిర్మాణానికి ఐదు సెంట్ల బదులు రెండున్నర సెంట్లే ఇచ్చారని గార్లపాడు నిర్వాసితులు బి.నారాయణరావు, గోవిందరావు తదితరులు చెప్పారు. వీధిరోడ్ల నిర్మాణంలో నాణ్యత లోపించడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం చిన్నకొల్లివలస, పెద్దకొల్లివలస పునరావాస కాలనీల్లో పర్యటించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రాజెక్ట్ నిర్మాణంలో నోటిఫికేషన్ ఇచ్చేనాటికి నిర్వాసితులకు కల్పించిన ప్యాకేజీలన్నింటినీ సంబంధిత మండల, జిల్లాస్థాయి అధికారులు అందజేస్తారని చెప్పారు. ఇప్పటికే పునరావాసం కల్పించి, మౌలిక సదుపాయాలు కల్పిస్తూ ప్యాకేజీలోని కొన్నింటిని అందజేశామని, నిర్వాసితులు వీటన్నిటినీ దృష్టిలో ఉంచుకొని గ్రామాలను ఖాళీచేసి కాలనీలకు రావడంతో పాటు అధికారులకు సహకరించాలని కోరారు. ఆయన వెంట ఈఈ పూర్ణాచారి, ఎస్‌డీసీ సీతారామరావు, తహసీల్దార్ కె.అప్పారావు, డీటీ జి.శంకరరావు, ఆర్‌ఐలు కె.గోవిందరావు, వై.ఆర్.కె.బాబ్జి, సర్వేయర్ జి.గవరయ్య, వీఆర్వో పోలిపల్లి తదితరులు ఉన్నారు.



నిర్వాసితులతో మాట్లాడుతున్న కమిషనర్ నర్సింగరావు

వినాయక చవితికి భారీ ఏర్పాట్లు

మోదుగువలసకాలనీ(ఎల్.ఎన్.పేట): మోదుగువలస కాలనీలో వినాయక చవితి ఉత్సవాల నిర్వహణకు యువకులు ఇప్పటినుంచే భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. పెద్ద పెంచాలను తయారుచేసే పనిలో నిమగ్నమయ్యారు. జిల్లాలోని అతిపెద్ద వినాయక విగ్రహాన్ని ఇక్కడ ప్రతిష్ఠించి ఉత్సవాలను అంగరంగవైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ ఉత్సవాల సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈ పనులను ఇప్పటికే పురమాయించినట్లు నిర్వాహకులు తెలిపారు.



మోదుగువలస కాలనీలో నిర్మిస్తున్న భారీ పందిర

అప్రకటిత విద్యుత్ కోతలతో ఇక్కట్లు

కొత్తూరు: అప్రకటిత విద్యుత్ కోతలను నిరసిస్తూ బుధవారం వైసీపీ ఆధ్వర్యంలో స్థానిక విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద ఆందోళన నిర్వహించారు. వేళాపాళ లేకుండా విద్యుత్ సరఫరా నిలిపివేస్తే ఎలాగని వైసీపీ నాయకుడు సారిపిల్లి తిరుపతిరావు అధికారులను ప్రశ్నించారు. నివగాంలో లైన్‌మన్ పోస్టు ఖాళీగా ఉండటంతో 15 గ్రామాల ప్రజలు విద్యుత్ కష్టాలను ఎదుర్కొంటున్నారన్నారు. కార్యక్రమంలో కన్నయ్య, ఎం.తిరుపతిరావు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



సబ్ స్టేషన్ ఎదుట ఆందోళన చేస్తున్న వైసీపీ నేతలు

'ప్రభుత్వ భూముల్లో పంటలు వేయొద్దు'

ఎల్.ఎన్.పేట: వంశధార ప్రాజెక్ట్‌కు అనుసంధానంగా హైలెవల్ కెనాల్‌కు సంబంధించిన ప్రభుత్వ భూముల్లో రైతులు పంటలు వేయరాదని వంశధార డివిజన్ ఏఈలు ఎస్.దిలీప్, ఎ.వి.జగదీష్ అన్నారు. బుధవారం వారు తహసీల్దార్ కె.అప్పారావుతో మాట్లాడారు. దుమ్మువలస, గుట్టిపల్లి, సరడాం, తొర్లంగి, బొత్తాడసింగి, కొత్తపేట, శ్యామలాపురం, కరకవలస, మల్లికార్జునపురం, కవిటి, ఎంబాడ, కొర్రంపేట గ్రామాల రైతుల భూములకు ఇదివరకే ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించిందని చెప్పారు.

సమాచారమ్

నేడు వెంకటాపురంలో వనం-మనం

మెళియాపుట్టి: మండల పరిధి వెంకటాపురం, నడసంద్ర, మర్రిపాడు గురువారం గ్రామాల్లో వనం-మనం కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో కార్యాలయ సూపరింటెండెంట్ అనూరాధ తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

నేడు పెద్దకొల్లివలసలో రైతు సేవలో...

ఎల్.ఎన్.పేట: మండలంలోని పెద్దకొల్లివలస, డొంకలబడవంజ గ్రామాల్లో గురువారం రైతుసేవలో రెవెన్యూ శాఖ నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ కె.అప్పారావు తెలిపారు. రైతులు తమ భూములకు సంబంధించిన సమస్యలను అధికారులకు రాతపూర్వకంగా తెలియజేయాలని సూచించారు.

పాతపట్నంలో సినిమాలు

ఉమామహల్: గౌతమ్‌నంద

హిరమండలంలో..

వరలక్ష్మి : గౌతమ్‌నంద

కొత్తూరులో..

గౌరీశంకర : ఫిదా

ఉమాశంకర: గౌతమ్‌నంద

'గ్యాస్‌పై రాయితీ తొలగిస్తామనడం హాస్యాస్పదం'

రాజాంఅర్బన్: గ్యాస్‌పై ఇస్తున్న రాయితీని ఎత్తివేస్తామని కేంద్రప్రభుత్వం ప్రకటించడం సమంజసం కాదని, పునరాలోచన చేయాలని మాజీ ఎంపీపీ బత్తిన శాంతమ్మ, కాంగ్రెస్ పార్టీ నాయకులు మరిపి జగన్మోహనరావు, గ్రంధి గోపి ఎ.శ్రీరాములు తదితరులు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. గ్యాస్ కనెక్షన్లు అర్హులైన వారికి పంపిణీ చేస్తున్న ప్రభుత్వం ఎప్పటినుంచో ఇస్తున్న రాయితీని తీసివేస్తామనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. రాయితీ ఎత్తివేస్తే సామాన్య, మధ్యతరగతి ప్రజలు ఇబ్బందులకు గురవుతారన్నారు.

వ్యవసాయ పనులు ముమ్మరం

- వర్షాభావ ప్రాంతాల్లో మందకొడిగా...
- కూలీలకు పెరిగిన డిమాండ్
- రూ.400 వరకు పలుకుతున్న కూలి
- ఖరీఫ్‌లో సాగుకు సమాయత్తం



రేగిడి: ఖరీఫ్ వ్యవసాయ పనుల్లో రైతులు నిమగ్న మయ్యారు.. గడచిన వారం ఒడిశాలో కురిసిన వర్షాలకు నాగావళి నదిలో నీరు చేరడం, ఆ తరువాత ఇక్కడ కూడా అడపాదడపా వర్షాలకు తోడు ఆదివారం భారీ వర్షం కురవడంతో రైతుల మోముల్లో ఆనందం వ్యక్తమవుతోంది.. 20 రోజుల ముందుగా చేపట్టాల్సిన పనులను ఎట్టకేలకు ప్రారంభించారు.. వర్షాధార ప్రాంతా ల్లోని పొలాల్లో నీరు చేయడంతో ఆయా రైతులు కూడా పనుల్లో నిమగ్నమయ్యారు. ఇప్పటికే పలు గ్రామాల్లో వరి నారుమడులు తయారు చేసి ఉబాలకు సిద్ధం చేశారు. దమ్ములు, ఉబాలు చేపట్టడంతో కూలీలకు చేతినిండా పనిదొరుకు తోంది.. ఒక్కో కూలీకి రూ. 400 లకు, మహిళా కూలీలకు రూ.150 నుంచి రూ.200 వరకు కూలి దొరుకుతోంది.. అయితే అందరు రైతులు ఒక్కసారి పనులకు ఉపక్రమించడంతో కూలీలకు డిమాండ్ పెరి గింది.. కూలీలు దొరకని పరిస్థితి కూడా ఎదురవుతోందని పలువురు చెబుతున్నారు.


ఉబాలు చేస్తున్న మహిళా కూలీలు

అధికారుల హడావుడి..

వ్యవసాయాధికారులు ఖరీఫ్ వ్యవసాయానికి సంబంధించి 'పొలం పిలుస్తోంది' కార్యక్రమం ద్వారా రైతులను సమాయత్తం చేశారు. పొలాలను పరిశీలించి ఎటు వంటి ముందస్తు జాగ్రత్తలు తీసుకో వాలో, ఏ రకం విత్తనాలు వేసుకుంటే ప్రయోజనం ఉంటుందో అవగాహన కలిగించారు.

ఏ మండలంలో ఎంతెంత..

రాజాం నియోజకవర్గంలో 31,600 హెక్టార్లలో సాగుకు సమాయత్తం కాగా 7,300 హెక్టార్లు వర్షాధార ప్రాంతాల్లో ఉండగా వాటిలో పనులు జరగాల్సి ఉంది. రేగిడి మండలంలో 7,800 ఎకరాలకు, తాటిపాడు, పనసలవలస, కొర్లవలస, వావిలవలస, తోకలవలస తదితర గ్రామాల మెట్టు ప్రాంతాల్లో 1600 హెక్టార్లలో వ్యవసాయ పనులు చేయా ల్సి ఉంది. వంగరలో 6200 హెక్టార్లకు కొత్తవలస, శ్రీహరిపురం, కింజంగి, మరువాడ, నీలయ్యవలస, జగన్నాథవలస తదితర గ్రామాల్లో 1800 హెక్టార్లలో పనులు చేపట్టాల్సి ఉంది. రాజాంలో 8,200 హెక్టార్లకు గాను పెనుబాక, బొ ద్దాం, కొత్తవలస, కొఠారిపురం తదితర గ్రామాల్లో 2 వేల హెక్టార్లలో పనులు జరగాల్సి ఉంది. సంతకవిటి మండలంలో 9,400 హెక్టార్లలో సిరిపురం, తాలాడ తదితర గ్రామాల్లో 1900 హెక్టార్లలో పనులకు సమాయత్తం అవుతున్నారు.

వరుణుడు కరుణించకే ఆలస్యం



ఖరీఫ్ వ్యవసాయం జూలైలో చేపట్టాల్సి ఉంది. అయితే వరుణుడు కరుణించకపోవడంతో పనుల్లో ఆలస్యం జరిగింది. ఇటీవల వర్షాలకు పొలాల్లో నీరు చేరడంతో బిజీబిజీగా ఉన్నాం.

-ఉప్పాల వెంకటరావు, రైతు, సంకిలి

కాలువల్లో నీరు లేదు..



గత నెల కాలువల్లో నీరు లేక ఆయా ప్రాంతాల్లో ఉబాలు చేయ లేదు. ఒడిశాలో పడిన వర్షాలకు నాగావళి ద్వారా కాలువల్లోకి నీరు రావడంతో పనులు ప్రారంభించాం. వర్షాధార గ్రామాల్లో ఇంతవరకు పనులు లేవు.

-పైడితల్లి, చిన్నయ్యపేట

దిగుబడులపై అవగాహన



ఎరువులు, విత్తనాలు అందజేశాం. అధిక దిగుబడులు సాధించేందుకు రైతులకు అవగాహన కలిగించాం. వర్షాలు పడకపోవడంతో నారుమడులను కా పాడేందుకు యూరియా, పొటాష్ పిచికారీతో తెగుళ్లు లేకుండా కాపాడగలిగాం.

-మధుసూదనరావు, ఏవో

రేపటి నుంచి ప్యానల్ న్యాయవాదులకు శిక్షణ

శ్రీకాకుళం లీగల్ : జిల్లాలోని ప్యానల్ న్యాయవాదులకు రెండు రోజుల పాటు శిక్షణనివ్వనున్నట్లు జిల్లా న్యాయసేవాధికార సంస్థ. కార్యదర్శి కె.శ్యామలాదేవి చెప్పారు.

ఈమేరకు సంస్థ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో ఆమె మాట్లాడుతూ జాతీయ, రాష్ట్ర న్యాయాసేవాధికార సంస్థల ఆదేశాలమేరకు జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 5, 6 తేదీల్లో రెండు రోజుటపాటు ప్యానల్ న్యాయవాదులకు శిక్షణ ఇవ్వనున్నామన్నారు. పలు అంశాలపై అవగాహన కల్పించనున్నట్టు ఆమె తెలిపారు. ప్యానల్ న్యాయవాదులు ఈ అవకాశాలన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు.

9 నుంచి మహిళలకు ఉపాధి శిక్షణ

పాత శ్రీకాకుళం: ఆంధ్రాబ్యాంక్ గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిరుద్యోగ మహిళలకు టైలరింగ్, బ్యూటీపార్లర్ నిర్వహణలో ఈ నెల 9 నుంచి ఉచిత శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్టు సంస్థ డైరెక్టర్ బగాన శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు శ్రీకాకుళం జిల్లాకు చెందినవారై ఉండాలన్నారు. 18-35 సంవత్సరాల మధ్య వయస్సు గల వారు... కనీసం చదవడం, రాయడం వచ్చినవారు అర్హులని చెప్పారు. శిక్షణ కాలంలో ఉచిత వసతి, భోజన సదుపాయాలు కల్పిస్తామన్నారు. ఆసక్తి గల వారు 08942-222234, 08942-222369 నంబర్లకు ఫోన్‌చేసి పేర్లు నమోదుచేసుకోవాలన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమిస్తే ఈ చలానా

శ్రీకాకుళం క్రైం:కొద్ది రోజుల్లో నగరంలోని ఈ చలానా ప్రవేశ పెడుతున్నట్లు జిల్లా ఎస్పీ తివిక్రమవర్మ ప్రకటిం చారు. మంగళవారం ఉదయం ఎస్పీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నగరంలో ట్రాఫిక్ అతిక్రమించినా... నోపార్కింగ్‌లో వాహనాలు నిలిపినా జరిమానా విధిస్తామన్నారు. ఇందుకుగాను ఈ చలానాను ప్రవేశపెడుతున్నామన్నారు. నో పార్కింగ్ వాహనం ఉం డగానే ఆన్‌లైన్ చలానా విధించి వాహనదారుడికి అందిం చనున్నట్టు చెప్పారు.

దగ్గరలోని మీ సేవా కేంద్రాలకు వెళ్లి జరిమానా కట్టాలని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికే నగరంలోని పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేశామని... నిబంధనలు అతిక్రమిస్తే కఠినచర్యలు తప్పవన్నారు.

గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షలు నేరం

శ్రీకాకుళం లీగల్ : గర్భస్థ శిశు లింగ నిర్ధారణ పరీక్షలు చట్టరీత్యా జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కె.శ్యామలాదేవి చెప్పారు. బలగలోని సాయిబాలాజీ ఎడ్యుకేషనల్ శిక్షణ కేంద్రంలో బుధవారం నిర్వహించిన న్యాయవిజ్ఞాన సదస్సుకు ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆమె మాట్లాడుతూ ఇటువంటి నిర్ధారణ పరీక్షలు చేసినట్లయితే వైద్యులతో పాటు సంబంధిత యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. నిందితులకు 3 సంవత్సరాల జైలుశిక్షతో పాటు జరిమానా విధిస్తామన్నారు. గర్భంలోనున్న ఆడపిల్లను నిర్మూలించడం వల్ల సమాజంలో అసమానతలు ఏర్పడతాయన్నారు.ఆడపిల్లలను రక్షించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. అనంతరం పలు చట్టాల గురించి వివరించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ గురయ్య, న్యాయవాది ఇందిరాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న న్యాయమూర్తి శ్యామలాదేవి

అయ్యప్పస్వామి ఆలయంలో పూజలు

బలగ (పాతశ్రీకాకుళం): బలగ అయ్యప్పస్వామి ఆలయంలో శ్రావణ మాసం సందర్భంగా బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు దేవరకొండ శంకరనారాయణశర్మ ఆధ్వర్యంలో శ్రీమహలక్ష్మి అమ్మవారికి కుంకుమార్చనలు జరిపారు. సింధూరనాగావల్లి దళాలతో పూజలు, ఆలయ కమిటీ సభ్యులు రాజారావు, చిరంజీవులు, రాంబాబు భక్తులకు ఇబ్బంది కలుగకుండా ఏర్పాట్లు చేశారు.

ఇవీ మురుగు కాలువలే..!

- కాలువల నిర్మాణంపై దృష్టి సారించని పంచాయతీలు
- మురుగునీరు పారేందుకు అవకాశం సున్నా
- ఇబ్బందిపడుతున్న ప్రజలు

చిత్రాల్లో చూస్తున్నారుగా.. గ్రామాల్లోని మురుగు నీటి కాలువల దుస్థితిదీ.. కొన్ని గ్రామాల్లో కాలువల్లో మట్టి చేరిపోయి మూసుకుపోగా మరికొన్ని గ్రామాల్లో నీరు పారేందుకు అవకాశం లేకుండా అడ్డంకులు ఏర్పడుతున్నాయి.. నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో కాలువల నిర్మాణం లేకపోవడంతో మురుగునీరు రోడ్లపైనా, ఖాళీ ప్రదేశాల్లోనూ నిలిచి పోతోంది.. దీంతో ప్రజలు దుర్గంధంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.. ఏమాత్రం వర్షం కురిసినా మురుగు నీరు రోడ్లపై ప్రవహిస్తుండడంతో ప్రజల ఇక్కట్లు అన్నీ ఇన్నీ కావు.. ఇప్పటికైనా అధికారులు స్పందించి కాలువల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని పలు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

-వంగర


జగన్నాథవలసలో కాలువలో కొళాయి


మరువాడలో మూసుకుపోయిన కాలువ


రాజాంలో కాలువలు లేక ఖాళీ ప్రదేశంలో నిలిచిన నీరు

ఆంధ్రజ్యోతి
5
రాజాం
గురువారం 3 ఆగస్టు 2017
రాజాం । సంతకవిటి । రేగిడి । వంగర


దివ్యాంగ విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ


అవగాహన కల్పిస్తున్న శ్రీనివాసరావు

రేగిడి: దివ్యాంగ విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఎంఐఎస్ కోఆర్డినేటర్ కె. శ్రీనివాసరావు అన్నారు. బుధవారం రేగిడి పాఠశాలలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రత్యేక అవసరాల పిల్లలకు చదువుతో పాటు అన్ని బుద్ధులు నేర్పాల్సిన అవసరం ఉపాధ్యాయులపై ఉందన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం ఎం.రామినాయుడు, ఐఈఆర్టీలు మహేశ్వరి, ఆర్.రాంబాబు, అనూరాధ పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

కొత్త ఓటరు నమోదుకు 980 దరఖాస్తులు


ఇ.శ్రీనివాసశర్మ, ఎన్నికల డీటీ

రాజాం రూరల్: రాజాం నియోజకవర్గంలో కొత్తగా ఓటరుగా నమోదు నిమిత్తం 980 దరఖాస్తులు వచ్చినట్లు ఎన్నికల డీటీ ఈశ్వర శ్రీనివాసశర్మ పేర్కొన్నారు. ఆయన 'ఆంధ్రజ్యోతి'తో మాట్లాడుతూ పలు అంశాలు వివరించారు.

ప్రశ్న: దరఖాస్తు చేసుకున్న వారందరూ అర్హులేనా?

జవాబు: యువత చేసుకున్న దరఖాస్తులను బీఎల్వోలకు ఇచ్చి అర్హులవునో కాదో పరిశీలించాలని కోరాం. ఈ ఏడాది జనవరి ఒకటి నాటికి 18 ఏళ్లు నిండిన వారిని ఓటరుగా నమోదు చేసేందుకు చర్యలు తీసుకుంటాం.

ప్ర: నియోజకవర్గంలో ఇంతవరకు ఎంతమంది ఓటర్లున్నారు?

జ: రాజాం, వంగర, రేగిడి, సంతకవిటి మండలాల్లో 1,99,230 మంది ఓటర్లు ఉన్నారు.

ప్ర: పురుషులు, స్త్రీలు ఎంతమంది? మండలాల వారీగా?

జ: రాజాం మండలంలో పురుషులు 33,374 మంది, స్త్రీలు 31,898 మంది, ఇతరులు 11 మంది ఉన్నారు. వంగరలో పురుషులు 16,393 మంది, స్త్రీలు 15,962 మంది, రేగిడిలో పురుషులు 25,934 మంది, స్త్రీలు 24,944 మంది, ఇతరులు ఇద్దరు, సంతకవిటిలో పురుషులు 25,481 మంది, స్త్రీలు 25,226 మంది, ఇతరులు ఐదుగురు ఓటర్లున్నారు.

ప్ర: నియోజకవర్గ పరిధిలో ఎన్ని బూత్‌లు ఉన్నాయి?

జ: నియోజకవర్గ పరిధిలోని నాలుగు మండలాల్లో 267 పోలింగ్ బూత్‌లు ఉన్నాయి.

ప్ర: ఓటరు నమోదుకు నిర్వహించిన స్పెషల్ డ్రైవ్‌కు స్పందన ఎలా ఉంది?

జ: గత నెల ఒకటి నుంచి 31వ తేదీ వరకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించగా యువత నుంచి స్పందన బాగానే ఉంది.

గ్యాస్ సమాచారం

లక్ష్మీ గ్యాస్ ఏజెన్సీ పరిధిలో ఉన్న వినియోగదారులు ఈనెల 2 వరకు ఆన్‌లైన్‌లో బుక్ చేసుకున్న వారికి గురువారం గ్యాస్ సరఫరా చేస్తామని నిర్వాహకుడు సాయి ప్రశాంత్‌కుమార్ తెలిపారు. ఏవైనా గ్యాస్ సమస్యలుంటే 08941- 251016, 251160, 94905 96519 నెంబర్లలో సంప్రదించాలని కోరారు.

సినిమాలు

రాజాం

అప్సర (ఎ.సి)- ఫిదా
సీతారామా (ఎ.సి)- గౌతమ్‌నంద
సీతారామా (మినీ)- వాసుకి

రెండు నెలలుగా మూసివేత..!

- సిబ్బంది లేక తెరవని హోమియో వైద్యశాల
- ఇబ్బందిపడుతున్న రోగులు


తాళం వేసి ఉన్న హోమియో వైద్యశాల

రాజాంఅర్బన్: సామాజిక ఆసుపత్రిలో నిర్వహిస్తున్న ప్రభుత్వ హోమియో వైద్యశాలను రెండు నెలలుగా మూసివేశారు. ఒక వైద్యాధికారి, అటెండర్‌తో నిర్వహిస్తున్న ఈ హోమియో వైద్యశాలకు ప్రతిరోజూ సుమారు 40 నుంచి 50 మంది వరకు వచ్చి చికిత్సలు పొందేవారు. ఇంగ్లీషు మందుల కంటే హోమియో మందుల వల్ల సమస్య శాశ్వతంగా తగ్గిపోవడమే కాకుండా సైడ్ ఎఫెక్ట్‌లు ఉండవన్న అభిప్రాయంతో ఈ మందులనే వాడేందుకు ఆసక్తి చూపేవారు. అయితే సుమారు పది నెలల కిందట వైద్యాధికారి బదిలీపై వెళ్లిపోగా అతని స్థానంలో కొత్తగా ఎవరినీ నియమించలేదు. అటెండర్‌గా బాధ్యతలు నిర్వహించిన మంగమ్మ హోమియో వైద్యశాలకు వచ్చే వారిని సమస్యలు అడిగి మందులను ఇచ్చేవారు. అయితే ఈమెకు జూన్‌లో జిసిగడాం మండలం సంతవురిటికి బదిలీ అయింది. దీంతో అప్పటి నుంచి హోమియో వైద్యశాలకు తాళాలు పడ్డాయి. హోమియో వైద్యంపై నమ్మకంతో వచ్చే వారికి తలుపులు వేసి ఉండడాన్ని చూసి నిరాశగా వెనుదిరుగుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

భారీ వర్షం.. రైతన్నల హర్షం


రాజాంలో కురుస్తున్న వర్షం, కాలువలు లేక రోడ్డుపై నిలిచిన నీరు

రాజాంరూరల్: రాజాం పరిసర ప్రాంతాల్లో బుధవారం మధ్యాహ్నం భారీ వర్షం కురిసింది. ఈదురుగాలులతో ప్రజలు భయాందోళనలకు గురయ్యారు. వరినాట్లు వేసేందుకు ఎదురు చూస్తున్న తరుణంలో వర్షం కురవడంతో ఉబాలు వేసేందుకు సమాయత్త మవుతున్నారు. రాజాం పట్టణంలోని పలు ప్రాంతాల్లో కాలువలు, సీసీ రోడ్లు లేకపోవడంతో వర్షపునీరు నిల్వ ఉండిపోయి ప్రజల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

ఈదురుగాలులతో...

వంగర: మండలంలోని అన్ని గ్రామాల్లో బుధవారం ఉదయం ఒక్కసారిగా ఈదురుగాలులు వీచి భారీ వర్షం కురవడంతో రైతన్నలు హర్షం వ్యక్తంచేశారు. ఖరీఫ్ కాలం ప్రారంభమై నెల రోజులు గడుస్తున్నప్పటికీ సరైన వర్షాలు లేక ఆకులు, యద మడులు ఎండి పోతున్న సమయంలో ఒక్కసారిగా కురిసిన వర్షం ఎంతో ఉపయుక్తమని రైతులు చెబుతున్నారు. ఈదురుగాలులు, భయంకరమైన శబ్దాలతో వర్షం కురవడంతో పొలాల్లో ఉన్న రైతులు భయాందోళనకు గురై ఇళ్లకు చేరుకున్నారు.


వంగరలో ఈదురుగాలులతో కురుస్తున్న వర్షం

నిలిచిన అతిథి గృహ నిర్మాణ పనులు

రాజాంరూరల్: ఆర్అండ్‌బీ అతిథి గృహం, డీఈ, ఏఈ కార్యాలయాల నిర్మాణ పనులు అర్ధంతరంగా నిలిచిపోయాయి. మూడేళ్ల కిందట రూ.1.05 కోట్లు నిధులను ప్రభుత్వం మంజూరుచేసింది. ఈ నిధులతో పనులు ప్రారంభించినా ఆ తదుపరి పనులకు ఈ నిధుల ఏ మాత్రం చాలవని భావించి పనులు నిలిపివేశారు. అధికారుల అంచనాలు తారుమారవడంతో వ్యయం కూడా పెరిగిందని, దీంతో పనులు నిలిపివేశారన్న వాదనలు వినిపిస్తున్నాయి.. ఇప్పటికైనా తగు చర్యలు తీసుకుని నిర్మాణాన్ని పూర్తి చేయాలని పలువురు పట్టణవాసులు కోరుతున్నారు.


అర్ధంతరంగా నిలిచిన ఆర్అండ్‌బీ అతిథి గృహం

అదనపు నిధులతో ప్రతిపాదనలు



అతిథిగృహం, కార్యాలయాల భవనాల పూర్తికి అదనంగా రూ.1.25 కోట్లు అవసరం. ఈ మేరకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించాం. నిధులు మంజూరైన వెంటనే పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకోనున్నాం.

-బి.నాగభూషణరావు, ఏఈ

ఘనంగా పింగళి వెంకయ్య జయంతి


ఉపాధ్యాయులను సత్కరిస్తున్న దృశ్యం

మాధవరాయపురం(సంతకవిటి): జాతీయ పతాక రూపశిల్పి పింగళి వెంకయ్య జయంతిని స్థానిక ప్రాథమిక పాఠశాలలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఎం కుదమ తిరుమల రావు జాతీయ పతాకం గొప్పతనాన్ని వివరించారు. ఈ సందర్భంగా ఇక్కడి నుంచి బదిలీ అయిన తోలేటి రాజరత్నాన్ని ఉపాధ్యాయులు, విద్యార్థులు సత్కరించారు. అలాగే హెచ్ఎం తిరుమలరావును, సహాపాధ్యాయుడు అప్పలనాయుడులను సన్మానించారు. కార్యక్రమంలో విద్యాకమిటీ వైస్ చైర్మన్ పిసిని తులసి, విశ్రాంత ఉపాధ్యాయుడు చింత రామ్మూర్తి, అంగన్‌వాడీ కార్యకర్త బి.అనూరాధ, గ్రామపెద్దలు గిరడ ఆదినారాయణ, రవి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

తల్లిపాలతో బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యం


మాట్లాడుతున్న దవళ లక్ష్మి

కంచరాం(రాజాంరూరల్): పుట్టిన బిడ్డ ఆరోగ్యంగా ఉండాలంటే తల్లిపాలు ఏడాది వరకు అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆగూరు సెక్టార్ ఐసీడీఎస్ సూపర్‌వైజర్ దవళ లక్ష్మి అన్నారు. బుధవారం కంచరాంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. బిడ్డ జన్మించిన వెంటనే తల్లిపాలు అందించినట్లయితే ఆరోగ్యంగా ఉంటారన్నారు. బాలింతలు అందరూ ఈ విషయంపై అవగాహన చేసుకోవాలన్నారు. ప్రభుత్వం శిశుమరణాల నివారణకు అన్ని చర్యలు తీసుకుంటోందని పుట్టిన బిడ్డల విషయంలో కూడా తల్లులు జాగ్రత్తలు తీసుకునేలా చైతన్యపరచడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

మొక్కలతోనే పర్యావరణ పరిరక్షణ

వంకాయలగెడ్డ (వీరఘట్టం): పర్యావరణ పరిరక్షణకు మొక్కలు దోహదం చేస్తాయని, అందువల్ల ప్రతి ఒక్కరూ మొక్కల పెంపకాన్ని స్వీకరించాలని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి నిమ్మక జయకృష్ణ అన్నారు. కత్తులకవిటి పంచాయతీ వంకాయలగెడ్డ గిరిజన గ్రామంలో బుధవారం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వాతావరణం సమతుల్యతకు మొక్కలు ఎంతైనా ఉపయోగపడతాయని చెప్పారు. మొక్కలను నాటడంతో పాటు వాటిని సంరక్షించేందుకు బాధ్యత తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో స్థానికులు పాల్గొన్నారు.


మొక్కలు నాటుతున్న నిమ్మక జయకృష్ణ

ఆంధ్రజ్యోతి

4

శ్రీకాకుళం సిటీ

గురువారం 3 ఆగస్టు 2017

పాతశ్రీకాకుళం ● బలగ ● శ్రీకాకుళం టౌన్ ● ఏడురోడ్ల జంక్షన్

9 నుంచి మహిళలకు ఉపాధి శిక్షణ

పాత శ్రీకాకుళం: ఆంధ్రాబ్యాంక్ గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిరుద్యోగ మహిళలకు టైలరింగ్, బ్యూటీపార్లర్ నిర్వహణలో ఈ నెల 9 నుంచి ఉచిత శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు సంస్థ డైరెక్టర్ బగాన శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు శ్రీకాకుళం జిల్లాకు చెందినవారై ఉండాలన్నారు. 18-35 సంవత్సరాల మధ్య వయస్సు గల వారు... కనీసం చదవడం, రాయడం వచ్చినవారు అర్హులని చెప్పారు. శిక్షణ కాలంలో ఉచిత వసతి, భోజన సదుపాయాలు కల్పిస్తామన్నారు. ఆసక్తి గల వారు 08942-222234, 08942-222369 నంబర్లకు ఫోన్‌చేసి పేర్లు నమోదుచేసుకోవాలన్నారు.

పంచ్ పడితే ఒట్టు..!

వెంటాడుతున్న సాఫ్ట్‌వేర్ లోపాలు

దృష్టిసారించని విద్యాశాఖ

పాఠశాలల్లో బయోమెట్రిక్ అపహాస్యం

తాజాగా ప్రాథమిక స్కూళ్లకు అందజేత



(శ్రీకాకుళం సిటీ)

ఎంతో ఆర్భాటంగా ప్రారంభించిన బయోమెట్రిక్ విధానం శ్రీకాకుళం నగర పాలక సంస్థలో సక్రమంగా అమలుకావడం లేదు. ఐరిస్ పరికరం సాఫ్ట్‌వేర్ సరిగా లేదని... అందుకే ఈ పరిస్థితి ఉందని ఉపాధ్యాయులే అంటుంటే...కాదు పరికరాలపై ఉపాధ్యాయులకు అవగాహన లేమి కారణంగా ఈ పరిస్థితి నెలకొందని విద్యాశాఖ అధికారులు చెబుతున్నారు. మొత్తమ్మీద ఐరిస్ పరికరాలు మూలనపడ్డాయి. ఆపై జవాబుదారీ వ్యవస్థకు...పారదర్శకతకు అడుగడుగునా వెక్కిరిస్తున్నాయి.

● నగరంలో ఇదీ పరిస్థితి

శ్రీకాకుళం నగరంలో ఏడు నగర పాలక ఉన్నత పాఠశాలలు, 33 నగర పాలక సంస్థ ప్రాథమిక పాఠశాలలున్నాయి.ఈ పాఠశాలల్లో 11 వేల మంది విద్యార్థులు చదువుతున్నారు. వీటిలో ఉన్నత పాఠశాలలకు ఐదు నెలల క్రితమే బయోమెట్రిక్ పరికరాలు అందుబాటులో ఉంచగా ...ప్రాథమిక పాఠశాలలకు ఐదురోజుల కిందటే వచ్చాయి. పాఠశాలల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు హాజరయ్యే సమయం...తిరిగి వెళ్లే సమయాన్ని నమోదు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం బయోమెట్రిక్ విధానాన్ని అన్ని ప్రభుత్వ ఉన్నత, ప్రాథమికోన్నత పాఠశాలల్లో ఈ ఏడాది ప్రారంభించింది.ఆయా పరికరాల పనితీరు. వినియోగంపై నామమాత్రపు అవగాహన కల్పించారని, ఫలితంగా నమోదు ప్రక్రియపై పూర్తిస్థాయిలో అవగాహన లేదని ఉపాధ్యాయులే అంటున్నారు. వాస్తవానికి ఫిబ్రవరిలో ప్రారంభమైన విధానం పూర్తిస్థాయిలో ఈ విద్యా సంవత్సరం ప్రారంభం నాటి నుంచి అమలు చేయాలని నిర్ణయించారు. ఈ నేపథ్యంలో ఐదు నెలల ముందుగా అవగాహన కల్పిస్తే అప్పట్లో సమస్య రాలేదా అనేదే కాకుండా కొందరు సొంత పనుల కోసం దీనిపై అంతగా దృష్టి సారించలేదనేది అధికారుల వాదన.

● ఇరువురికీ ఇబ్బందులు...

బయోమెట్రిక్ విధానం కారణంగా ఇటు ఉపాధ్యాయులు, అటు విద్యార్థులకు నిత్యం ఇబ్బందులు తప్పడం లేదు. పాఠశాలలు ప్రారంభమై నెలన్నర గడిచినా ఇప్పటివరకూ ఆధార్ నంబర్లు నమోదు చేయడానికి పరికరాలు సహకరించడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వేసవి సెలవుల్లో ఉన్న వివరాలు తప్ప కొత్తగా చేరిన ఒక్క విద్యార్థి వివరాలు అందులో లేవు. ఉపాధ్యాయులు నిత్యం తమ వంతుగా క్రమం తప్పక వాటిపై ప్రయోగాలు చేస్తున్నే ఉన్నారు. పూర్తిస్థాయిలో అవగాహన లేకపోవడంతో అవి ప్రస్తుతం మూలనపడి అలంకారప్రాయంగా మారాయి. ప్రతీ రోజూ ఉదయం వచ్చినప్పుడు వాటిని పరిశీలించడం, ఆనక అవి పనిచేయక తిరిగి వెళ్లిపోవడం అయ్యవార్ల వంతయ్యింది. నాసిరకం పరికరాలు...ఆపై సాఫ్ట్‌వేర్ సమస్యలతో ఇవి పనిచేయడం లేదని ఉపాధ్యాయులు అంటున్నారు. తాము నిత్యం నిర్దేశిత సమయానికే వచ్చేస్తున్నామని చెబుతున్నారు. ఇప్పటికైనా సదరు బయోమెట్రిక్ యంత్రాలను తక్షణమే మరమ్మతులు చేయించాలని కోరుతున్నారు.

● నిరుపయోగంగా ఐరిస్ యంత్రాలు....

విద్యార్థుల వివరాలు వేలిముద్రల ద్వారా సేకరణ కాని వారి సౌకర్యార్థం అత్యాధునిక సౌకర్యాలతో ఒక ట్యాబ్‌ను ఐరిస్(కనురెప్పను స్కాన్ చేసే) పరికరాలను నగరంలోని అన్ని ఉన్నత పాఠశాలలకు అందజేశారు. అంతవరకూ బాగానే ఉంది. అసలు సమస్య అక్కడే ఉంది. సదరు యంత్రాలు నేడు ప్రస్తుతం బీరువాల్లో మూలనపడి ఉన్నాయి. విద్యార్థుల వివరాల నమోదు పూర్తయితే వాటిని వినియోగిస్తామని, లేకుండా వీటి వినియోగం కష్టసాధ్యమని అంటున్నారు. ఆయా యంత్రాలకు సంబంధించిన సాఫ్ట్‌వేర్‌ను పూర్తిగా పరిశీలించి ఆపై వాటిని అందజేయాలని ఉపాధ్యాయులు కోరుతున్నారు. విద్యాశాఖ అధికారులు చొరవ చూపి వేలాది రూపాయలు వెచ్చించి పాఠశాలల్లోకి అందుబాటులోకి తీసుకొచ్చిన బయోమెట్రిక్ విధానంపై ఉపాధ్యాయులకు అవగాహనతో పాటు అందుబాటులోకి తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

● ఎలాంటి ఇబ్బందులు లేవు

ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో ఎటువంటి ఇబ్బంది లేదు.మా బాధ్యతలను సక్రమంగా నిర్వర్తిస్తున్నాం. అధికారులు తీసుకున్న నిర్ణయం సరైనదే. అయినా అమలులో విఫలమయ్యారు. నాసిరకం పరికరాలు, సాఫ్ట్‌వేర్ సమస్యలను సరిచేసి అమలుచేయాలి. అప్పుడే అటు ఉపాధ్యాయులు, ఇటు విద్యార్థులకు ఆమోదయోగ్యంగా ఉంటుంది.

పట్నాయక్, పీఆర్‌టీయూ నగర కార్యదర్శి

పేదలపై భారం మోపుతున్న మోదీ విధానం

శ్రీకాకుళం సిటీ: దేశప్రజలకు ప్రధాని మోదీ అసలు రంగు బయటపడుతోందని.. 2019 ఎన్నికల నాటికి మోదీ విశ్వరూపం వెల్లడవుతుందని పీసీసీ అధికార ప్రతినిధి రత్నాల నరసింహమూర్తి అన్నారు. మోదీ ప్రధానమంత్రి అయిన తర్వాత వరుసగా పేద, మధ్యతరగతి ప్రజలపై ఆయన మోపిన భారాలు నాభూతో నా భవిష్యత్ అని.. పెరుగుతున్న ధరలు ఆయన నైజాన్ని తెలియజేస్తున్నాయన్నారు. 2019 ఎన్నికల్లో మోదీకి ప్రజలు బుద్ధి చెబుతారని చెప్పారు.

రేపటి నుంచి ప్యానల్ న్యాయవాదులకు శిక్షణ

శ్రీకాకుళం లీగల్ : జిల్లాలోని ప్యానల్ న్యాయవాదులకు రెండు రోజుల పాటు శిక్షణనివ్వనున్నట్లు జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కె.శ్యామలాదేవి చెప్పారు. ఈమేరకు సంస్థ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో ఆమె మాట్లాడుతూ జాతీయ, రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థల ఆదేశాలమేరకు జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 5, 6 తేదీల్లో రెండు రోజులపాటు ప్యానల్ న్యాయవాదులకు శిక్షణ ఇవ్వనున్నామన్నారు. పలు అంశాలపై అవగాహన కల్పించనున్నట్టు ఆమె తెలిపారు. ప్యానల్ న్యాయవాదులు ఈ అవకాశాలన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు.

శ్రీకాకుళం రైతుబజార్ ధరలు

కూరగాయలు	ధర(కిలో) రూ...
టమోటా	రూ. 46
వంకాయలు	రూ. 33
బెండకాయలు	రూ. 32
పచ్చిమిర్చి	రూ. 55-62
బీరకాయలు	రూ. 26
కాలీఫ్లవర్	రూ. 35
క్యాబేజీ	రూ. 16
క్యారెట్	రూ. 26
దొండకాయలు	రూ. 30
పచ్చిబఠాని	రూ. 32
ఉల్లి	రూ. 20
బీన్స్	రూ. 45
గోరుచిక్కుడు	రూ. 34
బంగాళదుంప	రూ. 12
అరటికాయ(జత)	రూ. 18
చామదుంప	రావడం లేదు
ఎర్రదుంపలు	రూ. 25
నూల్‌కోల్ దుంప	రూ.20
బీట్‌రూట్	రూ. 29
కీర	రూ. 25
ఫ్రెంచ్‌బీన్స్	రూ. 40
కాకరకాయలు	రూ. 28
అల్లం	రూ. 50
గోల్కొండచిక్కుళ్లు	రూ. 34-42
స్వీట్‌పొటాటో	రూ. 16
వెల్లులి	రూ. 55
క్యాప్సీకం	రూ. 50

ఫలించిన రిమ్స్ కార్మికుల పోరాటం

శ్రీకాకుళం సిటీ: రిమ్స్ కార్మికుల పోరాటం ఎట్టకేలకు ఫలించింది. పది రోజులుగా రిలే నిరాహార దీక్షలు చేపడుతున్న కార్మికులకు న్యాయం జరిగింది. బుధవారం కార్మికులకు కాంట్రాక్టర్ వద్ద నుంచి పిలుపు వచ్చింది. దీంతో రిమ్స్ డైరెక్టర్ కృష్ణవేణి సమక్షంలో చార్టర్ ఆఫ్ డిమాండ్స్ పై చర్చ జరిగింది. ఈ చర్చల్లో రిమ్స్ డైరెక్టర్ కార్మికుల పక్షాన కాంట్రాక్టర్‌తో మాట్లాడారు. కొత్త కార్మికులు 90 మందికి ఒక్కొక్కరికి రూ. వెయ్యి వంతున వేతనాలు పెంచారు. ఇప్పటి వరకు వేతనాల్లో కోత పెట్టిన డబ్బులు చెల్లించడానికి అంగీకరించారు. ఇక నుంచి ముంబాయి నుంచి కాకుండా విశాఖపట్నం నుంచి అందరికి ఒకే సారి వేతనాలు వేస్తామని కాంట్రాక్టర్ చెప్పారు. ఇప్పటివరకు పీఎఫ్‌లు, ఈఎస్‌ఐలు సక్రమంగా చెల్లించనివారికి సరిచేస్తామని, ప్రభుత్వం ఇచ్చిన బడ్జెట్ ఇచ్చినా, ఇవ్వకపోయినా వేతనాలు ప్రతి నెలా చెల్లిస్తానని కాంట్రాక్టర్ చెప్పారు. వేతనాలు పెంపుతో కార్మికులను కొత్త ఉత్సాహం కనిపించింది. దీక్షల్లో కూర్చున్న కార్మికులకు కాంట్రాక్టర్ ప్రతినిధులు రమేష్‌నాయుడు, దేవేంద్రరావు నిమ్మరసం ఇచ్చి విరమింపజేశారు. కార్యక్రమంలో సీఐటీయూ డివిజన్ ఉపాధ్యక్షుడు డి.గణేష్, ప్రతినిధులు డి.సింహాచలం, ఎ.శ్యామల, పెద్దఎత్తున కార్మికులు పాల్గొన్నారు.



దీక్ష శిబిరం వద్ద మాట్లాడుతున్న కాంట్రాక్టర్

'కళింగకోమట్లకు న్యాయం చేసింది టీడీపీయే'

శ్రీకాకుళం సిటీ: కళింగకోమట్లను అన్నివిధాలా ప్రోత్సహిస్తున్నది, వారిని గౌరవిస్తున్నది టీడీపీయేనని నగర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదారపు వెంకటేష్, చిట్టి నాగభూషణం అన్నారు. రాష్ట్ర హస్తకళల సంస్థ డైరెక్టర్ ఇప్పిలి తిరుమలరావు జన్మదినం పురస్కరించుకొని బుధవారం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో వీరు మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు కళింగకోమట్లను బీసీల్లో చేర్చి ఎంతోమేలు చేశారన్నారు. ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి కళింగకోమట్లను ప్రోత్సహిస్తున్నారన్నారు. ప్రస్తుతం ఇప్పిలి తిరుమలరావు రాష్ట్ర స్థాయి పదవిలో ఉండగా గతంలో జామి భీమశంకర్ ఏయూ సిండికేట్ మెంబర్‌గా, ఇప్పిలి శేషగిరిరావును ఖాదీబోర్డు వైస్‌చైర్మన్‌గా, పైడిశెట్టి జయంతిని మున్సిపల్ చైర్మన్‌గా అవకాశమిచ్చారని వివరించారు.

వెలుగునివ్వని ఎల్ఈడీ విద్యుత్ లైట్లు



(అరసవల్లి)

నగరంలో కొద్దిరోజులుగా దొంగలు హల్‌చల్ చేస్తున్నారు. రాత్రీ, పగలూ అన్న తేడా లేకుండా రెచ్చిపోతున్నారు. వీరికి చేయూత నందిస్తున్నట్లు వీధిలైట్లు వీధిలైట్లు ఎక్కడికక్కడే మరమ్మతులకు గురవుతున్నాయి. గుజరాతీపేటలో ఎల్ఈడీ లైట్లు వేసి కనీసం నాలుగు మాసాలైన కాలేదు. అప్పుడే అవి పాడయ్యాయి. విద్యుత్ ఆదా అవుతుందన్న ఉద్దేశ్యంతో వీటిని వేసినప్పటికీ, సరైన నిర్వహణ లేక పోవడంతో పనిచేయడం మానేస్తున్నాయి. గత నెల రోజులుగా గుజరాతీపేట స్టేట్ బ్యాంకు వెనుక వీధిలోని ఎల్ఈడీ దీపాలు వెలగడం లేదు. స్థానికులు నగరపాలక సంస్థ అధికారులకు ఫిర్యాదు చేసినా ఫలితం లేకపోయిందని వాపోతున్నారు. దొంగతనాలు జరుగుతుండడంతో భయాందోళనకు గురవుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వీధిలైట్లు వేయాలని కోరుతున్నారు.



ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమిస్తే ఈ చలానా

శ్రీకాకుళం క్రైం:కొద్ది రోజుల్లో నగరంలోని ఈ చలానా ప్రవేశ పెడుతున్నట్లు జిల్లా ఎస్పీ త్రివిక్రమవర్మ ప్రకటించారు. మంగళవారం ఉదయం ఎస్పీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నగరంలో ట్రాఫిక్ అతిక్రమించినా... నోపార్కింగ్‌లో వాహనాలు నిలిపినా జరిమానా విధిస్తామన్నారు. ఇందుకుగాను ఈ చలానాను ప్రవేశపెడుతున్నామన్నారు. నో పార్కింగ్ వాహనం ఉండగానే ఆన్‌లైన్ చలానా విధించి వాహనదారుడికి అందించనున్నట్టు చెప్పారు. దగ్గరలోని మీ సేవా కేంద్రాలకు వెళ్లి జరిమానా కట్టాలని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికే నగరంలోని పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేశామని... నిబంధనలు అతిక్రమిస్తే కఠినచర్యలు తప్పవన్నారు.

అయ్యప్పస్వామి ఆలయంలో పూజలు

బలగ (పాతశ్రీకాకుళం): బలగ అయ్యప్పస్వామి ఆలయంలో శ్రావణమాసం సందర్భంగా బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు దేవరకొండ శంకరనారాయణశర్మ ఆధ్వర్యంలో శ్రీమహలక్ష్మి అమ్మవారికి కుంకుమార్చనలు జరిపారు. సింధూరనాగావల్లి దళాలతో పూజలు, మన్యుసూక్త పారాయణంతో పూజలు, స్వామివారికి ప్రత్యేక అలంకరణ చేపట్టారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు రాజారావు, చిరంజీవులు, రాంబాబు తదితరులు భక్తులకు ఇబ్బంది కలుగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

రామకోటికి ఏయూ డాక్టరేట్


ప్రదానం చేస్తున్న దృశ్యం

కలెక్టరేట్: నరసన్నపేట ఎంఎల్ఆర్ నాయుడు డిగ్రీ కళాశాలలో తెలుగు అధ్యాపకుడిగా పనిచేస్తున్న రామకోటి శాంతారావుకు ఆంధ్ర విశ్వకళాపరిషత్ డాక్టరేట్‌ను అందించింది. జలుమూరు మండలం తిమడాం గ్రామానికి చెందిన శాంతారావు ఆంధ్రవిశ్వవిద్యాలయం దూరవిద్యావిభాగంలో తెలుగుశాఖలో పనిచేస్తున్న ప్రొఫెసర్ వెలమల సిమ్మన్న ఆధ్వర్యంలోని పూర్ణచంద్రరచనలపై పరిశోధన చేశారు. శాంతారావు 40ఏళ్ల సాహిత్యగమనంలో వందకు పైగా గ్రంథ రచనలు ఉన్నాయి. దీంతో ఏయూ స్నాతకోత్సవంలో త్రిపురనేని గోపిచంద్ మెమోరియల్ గోల్డ్‌మెడల్‌ను కూడా ఈయనకు ప్రకటించింది. డాక్టరేట్ పొందిన శాంతారావుకు కళాశాల కరస్పాండెంట్ బాలభూపాలనాయుడు, ప్రిన్సిపాల్ వి.చంద్రశేఖరరావు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు అభినందనలు తెలిపారు.

గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షలు నేరం

శ్రీకాకుళం లీగల్ : గర్భస్థ శిశు లింగ నిర్ధారణ పరీక్షలు చట్టరీత్యా నేరమని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కె.శ్యామలాదేవి చెప్పారు. బలగలోని సాయిబాలాజీ ఎడ్యుకేషనల్ శిక్షణ కేంద్రంలో బుధవారం నిర్వహించిన న్యాయవిజ్ఞాన సదస్సుకు ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆమె మాట్లాడుతూ ఇటువంటి నిర్ధారణ పరీక్షలు చేసినట్లయితే వైద్యులతో పాటు సంబంధిత యాజమాన్యాలపై కఠినచర్యలు తీసుకుంటామన్నారు. నిందితులకు 3 సంవత్సరాల జైలుశిక్షతో పాటు జరిమానా విధిస్తామన్నారు. గర్భంలోనున్న ఆడపిల్లలను నిర్మూలించడం వల్ల సమాజంలో అసమానతలు ఏర్పడతాయన్నారు.ఆడపిల్లలను రక్షించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. అనంతరం పలు చట్టాల గురించి వివరించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ గురయ్య, న్యాయవాది ఇందిరాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న న్యాయమూర్తి శ్యామలాదేవి

నగరపాలక సంస్థ అధికారుల ఫోన్ నంబర్లు

పీవీ శోభ ఐఏఎస్ - కమిషనర్	9849905787
నూకేశ్వరరావు - సహాయ కమిషనర్	9849908099
డి.భాస్కరరావు- ప్రజారోగ్య అధికారి	9849906972
జి.వెంకటేశ్వరరావు - ఇంజనీర్	9000902338
దేవకుమార్ - సహాయ సిటీ ప్లానర్	9949996081
కిశోర్‌కుమార్- ప్రణాళిక అధికారి	8897626999
జగన్మోహనరావు-మెప్మా అధికారి	9701385743
అప్పలస్వామి - పట్టణ సర్వేయర్	9849906967
డి.గణేష్- శానిటరీ ఇన్‌స్పెక్టర్	8919228847
ప్రకాష్- శానిటరీ ఇన్‌స్పెక్టర్	9849908966



శ్రీకాకుళం నగరంలో నేర సంస్కృతి పెరుగుతోంది. పోలీసులకు సరికొత్త సవాళ్లు ఎదురవుతున్నాయి. దొంగతనాలు, సైబర్ నేరాలు, పేకాట శిబిరాలు, ఈవ్‌టీజింగ్, ట్రాఫిక్ ఇలా అన్నీ ముప్పేట దాడి చేస్తున్నాయి. దీంతో పోలీస్ సిబ్బంది కంటిమీద కునుకు లేకుండా గడుపుతున్నారు. ఇబ్బందులను అధిగమించి నేర నియంత్రణకు పాటుపడుతున్నారు. పోలీసులు ముందస్తు హెచ్చరికలు జారీచేస్తున్నా ప్రజలు పెడచెవిన పెడుతుండడంతో తీవ్రంగా నష్టపోతున్నారు. ప్రజా భాగస్వామ్యంతో నేర నియంత్రణ సాధ్యమని పోలీసులు స్పష్టం చేస్తున్నారు.

నేర సవాళ్లు..!

నగరంలో పెరుగుతున్న నేరాలు
కంటిమీద కునుకు లేకుండా గడుపుతున్న పోలీసులు

(శ్రీకాకుళం క్రైం)

నగరంలో దొంగతనాలు జోరుగా జరుగుతున్నాయి. తాళాలు వేసిన ఇళ్లనే టార్గెట్ చేస్తూ దొంగలు దోచుకుంటున్నారు. మరో పక్క సైబర్ నేరాలు కూడా వెలుగుచూస్తున్నాయి. దీంతో పోలీసులకు కంటిమీద కునుకు లేకుండా పోతోంది. ఎప్పుడు ఏ ఫిర్యాదు వస్తుందోనని సిబ్బంది భయపడిపోతున్నారు. ప్రజలకు ముందస్తు అవగాహన కల్పిస్తున్నా ఫలితం లేకపోవడంతో తలలు పట్టుకుంటున్నారు.

● ఒంటరి ఇళ్లే టార్గెట్

నగరం భారీగా విస్తరిస్తోంది. కాలనీలు అభివృద్ధి చెందుతున్నాయి. శివారు ప్రాంతాల్లో ఇళ్ల నిర్మాణం కూడా జరుగుతోంది. ఈ నేపథ్యంలో శివారుగా...ఒంటరిగా ఉన్న ఇళ్లపై దొంగలు నిఘా పెడుతున్నారు. పగటిపూట రెక్కీ నిర్వహించి తమ పని కానిచ్చేస్తున్నారు. వరుసగా జరుగుతున్న దొంగతనాల ఘటనల నేపథ్యంలో అంతర్ రాష్ట్రాల ముఠాల పనేనని పోలీసులు అనుమానిస్తున్నారు.ఆగంతకులు అనుమానం రాకుండా ఉండేందుకు ఆటోలను ఆశ్రయిస్తున్నట్టు తెలుస్తోంది. దీనిపై ఇప్పటికే పోలీసులు ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పించారు. ఆటోల్లో ప్రయాణిస్తున్నప్పుడు వారి కదలికలు అనుమానంగా ఉన్నా వెంటనే పోలీసులను సంప్రదించాలని ఆటోడ్రైవర్లకు సూచిస్తున్నారు.

● వెలుగుచూస్తున్న పేకాట శిబిరాలు

నగరంలో జూదమాటలు, క్రికెట్ బెట్టింగ్ శిబిరాలు కూడా వెలుగుచూస్తున్నాయి. ఇటీవల వరుసగా పేకాటరాయుళ్ల పట్టుబడిన సంగతి తెలిసిందే. నగరంలోని హోటళ్లు, లాడ్జీలను వేదికగా చేసుకొని కొంతమంది పేకాట శిబిరాలు నడుపుతున్నట్టు పోలీసుల దాడులతో తేటతెల్లమైంది.

● రెచ్చిపోతున్న ఆకతాయిలు

నగరానికి చుట్టుపక్కల పదిహేను మండలాల నుంచి విద్యార్థులు చదువుకోసం వస్తుంటారు. వీరంతా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణిస్తుంటారు. ఈ నేపథ్యంలో విద్యార్థినులు ఆకతాయిల బారిన పడుతున్నారు. కొంతమంది యువకులు బస్సుల్లో వేలాడుతూ ప్రయాణించడం...విద్యార్థినుల పట్ల అనుచితంగా ప్రవర్తించడం ఇబ్బందికరంగా మారుతోంది. కొన్నిసార్లు ఆర్టీసీ సిబ్బందిపై తిరగబడుతున్న సందర్భాలున్నాయి. అలాగే నగరంలోని ప్రధాన కూడళ్లతో పాటు విద్యాసంస్థలకు వెళ్లే మార్గంలో కొంతమంది ఆకతాయిలు విద్యార్థినుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నారు. వీటన్నింటిపైనా పోలీసులు నిఘా పెట్టాల్సిన అవసరముంది.

● మత్తులో యువత..

డ్రంకన్ డ్రైవ్ కేసుల్లో పట్టుబడుతోంది ఎక్కువగా యువత. అందులో మైనర్లే అధికం. డ్రైవింగ్ లైసెన్స్ లేకున్నా పిల్లలకు తల్లిదండ్రులకు ద్విచక్రవాహనాలు, కార్లు వంటి వాటిని అప్పగిస్తున్నారు. ఫలితంగా వారు ప్రమాదాలబారిన పడుతున్నారు. విలువైన ప్రాణాలు కోల్పోతున్నారు. ఇటీవల నగరంలో పోలీసుల డ్రంకన్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడింది యువతే. వారి భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకొని పోలీసులు వారికి, వారి తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ ఇచ్చి వదిలేశారు.

● ట్రాఫిక్ నియంత్రణ కత్తిమీద సామే

నగరంలో ట్రాఫిక్ నియంత్రణ కత్తిమీద సాముగా మారుతోంది. రోడ్ల విస్తరణకు నోచుకోకపోవడంతో ట్రాఫిక్ ఇబ్బందులు ఎదురవుతున్నాయి. గంటల తరబడి ట్రాఫిక్‌లో చిక్కుకోవాల్సి వస్తోంది. ప్రధానంగా డేఅండ్‌నైట్ జంక్షన్, ఏడురోడ్ల కూడలి, సూర్యమహల్ జంక్షన్, పొట్టి శ్రీరాములు జంక్షన్, రామలక్ష్మణ్ కూడలిలో ట్రాఫిక్ చిక్కులు అధికంగా ఉన్నాయి. ఈ ప్రాంతాలన్నింటినీ అనుసంధానిస్తూ ఇన్నర్ రింగ్ రోడ్డు నిర్మాణానికి టెండర్ల ప్రక్రియ పూర్తయినా ఇంతవరకూ పనులు పట్టాలెక్కలేదు.



● పంజా విసురుతున్న సైబర్ నేరగాళ్లు

ఇటీవల సైబర్ నేరాలు జోరందుకుంటున్నాయి. మోసపోయిన వారు ఉంటే..ఎంత సులభంగా మోసం చేయవచ్చో సైబర్ నేరగాళ్లు చేసి చూపిస్తున్నారు. ముందుగా అందమైన వాయిస్‌తో తాము బ్యాంకు సిబ్బందమని నమ్మబలుకుతున్నారు. మీ ఏటీఎం బ్లాక్ అయ్యిందని..ఖాతా క్లియరెన్స్ చేపట్టాలని.. లేటుచేస్తే ఖాతా నిలిచిపోతుందని చెబుతున్నారు. ఖాతా నంబర్, ఏటీఎం నంబర్ చెబితే క్లియర్ చేస్తామని అవతలి వ్యక్తి కోరిన వెంటనే ఇచ్చేస్తున్నారు. చెప్పిన మరుక్షణమే ఖాతా నుంచి నగదు డ్రా అవుతోంది. దీంతో బ్యాంకు అధికారులను ఆశ్రయించినా ఫలితం లేకపోతోంది. బాధితుల్లో కొంతమంది విద్యాధికులు, వ్యాపారులు, ఉద్యోగులు ఉండడం విచారకరం. బ్యాంకు అధికారులకు వివరాలు కావాలంటే నేరుగా అడుగుతారని..ఫోన్‌లో అడగరని..అపరిచిత వ్యక్తులు ఫోన్‌చేస్తే వివరాలు ఇవ్వొద్దని పోలీస్ సిబ్బంది ముందస్తు హెచ్చరికలు జారీచేస్తున్నా పెడచెవిన పెడుతున్నారు. ఫలితంగా ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతున్నారు.


నగరంలో వాహనాల రద్దీ



అపరాధ రుసుంతో పరీక్ష ఫీజు చెల్లించుకునే అవకాశం

శ్రీకాకుళం సిటీ: ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం ఆధ్వర్యంలో నిర్వహించే సప్లమెంటరీ పరీక్షలు సెప్టెంబర్ 20 నుంచి ప్రారంభమవుతాయని.... పదోతరగతి, ఇంటర్ పరీక్షలకుగాను రూ. 50 అపరాధరుసుంతో సెప్టెంబర్ 5లోగా పరీక్ష ఫీజు చెల్లించుకోవచ్చని ఓపెన్ స్కూల్స్ జిల్లా సమన్వయకర్త గురువారం ఒక ప్రకటనతో తెలిపారు. ఎస్ఎస్సీ పరీక్షలకు సబ్జెక్ట్ ఒక్కంటికి రూ. 100, ఇంటర్ పరీక్షలకు సబ్జెక్ట్ ఒక్కంటికి రూ. 150 చొప్పున అపరాధరుసుం రూ. 50 చెల్లించాల్సి ఉంటుందన్నారు. మీసేవ, ఏపీ ఆన్‌లైన్ ద్వారా చెల్లించాలన్నారు.


మహిళా సంఘ సభ్యులతో ప్రియమాధవి

మహిళాభివృద్ధితోనే దేశ ప్రగతి

గార : మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలని...మహిళాభివృద్ధితోనే దేశాభివృద్ధి సాధ్యమని ఢిల్లీకి చెందిన యునైటెడ్ నేషన్ ఉమెన్ కన్సల్టెంట్ ప్రియామాధవి మాట్లాడుతూ మహిళలు స్వయం ఉపాధి పథకాలపై దృష్టిసారించాలన్నారు. మండలంలో అమలవుతున్న పథకాలు బాగున్నాయని కితాబిచ్చారు. గార వెలుగు కార్యాలయంలో బుధవారం మహిళా సమైఖ్యా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రియామాధవి మాట్లాడుతూ మహిళలు ఇంకా రాజకీయ రంగంలో అభివృద్ధి సాధించాలన్నారు. ఈ సమావేశంలో డీఆర్‌డీఏ , ఏపీడీ డీఎస్ ఆర్ఎస్ మూర్తి, వెలుగు ఏపీఎం జి.శ్రీధర్, ఎంఎంఎస్ అధ్యక్షురాలు టి.సుశీల, ఇతర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

మౌలిక వసతులకల్పనకు ప్రాధాన్యం

వనుమువానిపేట(గార) : గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సౌకర్యాలు కల్పనకు ప్రభుత్వం ప్రాధాన్యమిస్తుందని అరసవల్లి డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ వీఎస్ గిరి, జిల్లా టీడీపీ ఎస్సీ విభాగం ప్రధాన కార్యదర్శి గోర సురేష్, శ్రీకూర్మం పీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ చైర్మన్ మైగాపు ప్రభాకరరావు పేర్కొన్నారు. బుధవారం శ్రీకూర్మం పంచాయతీ వనుమువానిపేటలో ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి మంజూరు చేసిన రూ. 10లక్షల నిధులతో 140 మీటర్లు పొడవునా సీసీ రోడ్డు నిర్మాణం పనులకు వారు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీకూర్మం పంచాయతీలో ఎమ్మెల్యే గుండ లక్ష్మిదేవి ఇతర ప్రజాప్రతినిధుల సహకారంతో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు కోరాడ వెంకటరావు, స్థానిక పెద్దలు దాలప్పడు, నీలం, అసిరినాయుడు తదితరులు పాల్గొన్నారు.


భూమిపూజ నిర్వహిస్తున్న దృశ్యం

గార మండల అధికారుల ఫోన్ నంబర్లు

ఎ.సింహాచలం	తహసీల్దారు	8499886055
పక్కి కాంతారావు	ఎంపీడీవో	8790007906
బి.గణేష్	సబ్ ఇన్‌స్పెక్టర్	9440795821
పైల నవీన్	వ్యవసాయాధికారి	8886612700
రామ్మోహనరావు	ఈవోపీఆర్డీ	8978914770
జి.శ్రీధర్	వెలుగు ఏపీఎం	8008803885
సీహెచ్ నారాయణరావు	ఏపీవో	8790007882
ఎం.భాస్కరరావు	ఎంఈవో	9502599890
ఫణీంద్రకుమార్	ట్రాన్స్‌కో ఏఈ	9440812431
శంకరరావు	హౌసింగ్ ఏఈ	7093930244
పి.గోవిందరావు	మండల ఇంజనీర్	9441478870
సీహెచ్ గోవిందరావు	ఆర్అండ్‌బీ ఏఈ	9440416921
కె.నారాయణమూర్తి	పశు వైద్యాధికారి	9985109363
డాక్టర్ పి.జగదీష్	ఆయుష్ వైద్యులు	9493764553


నగరంలో భారీగా కమ్ముకున్న మేఘాలు


ఆర్టీసీ కాంప్లెక్స్‌లో చేరిన వరద నీరు

మధ్యాహ్నం ఎండ..సాయంత్రం వర్షం

శ్రీకాకుళం నగరంలో బుధవారం భారీ వర్షం కురిసింది. ఉదయం నుంచి తీవ్రమైన ఎండ ఉండగా...సాయంత్రానికి మేఘావృతమై కురిసిన ఈ వర్షం సాధారణ జనజీవనాన్ని స్తంభింపజేసింది. ప్రధాన రహదారులు జలమయమయ్యాయి. కా లువల నిర్వహణ సరిగాలేక మురుగునీరు రహదారులపై ప్రవహించింది. లోతట్టుప్రాంతాల్లోనికి భారీగా నీరుచేరింది. అక్కడ నివసిస్తున్న ప్రజలు ఇక్కట్లు పడ్డారు. అయితే నగరంలో సగంప్రాంతంలో మాత్రమే వర్షం కురవడం... మిగిలిన ప్రాంతాల్లో కురవకపోవడంతో ప్రజలు విభిన్న పరిస్థితులు చవిచూశారు.

-శ్రీకాకుళం సిటీ

సేవలతోనే ఉద్యోగికి గుర్తింపు

జిల్లా ప్రధాన న్యాయమూర్తి నిర్మలగీతాంబ

శ్రీకాకుళం లీగల్ : సేవలే గుర్తింపునిస్తాయని జిల్లా ప్రధాన న్యాయమూర్తి వీబీ నిర్మలగీతాంబ అన్నారు. కోర్టుప్రాంగణంలో జిల్లా న్యాయ శాఖ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన న్యాయశాఖ ఉద్యోగుల పదవీవిరమణ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు.అంకితభావంతో చేసిన సేవల ద్వారా మన్ననలను పొందడం గొప్పవిషయమన్నారు. పదవీవిరమణ అనంతరం న్యాయశాఖ ఉద్యోగులు సామాజిక కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలని సూచించారు. వారు అందించిన సేవలు మరెందరో ఉద్యోగులకు స్ఫూర్తినివ్వాలన్నారు. అనంతరం పదవీవిరమణ పొందిన జిల్లా ఒకటో అదనపు కోర్టు సూపరింటెండెంట్ ఎన్.ప్రసాద్, ఎస్సీ, ఎస్టీ కోర్టు సూపరింటెండెంట్ ముత్యాలమ్మలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఒకటో అదనపు న్యాయమూర్తి జి.గౌతమ్‌ప్రసాద్, కుటుంబన్యాయస్థానాల న్యాయమూర్తి సుధామణి, ఎస్సీ, ఎస్టీ కేసుల ప్రత్యేక న్యాయస్థానం న్యాయమూర్తి గోపాలకృష్ణారావు, రాష్ట్ర న్యాయశాఖ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు ఆనంద్, జిల్లా న్యాయశాఖ ఉద్యోగుల సంఘం జోనల్ కార్యదర్శి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న న్యాయమూర్తి నిర్మలగీతాంబ

పోర్టుకు అభ్యంతరం లేదు కానీ..

• నిర్వాసితుల కోసం ఆర్డీవో స్థల పరిశీలన

మూలపేట(సంతబొమ్మాళి): భావనపాడు పోర్టుకు తాము వ్యతిరేకం కాదని అయితే నిర్వాసితులకు కాలనీ నిర్మిస్తే రెండు గ్రామాల మధ్య విభేదాలు తలెత్తే అవకాశం ఉందని మూలపేట వాసులు చెప్పారు. భావనపాడు పోర్టు నిర్వాసితుల కాలనీ కోసం టెక్కలి ఆర్డీవో ఎం.వెంకటేశ్వరరావు బుధవారం సంతబొమ్మాళి మండలంలోని మూలపేట గ్రామానికి వెళ్లి స్థల పరిశీలన చేశారు. పోర్టు నిర్మిస్తే భవిష్యత్‌లో ప్రజలను తరలించాల్సి వస్తుందని, వారి నివాసానికి కాలనీలు నిర్మించేందుకు అనువైన స్థలం కోసం మూలపేటలో పరిశీలిస్తున్నట్లు ఆర్డీవో తెలిపారు. ఈ సందర్భంగా మూలపేట గ్రామస్థులతో ఆయన నిర్వాసితుల కాలనీ విషయంపై మాట్లాడారు. రోడ్డు నిర్మాణంలో నిర్వాసితులకు కాలనీ నిర్మించాల్సిన అవసరముందని, భావనపాడుకు దగ్గర్లో మూలపేటలో నిర్మిస్తే అనుకూలంగా ఉండడంతో పాటు చేపల వేటకు ఇబ్బంది ఉండదని ఆర్డీవో వివరించారు. భావనపాడులో పోర్టు నిర్మిస్తే తమకేమీ అభ్యంతరం లేదని మూలపేట సర్పంచ్ జీరు భీమారావు, గ్రామస్థులు స్పష్టం చేశారు. అయితే కాలనీ నిర్మిస్తేనే రెండు గ్రామాల వారి మధ్య ఇబ్బందులు తలెత్తుతాయని, వేరే చోట నిర్మిస్తే బాగుంటుందని స్పష్టం చేశారు. దీనిపై స్పందించిన ఆర్డీవో మంత్రి అచ్చెన్నాయుడు, కలెక్టర్ దృష్టికి ఈ విషయాన్ని తీసుకువెళ్లి అనువైన స్థలం ఎంపిక చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ బి.రామరావు, మత్స్యకార నాయకుడు సూరాడ ధనరాజ్, తదితరులు పాల్గొన్నారు.

సిస్టమ్ విద్యార్థుల సామాజిక బాధ్యత

అంపోలు(గార) : అంపోలు సమీపంలోగల సిస్టమ్ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు బుధవారం శ్రీకాకుళం ఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణలో స్వచ్ఛ్‌భారత్ పక్వాడా కార్యక్రమం నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి ఎస్.ప్రసాదరావు ఆధ్వర్యంలో వలంటీర్లు కాంప్లెక్స్ ఆవరణలో చెత్తాచెదారాలను తీశారు. పరిసరాలను పరిశుభ్రం చేశారు. స్వచ్ఛభారత్‌తో ఆరోగ్యవంతమైన సమాజం ఏర్పడుతుందని పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్. వెంకటస్వామి పేర్కొన్నారు. కార్యక్రమంలో ఈసీసీ విభాగానికి చెందిన ఎన్ఎస్ఎస్‌వలంటీర్లు, అధ్యాపకులు పాల్గొన్నారు.



ర్యాలీగా వస్తున్న విద్యార్థులు

50 మద్యం సీసాల స్వాధీనం

టెక్కలి: బెల్టుషాపుపై ఎక్సైజ్ పోలీసులు బుధవారం దాడిచేసి 50 మద్యం సీసాలను, ఒక ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. టెక్కలి మండల పరిధి తలగాంలో లావేటి రాజు బెల్టుషాపు ద్వారా మద్యం అమ్ముతున్నాడని తెలుసుకున్న ఎక్సైజ్ సీఐ సంతోష్‌కుమార్ సిబ్బందితో సహా దాడిచేసి రాజు నివాస గృహంలో తనిఖీలు నిర్వహించగా 50 మద్యం సీసాలు దొరికాయి. రాజును అదుపులోకి తీసుకోవడంతో పాటు మద్యం సీసాలను, ద్విచక్రవాహనాన్ని సైతం స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేశారు. ఈ మద్యం ఏ షాపు నుంచి వచ్చిది వంటి వివరాలను ఎక్సైజ్ పోలీసులు ఆరా తీస్తున్నారు.

సంతబొమ్మాళిలో పశువులకు శతశాతం వ్యాక్సిన్

సంతబొమ్మాళి: మండలంలో పశువులకు శతశాతం వ్యాక్సిన్ వేసినట్లు సంతబొమ్మాళి పశువైద్యాధికారి లఖినేని కిరణ్ కుమార్ తెలిపారు. 3,724 ఆవులు, 176 గేదెలకు గొంతువాపు వ్యాక్సిన్ వేశామన్నారు. అలాగే 621 ఆవులు, 37 గేదెలకు జబ్బవాపు, 95 లేగదూడలకు బ్రూసెల్లా వ్యాక్సిన్ వేసినట్లు చెప్పారు. మండలంలోని అన్ని పంచాయతీల్లో ఉచిత పశు వైద్య శిబిరాలు నిర్వహించామన్నారు. ప్రస్తుతం వర్షాలు కురుస్తున్నందున అంటువ్యాధులు ప్రబలే అవకాశాలు అధికంగా ఉంటాయన్నారు. అంటువ్యాధులు ప్రబలకుండా ఈ వ్యాక్సిన్ ఉపయోగపడుతుందని తెలిపారు.

టీచర్ పోస్టులు రద్దు చేస్తే పోరాటం

● హెచ్చరించిన రౌతుపురం వాసులు

రౌతుపురం(నందిగాం): రేషనలైజేషన్ పేరుతో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, సైన్స్ అసిస్టెంట్ పోస్టులను రద్దు చేస్తే పెద్దఎత్తున ఆందోళన చేపడతామని గ్రామస్థులు హెచ్చరించారు. బుధవారం వారు స్థానిక ఉన్నత పాఠశాల ఆవరణలో ఆందోళనకు దిగారు. గ్రామానికి చెందిన విశ్రాంత పోలీస్ ఉన్నతాధికారి వజ్జ వేణుగోపాలకృష్ణ నేతృత్వంలో సమావేశమై పోస్టులు కొనసాగించేలా చూసేందుకు అవసరమైతే పోరాటాలకు వెనుకడుగేసేది లేదని స్పష్టం చేశారు. ఈ పాఠశాలలో విద్యార్థులు తగిన సంఖ్యలో ఉన్నప్పటికీ హెచ్ఎం, పీఎస్ అసిస్టెంట్ పోస్టులు తీసేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. జీవో 29 ప్రాప్తికి ఉపాధ్యాయులను తీయడానికి వీలులేకపోయినప్పటికీ తీసేసి ఉన్నత పాఠశాల మూసివేత దిశలో ఉండడం సరైనది కాదన్నారు. ఆరు కిలోమీటర్ల పరిధిలో ఉన్నత పాఠశాలల లేకపోయినప్పటికీ ఇటువంటి చర్యలు విద్యార్థులను చదువుకు దూరం చేస్తాయని పేర్కొన్నారు. ఉన్నత పాఠశాలకు మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న యూపీ పాఠశాలను హైస్కూల్‌లో విలీనం చేయాలని జీవో ఉన్నప్పటికీ ఈ పాఠశాలకు కిలోమీటరు దూరంలోని శివరాంపురం యూపీ పాఠశాలను కొనసాగించి ఇక్కడ ఉపాధ్యాయులను తొలగించడం అన్యాయమని, దీనిపై దశల వారీ పోరాటాలు చేస్తామని స్పష్టం చేశారు.



రౌతుపురంలో నిరసన తెలియజేస్తున్న గ్రామస్థులు, విద్యార్థులు

'బడిఈడు పిల్లలంతా స్కూళ్లలో ఉండాలి'



దేవళభద్రలో క్షేత్రస్థాయి తనిఖీ చేస్తున్న నర్శింహం

దేవళభద్ర(నందిగాం): బడిఈడు పిల్లలంతా పాఠశాలల్లో ఉండాలని విద్యార్థి గణన రాష్ట్ర పరిశీలకుడు డాక్టర్ వై.నర్శింహం అన్నారు. బుధవారం ఆయన స్థానిక ఎమ్మార్సీని సందర్శించి విద్యార్థి గణనపై ఆరాతీశారు. 938 మంది పిల్లలు బయట ఉన్నట్లు ప్రజాసాధికార సర్వేలో తేలడంతో ఆయన క్షేత్ర సందర్శన చేపట్టారు. దీనిలో భాగంగా దేవళభద్రను సందర్శించి పిల్లల తల్లిదండ్రులతో మాట్లాడారు. బడిబయట ఉన్న పిల్లలను బడికి పంపించడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ పరిశీలనలో ఎస్ఎస్ఏ ఐక్యూ కో-ఆర్డినేటర్ ఎ.సంజీవరావు, ఎంఐఎస్ కో-ఆర్డినేటర్ ఎ.ప్రసాదు, సీఆర్‌టీ టి.తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

'శ్రీకాకుళం నుంచి మేఘవరానికి బస్సు వేయండి'

సంతబొమ్మాళి: జిల్లా కేంద్రం శ్రీకాకుళం నుంచి తీరప్రాంతమైన మేఘవరానికి నేరుగా ఆర్టీసీ బస్సు నడపాలని ఈ ప్రాంత వాసులు కోరుతున్నారు. తీర గ్రామాల నుంచి శ్రీకాకుళం వెళ్లేందుకు బస్సు సౌకర్యం ఉన్నా తిరిగి వచ్చేటప్పుడు నేరుగా బస్సు లేకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని చెబుతున్నారు. శ్రీకాకుళం నుంచి రావాలంటే రెండు, మూడు బస్సులు మారాల్సిన పరిస్థితి ఉందని, గతంలో నేరుగా బస్సు ఉండడంతో ఎంతో సౌకర్యంగా ఉండేదన్నారు. అయితే ఇటీవల ఈ బస్సును ఆర్టీసీ అధికారులు రద్దు చేయడంతో తీవ్ర అవస్థలు పడుతున్నామన్నారు. శ్రీకాకుళం నుంచి మేఘవరానికి బస్సు నడిపితే తీరప్రాంత వాసులకు సౌకర్యంగా ఉంటుందని అంటున్నారు.

శ్మశాన వాటిక పరిశుభ్రం

టెక్కలి: స్థానిక ఇందిరాగాంధీ కూడలిలో ప్రధాన శ్మశానవాటికను దుక్క రమేష్‌రెడ్డి నేతృత్వంలో స్వచ్ఛందంగా పరిశుభ్రం చేశారు. పది రోజుల పాటు పిచ్చిమొక్కలను తొలగించి, పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టారు. శవాలు కాల్చేందుకు వీలుగా గోతులను ఏర్పాటు చేశారు. పిచ్చి మొక్కలు పెరగకుండా ఉప్పు వేశారు.



శ్మశాన వాటికలో ఏర్పాటు చేసిన గోతులు

'తల్లిపాలే శ్రేయస్కరం'

కాశీరాజుకాశీపురం(నందిగాం): తల్లిపాలే బిడ్డలకు శ్రేయస్కరమని కాశీబుగ్గ ఐసీడీఎస్ పీవో కె.వి.ఎస్.రాజరాజేశ్వరి అన్నారు. బుధవారం ఆమె బడగాం పంచాయతీ పరిధి కాశీరాజుకాశీపురంలో కొండతెంబూరు సెక్టార్ స్థాయి తల్లిపాల వారోత్సవాలు నిర్వహించి మాట్లాడారు. తల్లిపాల ఆవశ్యకతను బాలింతలు గుర్తెరగాలని, బిడ్డకు ముర్రిపాలు అందిస్తే వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని చెప్పారు. ఈ సందర్భంగా ఆరోగ్య బాలల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించడంతో పాటు ఆరుగురికి సీమంతం చేశారు. ఈ కార్యక్రమంలో ఏసీడీపీవో ఎస్.అరుణ, సూపర్‌వైజర్లు సిహెచ్.వి.రామలక్ష్మి, విస్సమ్మ, రంగమ్మ, బేగం, సత్యప్రియ, సుజాత, వరలక్ష్మి, ఎంపీటీసీ సభ్యురాలు ఎల్.ఆరుద్రమ్మ, ఎల్.విశ్వనాథం, సెక్టార్ పరిధిలోని అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.

20లోగా బీజేపీ బూత్ కమిటీల నియామకం'

కోటబొమ్మాళి: ఈనెల 20వ తేదీలోగా బూత్‌కమిటీలు నియమిస్తామని బీజేపీ టెక్కలి నియోజకవర్గ నేత హనుమంతు ఉదయభాస్కర్ చెప్పారు. బుధవారం ఆయన స్థానిక విలేఖరులతో మాట్లాడారు. మండలంలోని 70 పోలింగ్ కేంద్రాల పరిధిలో బూత్ కమిటీలను నియమించి వాటి ద్వారా ప్రధాని మోడీ ప్రవేశపెట్టిన పథకాలపై గ్రామాల్లో ప్రచారం చేస్తామని తెలిపారు. 108 ప్రజాహిత కార్యక్రమాలు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందని, అయితే వీటిని గ్రామస్థాయిలో తీసుకువెళ్లే పరిస్థితులు లేక పథకాలు నీరుగారుతున్నాయన్నారు. అందుకే కమిటీలు వేసి తద్వారా నేతలను, కార్యకర్తలను ఉత్తేజపరిచే కార్యక్రమం చేపట్టనున్నామని చెప్పారు. ఆయన వెంట బొంతల అప్పయ్య, కవిటి మాదవరావు, దుంపల ఉమామహేశ్వరరావు ఉన్నారు.



విలేఖరులతో మాట్లాడుతున్న ఉదయభాస్కర్

బోరుభద్రలో ఏటీఎం ఏర్పాటుచేయరూ...

బోరుభద్ర(సంతబొమ్మాళి): మత్స్యకార గ్రామాల కూడలి బోరుభద్రలో ఏటీఎం ఏర్పాటుచేయాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు. బోరుభద్ర, పాలతలగాం, ఆర్‌హెచ్‌పురం, జగన్నాథపురం, ఉమిలాడ, ఎస్‌బీకొత్తూరు, మలగాం, కొల్లిపాడు, లక్కివలస, మర్రివాడ, మేఘవరం, కాకరాపల్లి, గోవిందపురం, వడ్డివాడ పంచాయతీల్లోని సుమారు 70 గ్రామాల ప్రజలు ఏటీఎం కోసం ఇటు మండలంలోని నౌపడ, అటు కోటబొమ్మాళి నిత్యం వెళ్తుంటారు. ఈ ప్రాంతం నుంచి ఏటీఎంకు వెళ్లాలంటే సుమారు 20 కిలోమీటర్ల ప్రయాణం తప్పనిసరవుతోంది. మండలంలోని మత్స్యకార కూడలి గ్రామమైన బోరుభద్రలో ఏటీఎం ఏర్పాటుచేస్తే ఎంతో అనువుగా ఉంటుందని ఈ ప్రాంత ప్రజలు చెబుతున్నారు. తీరప్రాంతంలోని మత్స్యకారులు విదేశాల్లో ఉద్యోగాలు చేస్తూ ఈ ప్రాంతాలకు నిత్యం ఆర్థిక లావాదేవీలు జరుగుతున్నాయి. అయితే ఏటీఎం లేకపోవడంతో వీరు నిత్యం కష్టాలు పడుతున్నారు. బ్యాంకు అధికారులు స్పందించి బోరుభద్రలో ఏటీఎం ఏర్పాటు చేయాలని తీరప్రాంత వాసులు కోరుతున్నారు.

సాగునీటిని పొదుపుగా వాడండి

బడబంద(నందిగాం): సాగునీటిని పొదుపుగా వాడాలని ఎంపీఈవోలు హారతి, కవిత రైతులకు సూచించారు. బుధవారం వారు నందిగాం మండలంలోని బడబంద, శివరాంపురం గ్రామాల్లో పొలంపిలుస్తోంది నిర్వహించి మాట్లాడారు. పంటకు తగ్గట్టుగా నీటిని వాడి నీటి వృథాని అరికట్టాలని కోరారు. ప్రతి రైతు వ్యవసాయ శాఖ సూచనల్ని పాటించి తక్కువ పెట్టుబడులతో అధిక దిగుబడులు పొందాలన్నారు. వ్యవసాయ యాంత్రీకరణపై దృష్టి సారించాలని కోరారు. ముఖ్యంగా సేంద్రియ ఎరువులను వాడాలని సూచించారు. శ్రీవరి సాగు విధానాన్ని వివరించారు. రసాయన ఎరువులు ఎక్కువగా వినియోగించడం మంచిది కాదని చెప్పారు.



బడబందలో పొలంపిలుస్తోంది నిర్వహిస్తున్న దృశ్యం

చంద్రన్న బీమా పరిహారం పంపిణీ

శివరాంపురం(నందిగాం): పిడుగుపాటుకు మృత్యువాత పడ్డ లండ ముఖలింగం కుటుంబానికి చంద్రన్న బీమా కింద తక్షణ సహాయాన్ని బుధవారం పంపిణీ చేశారు. శివరాంపురంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సైలాడ ఎంపీటీసీ సభ్యుడు సబ్బి జానకిరాం రూ.5 వేలు మృతుని భార్య యర్రమ్మకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మృతుని కుటుంబానికి రూ.5 లక్షల బీమా వస్తుందని, దీనిలో భాగంగా రూ.5 వేలు తక్షణ సహాయం కింద అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో వెలుగు ఏపీఎం మనోరత్నం, బీమామిత్ర శారద, తదితరులు పాల్గొన్నారు.

'ఆధార్ అనుసంధానం త్వరగా పూర్తి చేయండి'

పాతపట్నం: ఉపాధి వేతనదారుల ఆధార్ అనుసంధాన ప్రక్రియ త్వరతగతిన పూర్తిచేయాలని ఎంపీడీవో బి.చిన్నమ్మొడు అన్నారు. బుధవారం ఆమె స్థానిక ఉపాధి కార్యాలయంలో క్షేత్రస్థాయి సిబ్బందితో నిర్వహించిన సమీక్ష సమావేశంలో మాట్లాడారు. ఉపాధి వేతనదారుల ఆధార్ కార్డు, బ్యాంకు ఖాతా జెరాక్స్ కాపీలను శుక్రవారం నాటికి తమ కార్యాలయంలో అందజేయాలని చెప్పారు. తామర, తీమర, సీది, చిన్నమల్లిపురం, పెద్దమల్లిపురం, కొరసవాడ తదితర పంచాయతీల్లో ఈ ప్రక్రియ దాదాపు పూర్తయిందని, మిగిలిన పంచాయతీల్లో వెంటనే పూర్తిచేయాలన్నారు. సెప్టెంబర్ నుంచి వేతనాలు బ్యాంకు ఖాతాల్లో నేరుగా జమఅవుతాయని చెప్పారు. సమావేశంలో ఏపీవో నాగరాజు, ఫీల్డ్ అసిస్టెంట్లు, క్షేత్రస్థాయి సిబ్బంది పాల్గొన్నారు.

రేషన్ సరుకుల తరలింపు

హిరమండలం: వంశధార నిర్వాసితుల గ్రామాలకు ఈ నెలలో పంపిణీ చేయాల్సిన రేషన్ సరుకులను రాత్రికి రాత్రి వారికి కేటాయించన పునరావాస కాలనీలకు తరలించారు. బుధవారం రాత్రి 7 గంటల సమయంలో స్థానిక ఎఫ్‌సీ గోదాము నుంచి నేరుగా వీటిని తరలించారు. ఈ నెల నుంచి నిర్దేశించి పునరావాస కాలనీల్లోనే రేషన్ అందజేస్తామని అధికారులు ఇప్పటికే ప్రకటించారు. అయితే దీన్ని నిర్వాసితులు వ్యతిరేకిస్తున్నారు.

సమాచారమ్

నేడు ఆదిత్యలో ర్యాగింగ్‌పై అవగాహన సదస్సు

టెక్కలి: మండలంలోని కె.కొత్తూరు దరి ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాలలో గురువారం ఉదయం 10.30 గంటలకు ర్యాగింగ్, ట్రాఫిక్ నిబంధనలపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు డైరెక్టర్ వి.వి.నాగేశ్వరరావు తెలిపారు. ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా ఎస్పీ త్రివిక్రమవర్మ హాజరవుతున్నారని చెప్పారు.

8న కార్పొరేషన్ రుణాలకు ఇంటర్వ్యూలు

నందిగాం: వివిధ కార్పొరేషన్ల ద్వారా రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి ఈనెల 8న ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో పి.రాంబాబు తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, కాపు, మైనార్టీ కార్పొరేషన్లకు సంబంధించి దరఖాస్తు చేసుకున్న వారు ఆ రోజు ఉదయం 10 గంటలకు మండల పరిషత్ కార్యాలయానికి రావాలన్నారు. దరఖాస్తుదారులు ఒరిజినల్ ధ్రువపత్రాలతో పాటు రెండు సెట్ల జిరాక్స్ కాపీలు తీసుకురావాలని సూచించారు.

'గ్యాస్ ధర పెంపు తగదు'

టెక్కలి: వంట గ్యాస్‌పై నెలకు రూ.4 చొప్పున ధర పెంచుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని సీపీఎం నాయకుడు నంబూరి షణ్ముఖరావు డిమాండ్ చేశారు. సబ్సిడీ పూర్తిగా రద్దయ్యేవరకూ ధర పెంచుతామన్నా ఎంపీలు ఎందుకు నోరుమెదపడం లేదని ప్రశ్నించారు. ధనవంతులపై పన్ను వేసి పేదలను ఉద్ధరిస్తామన్న ప్రభుత్వం పేదలపైనా భారం మోపుతోందన్నారు. అంతర్జాతీయంగా పెట్రో ఉత్పత్తుల ధరలు తగ్గుతున్న క్రమంలో గ్యాస్ ధర పెంచుతూ సబ్సిడీ పూర్తిగా ఎత్తివేయడం దారుణమని, దీనిపై ప్రజాందోళన చేపడతామని తెలిపారు. ఆయన వెంట కొల్లి ఎల్లయ్య, హనుమంతు ఈశ్వరరావు, పోలాకి ప్రసాద్, సాంబమూర్తి, లక్ష్మణరావు తదితరులు ఉన్నారు.

పోర్టుకు అభ్యంతరం లేదు కానీ...

● నిర్వాసితుల కోసం ఆర్డీవో స్థల పరిశీలన

మూలపేట(సంతబొమ్మాళి): భావనపాడు పోర్టుకు తాము వ్యతిరేకం కాదని అయితే నిర్వాసితులకు కాలనీ నిర్మిస్తే రెండు గ్రామాల మధ్య విభేదాలు తలెత్తే అవకాశం ఉందని మూలపేట వాసులు చెప్పారు. భావనపాడు పోర్టు నిర్వాసితుల కాలనీ కోసం టెక్కలి ఆర్డీవో ఎం.వెంకటేశ్వరరావు బుధవారం సంతబొమ్మాళి మండలంలోని మూలపేట గ్రామానికి వెళ్లి స్థల పరిశీలన చేశారు. పోర్టు నిర్మిస్తే భవిష్యత్‌లో ప్రజలను తరలించాల్సి వస్తుందని, వారి నివాసానికి కాలనీలు నిర్మించేందుకు అనువైన స్థలం కోసం మూలపేటలో పరిశీలిస్తున్నట్లు ఆర్డీవో తెలిపారు. ఈ సందర్భంగా మూలపేట గ్రామస్థులతో ఆయన నిర్వాసితుల కాలనీ విషయంపై మాట్లాడారు. రోడ్డు నిర్మాణంలో నిర్వాసితులకు కాలనీ నిర్మించాల్సిన అవసరముందని, భావనపాడుకు దగ్గర్లో మూలపేటలో నిర్మిస్తే అనుకూలంగా ఉండడంతో పాటు చేపల వేటకు ఇబ్బంది ఉండదని ఆర్డీవో వివరించారు. భావనపాడులో పోర్టు నిర్మిస్తే తమకేమీ అభ్యంతరం లేదని మూలపేట సర్పంచ్ జీరు భీమారావు, గ్రామస్థులు స్పష్టం చేశారు. అయితే కాలనీ నిర్మిస్తేనే రెండు గ్రామాల వారి మధ్య ఇబ్బందులు తలెత్తుతాయని, వేరేచోట నిర్మిస్తే బాగుంటుందని స్పష్టం చేశారు. దీనిపై స్పందించిన ఆర్డీవో మంత్రి అచ్చెన్నాయుడు, కలెక్టర్ దృష్టికి ఈ విషయాన్ని తీసుకువెళ్లి అనువైన స్థలం ఎంపిక చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ బి.రామరావు, మత్స్యకార నాయకుడు సూరాడ ధనరాజ్, తదితరులు పాల్గొన్నారు.



మూలపేట గ్రామస్థులతో చర్చిస్తున్న ఆర్డీవో వెంకటేశ్వరరావు

'పిల్లలకు తల్లిపాలే శ్రేష్ఠం'



తిర్లంగిలో తల్లిపాల వారోత్సవ ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

తిర్లంగి(టెక్కలి): బిడ్డలకు తల్లిపాలే శ్రేష్ఠమని తిర్లంగి సర్పంచ్ ధవళ రజిని అన్నారు. బుధవారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. గ్రామంలో ర్యాలీ జరిపిన అనంతరం తల్లులతో సమావేశం నిర్వహించి తల్లిపాల శ్రేష్ఠతపై అవగాహన కల్పించారు. వెల్‌బేబీషో నిర్వహించి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ కె.జలజాక్షి, ఏఎన్‌ఎం సుమతి, దవళ రామచంద్రరావు, తదితరులు పాల్గొన్నారు.

9 నుంచి 'శౌచాలయాల' వారోత్సవాలు

టెక్కలి: ప్రతి ఇంటా మరుగుదొడ్డి ఉండాల్సిన ఆవశ్యకతపై ప్రజల్ని చైతన్యవంతం చేసేందుకు ఈ నెల 9 నుంచి 15 వరకూ వారోత్సవాలు నిర్వహించాలని ఉన్నతాధికారుల నుంచి మండల స్థాయి అధికారులకు ఆదేశాలు అందాయి. 9న ఉన్నత పాఠశాల, కళాశాల విద్యార్థులు, స్వయంశక్తి సంఘాల సభ్యులు, ఏఎన్‌ఎంలు, ఆశ వర్కర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు, పంచాయతీ స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులతో ర్యాలీలు నిర్వహించాలి. 10న విద్యార్థుల తల్లిదండ్రులకు మరుగుదొడ్లు కట్టండని ఉత్తరాలు రాయడం, కళాజాత, పాఠశాల స్థాయిలో ప్లకార్డుల ప్రదర్శన, వక్తృత్వ పోటీలు నిర్వహించాలని ఆదేశించారు. 11న ఇంటింటికి వెళ్లి ప్రచారం, 12న మరుగుదొడ్ల నిర్మాణానికి కృషిచేసిన అధికారులకు సన్మానం, 13న మండల స్థాయిలో నిర్వహించిన డ్రాయింగ్ పోటీలు నిర్వహించాలని ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. 14న ప్రతి పంచాయతీలోనూ ముగ్గుల పోటీలు నిర్వహించి ప్రోత్సాహకాలు అందించాలి. 15న ముగింపు ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలి.

చంద్రన్న బీమాతో ఆర్థిక భరోసా



బీమా పరిహారం అందజేస్తున్న దృశ్యం

కొల్లివలస(టెక్కలి): చంద్రన్న బీమాతో పేదల కుటుంబాలకు ఆర్థిక భరోసా లభిస్తోందని నర్సింగపల్లి సర్పంచ్ పోలాకి శరణకుమారి అన్నారు. నర్సింగపల్లి పంచాయతీ పరిధి కొల్లివలసకు చెందిన సోనాపురం వరలక్ష్మి మృతిచెందడంతో ఆమె కుటుంబ సభ్యులకు చంద్రన్న బీమా ద్వారా తక్షణ సహాయం కింద రూ.5 వేల నగదు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పేద, బడుగు, బలహీన వర్గాలను ఆదుకునేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలాకి షణ్ముఖరావు, సింగుపురం షణ్ముఖరావు, వజ్జీల గోవిందరావు, కొసింటి శ్రీనివాసరావు, వట్టికూళ్ల తేజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

'ఐకమత్యమే మహాబలం'

టెక్కలిటౌన్: విద్యార్థుల్లో క్రమశిక్షణతో పాటు ఐకమత్యం అవసరమని, తద్వారా దేశభక్తి భావాలను పెంపొందించవచ్చునని నర్సింగపల్లి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నారాయణమూర్తి అన్నారు. జాతీయ పతాక రూపశిల్పి పింగళి వెంకయ్య 102వ జయంతిని బుధవారం పాఠశాల ఆవరణలో నిర్వహించారు. తెలుగు ఉపాధ్యాయుడు దుంపా శ్రీనివాస్ వెంకయ్య జీవిత చరిత్రను వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు చిన్నవాడు, సుమలత, ప్రమీల, ఢిల్లేశ్వరరావు, రాజా తదితరులు పాల్గొన్నారు.

'ఫారం పాండ్స్ లక్ష్యాలను అధిగమించండి'

కోటబొమ్మాళి: మండలానికి నిర్దేశించిన ఫారంపాండ్స్, వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాల లక్ష్యాలను అధిగమించాలని ఎంపీడీవో ఎం.రేణుక చెప్పారు. బుధవారం ఆమె మండల కార్యాలయంలో ఎన్‌ఆర్‌ఈజీఎస్ క్షేత్రసహాయకులు, టెక్నికల్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. గ్రామాల్లో ఇంకా మరుగుదొడ్లు లేని కుటుంబాలపై చేపట్టిన సర్వే పూర్తిస్థాయి నివేదికను వెంటనే తమకు అందజేయాలని ఆదేశించారు. పొలాల్లో నీటికుంటలను త్వరితగతిన పూర్తిచేస్తే నీటిని నిల్వచేసుకునే అవకాశముందని, తద్వారా కొంతకాలం వర్షాలు లేకపోయినా ఈ నీటిని వినియోగించి పంటలను పండించుకోవచ్చునని చెప్పారు. ఉపాధి హామీ పనులతో పాటు పలు అంశాలపై సమీక్షించారు. గ్రామాల్లో గృహ నిర్మాణాల సర్వే త్వరితగతిన పూర్తిచేయాలని అన్నారు. మండలంలో ఎంపీడీవో, తహసీల్దార్, వ్యవసాయాధికారితో పాటు ఐసీడీఎస్ సూపర్‌వైజర్లతో మూడు బృందాలుగా ఏర్పడి సర్వేలు నిర్వహిస్తున్నామని, నివేదికలను ఈ నెల 10వ తేదీలోగా అప్పగిస్తే వాటిని ఉన్నతాధికారులకు సమర్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్‌ఆర్‌ఈజీఎస్ ఏపీవో జి.హరిప్రసాద్, గృహ నిర్మాణ శాఖ ఏఈ మాధవరావు, ఎంపీడీవో కార్యాలయ సూపరింటెండెంట్ మంగరాణి తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో రేణుక

'రైతు సేవలో' 11,918 అర్జీల స్వీకరణ

టెక్కలి: రైతు సేవలో రెవెన్యూ శాఖ క్షేత్రస్థాయిలో విజయవంతంగా నిర్వహిస్తున్నట్లు ఆర్డీవో ఎం.వెంకటేశ్వరరావు చెప్పారు. టెక్కలి డివిజన్‌లో ఇప్పటివరకు 11,918 అర్జీలు రైతుల నుంచి స్వీకరించామని, రైతులకు 1బీ పంపిణీ చేశామని తెలిపారు. రెవెన్యూ అధికారుల సమక్షంలో రైతులతో పట్టాదారు పాసుపుస్తకాలకు సంబంధించి మీసేవలో దరఖాస్తు చేయిస్తున్నట్లు చెప్పారు. ఇచ్ఛాపురం మండలంలో 280, కంచిలిలో 547, కవిటిలో 565, కోటబొమ్మాళిలో 615, జలుమూరులో 1,060, టెక్కలిలో 972, నందిగాంలో 3,587, పలాసలో 1,735, మందసలో 738, వజ్రపుకొత్తూరులో 520, సంతబొమ్మాళిలో 963, సోంపేట మండలంలో 336 మందికి 1బీ అందజేసినట్లు వెల్లడించారు.

'మీ ఇంటికి మీ రేషన్ సద్వినియోగం చేసుకోండి'

కోటబొమ్మాళి: ప్రభుత్వం కొత్తగా అమలుచేస్తున్న మీ ఇంటికి మీ రేషన్‌ను ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని సీఎస్‌డీటీ డి.వి.వి.ఎన్.రాజు అన్నారు. బుధవారం ఆయన మండల పరిధి సౌడాం గ్రామంలో బెడ్‌రిడెన్ కేసులకు సంబంధించి ఇంటింటికీ రేషన్ సరుకులను తీసుకువెళ్లే కార్యక్రమం చేపట్టారు. ఇకనుంచి ప్రతినెలా రేషన్ డీలర్లు, వీఆర్‌వోలు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తారని, ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్ట సింహాచలం, రేషన్ డీలర్ తదితరులు పాల్గొన్నారు.

సౌడాంలో రేషన్ పంపిణీ చేస్తున్న డీటీ రాజు →



50 మద్యం సీసాల స్వాధీనం

టెక్కలి: బెల్టుషాపుపై ఎక్సైజ్ పోలీసులు బుధవారం దాడిచేసి 50 మద్యం సీసాలను, ఒక ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. టెక్కలి మండల పరిధి తలగాంలో లావేటి రాజు బెల్టుషాపు ద్వారా మద్యం అమ్ముతున్నాడని తెలుసుకున్న ఎక్సైజ్ సీఐ సంతోష్‌కుమార్ సిబ్బందితో సహా దాడిచేసి రాజు నివాస గృహంలో తనిఖీలు నిర్వహించగా 50 మద్యం సీసాలు దొరికాయి. రాజును అదుపులోకి తీసుకోవడంతో పాటు మద్యం సీసాలను, ద్విచక్రవాహనాన్ని సైతం స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేశారు. ఈ మద్యం ఏ షాపు నుంచి వచ్చిది వంటి వివరాలను ఎక్సైజ్ పోలీసులు ఆరా తీస్తున్నారు.

'అందరి సహకారంతోనే స్వచ్ఛ టెక్కలి సాధ్యం'

టెక్కలి: స్వచ్ఛ టెక్కలిగా తీర్చిదిద్దడానికి అన్నివర్గాల నుంచి సహకారం అవసరమని పంచాయతీ కార్యదర్శి వాణీ బెహరా అన్నారు. బుధవారం ఆమె వార్డు సభ్యులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు, అధికారులు, సిబ్బందితో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. టెక్కలిని మంత్రి అచ్చెన్నాయుడు స్వచ్ఛ టెక్కలిగా చేయాలని ఆదేశించినందున ఇకనుంచి చెత్తను బుట్టలు ఏర్పాటు చేసుకుని అందులో వేయాలని, పారిశుధ్య కార్మికులు వచ్చినప్పుడు వారికి ఇవ్వాలని సూచించారు. ఏ దుకాణం, ఇంటి ముందు చెత్త ఉన్నా సంబంధిత వ్యక్తులకు జరిమానా వేస్తామని చెప్పారు. ఎంపీడీవో వై.రవీంద్రకుమార్ మాట్లాడుతూ పారిశుధ్యంపై పలు సూచనలు చేశారు. ఇందుకు సహకరిస్తామని పట్టణ వర్తక, వాణిజ్య సంఘం అధ్యక్షుడు లాడి శ్రీనివాసరావు, వార్డు మెంబర్లు దోని బుజ్జి, బర్ల తవిటయ్య, దల్లి ప్రసాద్‌రెడ్డి, రెయ్యి ప్రీతీష్ చెప్పారు.



మాట్లాడుతున్న వాణీ బెహరా

ఊరటనిచ్చిన చిరుజల్లులు

టెక్కలి: బంగాళాఖాతంలో ఏర్పడిన ఆవర్తనంతో అక్కడక్కడా చిరుజల్లులు కురిసాయి. పలాస మండలంలో 5.6 మిల్లీమీటర్లు, నందిగాంలో 8.6, వజ్రపుకొత్తూరు 4.6 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు సబ్‌కలెక్టర్ కార్యాలయ ఉపగణాంకాధికారి పీసీ నందా తెలిపారు.

టెక్కలిలో సినిమాలు

సుదర్శన్	: గౌతమ్‌నంద
భవాని	: ఫిదా

కోటబొమ్మాళిలో..

శివకృష్ణ	: నిన్నుకోరి
అనుపమ	: గౌతమ్‌నంద